ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

12-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 343, పేజీలు : 10+4 వెల : 6.50

అయోధ్య రామునికి అరుదైన కానుకలు

5లో

విమానం తలుపు తెరచి కిందకు దూకిన వ్యక్తి

## అయోధ్యకు 'ఉగ్ర' హెచ్చరికలు!

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తం


అన్ని ప్రాంతాలలో శక్తిమంతమైన సిసి కెమెరాల ఏర్పాటు

భారీగా భద్రతా దళాల మోహరింపు



**అయోధ్య, జనవరి 11:** అయోధ్యలో రామ్‌లాల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 22వ తేదీన జరుగనుంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. అయోధ్యలో ఓ ఉగ్రవాది దాడి ఉన్నారని సమాచారం ఇచ్చాయి. రాజకీయ నేతలు, అధికారులపై దాడిచేసి అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తారని తెలిపాయి. భారత ప్రభుత్వ వైఖరి ఉగ్రవాదులు దాడి చేసేందుకు ఉసిగొల్పి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఐబీ హెచ్చరికలతో ఉత్తరప్రదేశ్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అయోధ్యలోని రామాలయం ప్రారంభ వేడుకల కోసం విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయోధ్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిగిలిన చోట్ల కూడా దాడులు చేయాలని ఉగ్రవాదులు వ్యూహం రచించాయని ఐబీ అధికారులు సమాచారం ఇచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్‌ను తక్కువచేసే ప్రయత్నాల్లో ఉన్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పలు పోస్టులు సిద్ధం చేశారని వెల్లడించారు. ఐబీ హెచ్చరికలతో అయోధ్యలో 1500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయోధ్యలో యెల్లో జోన్‌లో ఫేస్ రిగక్నిషన్ టెక్నాలజీతో కూడిన 10,715 ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు అమర్చారు.

# చిరు వ్యాపారులకు భారీ సాయం



గురువారం జగనన్నతోడు లబ్దిదారుల ఖాతాలకు కంప్యూటర్ బటన్ నొక్కి నిధులు జమచేస్తున్న సిఎం జగన్

## అందరూ బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## 'జగనన్న తోడు'లో రూ. 86 కోట్ల వడ్డీలేని రుణాలు అందజేసిన సిఎం జగన్

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. జాతీయ స్థాయిలో ఈ పథకం రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. మనది చెప్పిందిచేస్తున్న ప్రభుత్వం అన్నారు. ఎక్కడా మాట తప్పమన్నారు. ఆ లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. మన ప్రభుత్వం మానవత్వానికి చిరునామా అన్నారు. అందుకే అందరికి అండగా ఉంటున్నామన్నారు. రోజు వారి వ్యాపారాలపై బతికే చిరుజీవులకు బ్యాంకర్లుతో మాట్లాడి ఆర్థికంగా సాయం అందిస్తున్నామన్నారు. మన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగానే చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ల కాళ్లపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. చిరువ్యాపారులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ,మరో ఇద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న,చిరు వ్యాపారులు వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లి విరిసేలా పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూందన్నారు.

ఒక్కొక్కరికి రూ.10వేలు అంతకు పైగా 3,95,000చిరు వ్యాపారులకు రూ.417.94 కోట్ల వడ్డీ లేని కొత్త రుణాలు,మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కలిపి మొత్తం రూ.431.58 కోట్లను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమ చేసారు. లబ్ధిదారులకు వరుసగా 8వ విడుతగా ఈ నిధులను సిఎం జగన్ జమ చేసారు. ఇందుకు సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టర్లులోఉన్న ఆయాజిల్లా మంత్రులు, ఎంఎల్ఎలు, కలెక్టరు, ఇతర అధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జగనన్నతోడు కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. నిరుపేదలైన చిరు వ్యాపారులు,హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్ల మీద వారిని నిలబెడుతూ ఒక్కొక్కరికి ఏటా రూ.10వేల రుణం సున్నా వడ్డీకి అందిస్తూ,రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి రూ.10వేలకు అదనంగా ఏడాదికిమరో రూ.10వేలచొప్పున ప్రభుత్వం జోడిస్తూంది రూ.13వేలువరకు వడ్డీ లేని రుణం.నేడు అందిస్తున్న వడ్డీ రీయంబర్స్ ≫2



గురువారం న్యూఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు, గుంటూరు మేయర్ తదితరులు

## గుంటూరు, విశాఖ, విజయవాడకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపికి కేంద్రప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పంట పండింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో ఎపి నాలుగు జాతీయ అవార్డులు,ఒక రాష్ట్ర స్థాయి అవార్డును గెల్చుకుంది.

జాతీయ స్థాయిలో గుంటూరు ఆలిండియా రెండవ ర్యాంకు, గ్రేటర్ విశాఖకు ఆలిండియా 4వ ర్యాంక్, విజయవాడ ఆలిండియా 6వ ర్యాంకు,తిరుపతి ఆలిండియా 8వ ర్యాంకును సాధించాయి. అత్యంత పరిశుభ్రంగా నగరాలను తీర్చిదిద్దినందుకు గాను ఎపి ఈ అవార్డులను దక్కించుకుంది. పట్టణాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తోన్న కృషికి ఈ అవార్డులు చిహ్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

క్లీన్ ఏపి (/క్లాప్) ప్రోగ్రాం విజయవంతమైందన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించామని, వారంతా తిరిగి విధుల్లో చేరారన్నారు. సమ్మె వల్ల కొంత ఇబ్బంది కల్గిందని ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమయ్యిందన్నారు.

**రాష్ట్రానికి కొత్త రైళ్లు**

రాష్ట్రానికి కొత్త రైళ్లు వచ్చేసాయి. మూడు రైళ్లను శుక్రవారం గుంటూరు స్టేషన్ ≫2

## ఆర్టీసి వెయ్యి స్పెషల్ బస్సులు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** అవకాశాలు సద్వినియోగం చేసుకొని ప్రయాణీకులకు మెరుగైన సేవలందించడంలో ఆర్టీసి కొత్త పుంతలు తొక్కుతోంది. ఇటీవల పరిణామాల నేపథ్యంలో తెలంగాణా ఆర్టీసికీ ఉన్న పరిమితులను ఏపీఎస్‌ఆర్టీసి సమర్థంగా అందిపుచ్చుకోవడమే ఇందుకు తాజా నిదర్శనం. హైదరాబాద్ నుండి రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు అదనంగా వెయ్యి సంక్రాంతి స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసి నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుండి సంక్రాంతి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తర్వాత 1500 బస్సు సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. కాని తెలంగాణలోమహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తుండటంతో అంచనాలకు మించి మహిళా ప్రయాణీకులతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఈనేపథ్యంలో సంక్రాంతికి ఎపిలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక ≫2

# జాతీయ రహదారులపై సంక్రాంతి సందడి



గురువారం కీసర వద్ద ట్రాఫిక్ నిలిచిన దృశ్యం

## కీసరవద్ద నాలుగు కి.మీ. మేర నిలిచిన ట్రాఫిక్

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా ప్రాంత జాతీయరహదారులపై పండుగ సందడి కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. దారులన్ని కార్లతో రద్దీరద్దీగా ఉన్నాయి. ఫాస్ట్‌ట్యాగ్‌లున్నా ఈ పరిస్థితి తప్పడం లేదు. ఒక్కో ప్లాజా దగ్గర మామూలు సమయాల్లో ఫాస్ట్‌ట్యాగ్ ఉంటే సెకన్లలో వాహనాలను ముందుకు అనుమతించే వారు. ఇప్పుడా సమయం ఎక్కువగా తీసుకుంటుంది. పైగా విఐపీలు,ఎంఎల్ఏ,ఎంఎల్‌సీ,ఎంపీల స్టికర్లుతో వాహనాలు రావడంతో వాటిని పరిశీలించడం, అనుమతిలేదని పక్కకు పంపించడంలో జాప్యం ఎక్కువగానే ఉంటుంది. 65వ, 16వ జాతీయ రహదారులను గమనిస్తే కార్లు బారులుతీరి మారథాన్ పరుగు తరహాలో ముందుకు సాగుతున్నాయి. గురువారం జాతీయరహదారులపై టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా కన్పించింది. వాహనాల తాకిడితో రోడ్డుపై సాధారణ ట్రాఫిక్ ఇబ్బందికరంగానే ఉంది. తెలంగాణా నుంచి భారీగా అక్కడి ఆంధ్ర ప్రాంతం నుంచి వెళ్ళి స్థిరనివాశితులుగా వున్నవారు తమతమ సొంత ఊర్లకు కార్లలో,ఆపై స్థాయివాహనాల్లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తం భారీగా తరలివెళ్లటంతో 65వ జాతీయ రహదారిపై నందిగామ,గట్టు భీమవరం టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచివుంటుంది.

కీసర టోల్‌ప్లాజా వద్దనాలుగుకిలో మీటర్లు మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. భారీగా తరలివెళుతున్న కార్లతో రహదారి సందడిగా ఉంది. శుక్రవారం అప్షనల్. రెండవ శనివారం,ఆదివారం కలసిరావడంతో దీంతో గురువారంకుడా ,సీఎల్స్ తీసుకుని ఉద్యోగులు,పిల్లలకు సెలవులు కలిసిరావడంతో ఇతర రంగాలకు చెందిన వారు సొంత వాహనాల్లో తూర్పు కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు బయలుదేరారు, దాంతో వాహనాల రద్దీ రోడ్లపై భారీగా కన్పడుతుంది. సంక్రాంతి పండుగ తెలుగువారి సాంస్కృతిక ఆచారాల్లో ప్రధానమయిన పండుగయినప్పటికి, ఆంధ్రా ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. బోగినుంచి ముక్కనుమవరకు దాదాపు నాలుగురోజులు పాటుసాగే ఈ పర్వదినం కోసం ఉభయగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలకు హైదరాబాద్, వరంగల్,ఇతర తెలంగాణా నగరాలు, పట్టణాలనుంచి తరలివెళ్లే ఆంధ్ర ప్రాంతస్థిర నివాశితులు ఎక్కువగా విజయవాడ -హైదరాబాద్ రహదారినే ఎన్నుకుంటారు. దాంతో ఈ దారిపై కార్లసందడి అధికంగా ఉంది. ≫2



## 31నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, జనవరి 11:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాలు ఈనెల 31వ తేదీనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఫిబ్రవరి 9వ తేదీవరకూ ఈ సమావేశాలు కొనసాగుతాయి. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి ఒకటవ తేదీనే ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల వెనువెంటనే పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుందన్న ఊహాగానాల నేపథ్యంలో సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌లో పెద్దగా చెప్పుకోదగిన అంశాలు ఉండకపోవచ్చు. మహిళా రైతులకు పిఎం కిసాన్‌నిధికింద 12వేలు, పిఎం కిసాన్‌నిధి పెంపు వంటి ప్రచారాల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్‌లో ప్రత్యేకాంశాలపై ఇప్పటికే కార్పొరేట్, పారిశ్రామిక రంగం రైతాంగాల్లో తీవ్రచర్చ జరుగుతోంది.

సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న క్రమంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ప్రవేశపెట్టేందుకు వీలులేదు. కొత్తప్రభుత్వం ఎన్నికై పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత కొత్తగా సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈలోపు తక్షణ కేటాయింపుల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం పార్లమెంటరీ చరిత్రలో ఆనవాయితీగా వస్తోంది.



గురువారం మూడో జాబితా విడుదల చేస్తున్న మంత్రి బొత్స, సజ్జల రామకృష్ణా రెడ్డి

## ఉత్తరాదిని కుదిపిన భూకంపం

❖ తీవ్రత 6.1గా నమోదు ❖ అఫ్ఘాన్, పాకిస్థాన్, ఇరాన్, నేపాల్‌లోనూ ప్రభావం

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఉత్తరభారతంలోని ఢిల్లీ, దేశరాజధానిప్రాంతంలో స్వల్పభూప్రకంపనలు సంభవించాయి. గురువారం ఆఫ్ఘనిస్థాన్‌లో మధ్యాహ్నం 2.50 గంటలకు సంభవించిన తీవ్రస్థాయి భూకంపప్రభావం భారత్‌లోను కనిపించింది. ఈ భూకంపం ఆదేశంలో రిక్టర్‌స్కేలుపై 6.1 తీవ్రతతో నమోదయినట్లు సీస్మాలజీ అధికారులు వెల్లడించారు. 220 కిలోమీటర్ల లోతున ఈ భూప్రకంపనలు సంభవించాయి. ఆఫ్ఘన్‌భూకంప ప్రభావం భారత్‌లోని ఢిల్లీ, పాకిస్థాన్‌ప్రాంతాల్లోను,జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్ ప్రాంతంలోకూడా కనిపించాయి. అయితే ఎలాంటి ప్రాణ ఆస్థినష్టాలు సంభవించలేదని తేలింది. అంతేకాకుండాపొరుగునే ఉన్న నేపాల్, ఇరాన్‌లలోనూ ఈ ప్రకంపనలు సంభవించినట్లు భూగర్భ సర్వేశాఖ అధికారులు వెల్లడించారు. భారత్‌లోని పంజాబ్, చండీఘడ్ జమ్ముకాశ్మీర్‌లతోపాటు ఢిల్లీ దేశరాజధాని ప్రాంతంలోకూడా 30 సెకన్లపాటు భూమి కంపించింది. దీనితో వణికిపోయిన ప్రజలు నివాసితులు ఇళ్లనుంచి కార్యాలయాలనుంచి బయటకు పరుగులుతీసారు. భూప్రకంపనల ధాటికి ఇండ్లతోపాటు కార్యాలయాల్లోని ఫ్యాన్లు, ఇతర వస్తువులు ఊగిపోయినట్లు జనం తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లా, దక్షిణ పీర్‌పంజాల్ ప్రాంతాల్లో కూడా ఈప్రభావం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ≫2

## 21 మందితో వైఎస్సార్సీ మూడో జాబితా

ఆరుగురు ఎంపి అభ్యర్థులు, 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాఖ పార్లమెంటుకు బొత్స ఝాన్సీ, మంత్రి గుమ్మనూరుకు కర్నూలు పార్లమెంటు

మంత్రి జోగు రమేష్‌కు స్థాన చలనం

**విజయవాడ,జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 6గురు ఎంపీ,15 మంది ఎంఎల్ఏ అభ్యర్థుల (ఇన్‌చార్జీల) జాబితాను వెల్లడించింది. మొత్తం 21 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను సిఎం కార్యాలయ ప్రాంగణంలో గరువారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిలు విడుదల చేసారు. ఈ జాబితాను అనుసరించి మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు పార్లమెంటు పంపిస్తున్నారు. మంత్రి జోగి రమేష్‌కు స్థాన చలనం చేసారు. తెలుగుదేశం పార్టీకి నిన్న రాజీనామా చేసి, వైఎస్సార్సీలో చేరుతున్నట్లు ప్రకటించిన ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) విజయవాడ పార్లమెంటు ఇన్‌చార్జిగా నియమించారు. విశాఖ పార్లమెంటుకు బొత్స ఝాన్సీని, తిరుపతి పార్లమెంటుకు కోనేటి ఆదిమూలపు (ప్రస్తుతం సత్యవేడు ఎమ్మెల్యే), కర్నూలు పార్లమెంటుకు గుమ్మనూరు ≫2

## అంతన్నారు, ఇంతన్నారు.. ఐదేళ్లు నెట్టుకొచ్చేసారు!

● రైల్వే ప్రాజెక్టులో అక్కరకు రాని కోనసీమ ప్రజాప్రతినిధులు ● రాష్ట్ర వాటా సాధించలేని ఎంపి, మంత్రులు



నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన రైల్వే బ్రిడ్జి పనులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 11, (ప్రభాతవార్త):** కోనసీమ వాసుల చిరకాలవాంఛైన కోనసీమ రైల్వే ప్రాజెక్టు విషయంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు వైఫల్యం అడుగడుగునా దర్శనమిస్తోంది. రాష్ట్రప్రభుత్వం ఈ ప్రాజెక్టులో వెచ్చించాల్సిన 25శాతం నిధులు రాబట్టడంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి చింతా అనురాధ ఈ ప్రాజెక్టు విషయంలో మాటలు తప్ప కాసులనైతే తీసుకురాలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంకేముందు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రైల్వే ప్రాజెక్టుకు కావాల్సిన భూసేకరణను పూర్తి చేసి అప్పగిస్తామంటూ ప్రకటనలు చేసినా జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపి అసలు ఆ దిశగా ఒక్క కిలోమీటరు సైతం భూసేకరణ చేయని దుస్థితి దర్శనమిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ వాటాపై ఎప్పుడు ఎంపిని ప్రశ్నించిన గత తెలుగుదేశం ప్రభుత్వం ఏం కేటాయించలేదు కదా అని ఎదురు ప్రశ్నించటం కనిపిస్తుందే తప్పా ఫలితం శూన్యమని కోనసీమ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు పట్టించుకోలేదు కాబట్టే తమను గెలిపించారని తాము పట్టించుకోకుంటే తమను కోనసీమ వాసులు పక్కనపెడతారని నిజాన్ని మాత్రం గ్రహించుకోలేకపోవడం విశేషం.

జిల్లా నుండి ఇద్దరు రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమలాపురం నుండి పినిపే విశ్వరూప్ రవాణా శాఖా మంత్రిగా ఉండగా రామచంద్రపురం నుండి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ బిసి సంక్షేమం, సమాచార శాఖా మంత్రులుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉన్నా కోనసీమ రైల్వే ప్రాజెక్టు అంశంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ≫2



గురువారం జగనన్నతోడు లబ్ధిదారులకు చెల్లించిన మొత్తాలకు భారీ నగలకు చెక్కును అవిష్కరిస్తున్న సిఎం జగన్

# సంక్రాంతి సందడి

≫ వీటికి తోడు ఆర్టీసీ,ప్రత్యేక సర్వీసు బస్సులు అధికంగానే ఊబుపుస్తున్నాయి. చిల్లకల్లు వద్ద పున్నటోల్‌ప్లాజా వద్ద ఆరుకుపైగా గేట్లు,కీసరటోల్‌ప్లాజా వద్ద నాలుగు గేట్లు వాహనాలు వేగంగా వెళ్లేందు వీలుగా నిర్వహిస్తున్నా ట్రాఫిక్ నిలిచిపోతుంది.కీసరనుంచి ఇందుమిందు నందిగామ శివారు వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి.పోలీసులు ఎక్కడి కక్కడ దృష్టి కేంద్రీకరించి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు వారాంతపు సెలవులు కలిసిరావటంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు గురువారం తమ సొంతూళ్లకు బయల్దేరారు. దీంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో ఇసుకేస్తే రాలనంతగా ప్రయాణీకులతో క్రిక్కిరిసి పోతున్నాయి. సొంత వాహనాల్లో బయల్దేరే వారితో జాతీయ రహదారుల్లోను ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. దీంతో వివిధ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ మేర బారులుతీరుతూ కనిపిస్తున్నాయి. ఫాస్టాగ్ వ్యవస్థ వల్ల టోల్ ప్లాజాలో వాహనాల వద్ద కొంతవరకు తగ్గినప్పటికి ఇంకా అనేకచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్‌ప్లాజాల వద్ద పోలీసులను నియమించారు. కొన్నిచోట్ల అదనపు గేట్లను ఏర్పాటు చేశారు. ప్లాజాల నిర్వాహకులు కూడా అదనపు సిబ్బందిని రంగంలోకి దింపారు. ఆదే, సోమవారాల్లో వాహనాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. మునుపెన్నడూ లేని విధంగా ఆర్టీసి తొలిసారిగా ప్రయాణికులకు కోసం ప్రత్యేక సర్వీసులు పెంచింది. సంక్రాంతి సీజన్‌లో హైదరాబాద్ నుంచి విజయవాడకు ఉన్నంత రద్దీ విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల్లో ఉండదు.. ఈ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ఎపిఎస్ఆర్టీసి భారీగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. గతేడాది కంటే రెట్టింపు బస్సులను సిద్ధం చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వందల సంఖ్యలో స్పెషల్ బస్సులు నడుపుతున్నారు. విజయవాడ నుంచి రాజమండ్రి, భీమవరం, విశాఖపట్నం వైపునకు అదనంగా వందల సంఖ్యలో బస్సులను తిప్పుతున్నారు. ఇక పండుగ తర్వాత 16 నుంచి 21 వరకు తిరుగు ప్రయాణీకుల కోసం ప్రత్యేకంగా వందల బస్సులను నడుపుతున్నారు.

# వెయ్యి స్పెషల్ బస్సులు

≫ బస్సు సర్వీసులు నడపలేమని తెలంగాణా ఆర్టీసి చేతులెత్తేసింది. ఈ అవకాశాన్ని ఏపీఎస్ఆర్టీసి సద్వినియోగం చేసుకుంది పండుగకు హైదరాబాద్ నుండి ఏపీ లోని వివిధ ప్రాంతాలకు వచ్చే వారికి సౌలభ్యంగా ఉండేందుకు గాను అదనంగా వెయ్యి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్ నుండి ఏపీ లోని విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూలు, అనంతపురం, తిరుపతి,నెల్లూరు,ఒంటోలు,చీరాల,విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులను నడుపుతారు. బెంగుళూరు,చెన్నైల నుండి కూడ మన రాష్ట్రం లోని తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడపనుండి.వీటితో పాటు విజయవాడ నుండి కర్నూలు,అనంతపురం,తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసి నిర్ణయించింది.

# చిరు వ్యాపారులకు భారీ సాయం

≫ మెంట్ రూ.13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లిస్తే 15.87లక్షల లబ్ధిదారులకు ఇప్పటి వరకు మన ప్రభుత్వం చెల్లించిన వడ్డీ రూ.88.33 కోట్లు.నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతోకలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకొనే 16,73,576మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.3,373.73 కోట్లు. సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరఫున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.లబ్ధిదారులు బ్యాంకుల కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలల కొకసారి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్నది. వీరందరికి జగనన్న తోడు ద్వారా 10 అడుగుల పొడవు,10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేదా తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న వారు, తోపుడు బండ్లపై వస్తువులు, కూరగాయలు,పండ్లు,ఆహార పదార్థాలు అమ్ముకొని జీవించే వారు,రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, సైకిల్, మోటారు సైకిల్,ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకొనే వారు, గంపలు,బుట్టలతో వస్తువులు అమ్మేవారు, చేనేత, సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు, చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఎపి జగనన్న తోడు ద్వారా పూర్తి వడ్డీ రాయితీ(7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం దేశ వ్యాప్తంగా సిఎం స్వనిధి ద్వారా 58.65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు దిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి జగనన్న తోడు ద్వారా వడ్డీ లేని రుణాలు. దేశ వ్యాప్తంగా సిఎం స్వనిధి క్రింద ఇప్పటి వరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో జగనన్న తోడు ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు.దేశ వ్యాప్తంగా పిఎం స్వనిధి క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ.138.49 కోట్లుగా ఉంటే జగనన్న తోడు ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ.88.33 కోట్లు మొత్తంగా ఉంది.గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్ధిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.

ఈ విషయంపై లబ్ధిదారులకు అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు.తీసుకున్న రుణాలను ప్రతినెల వాయిదా మొత్తం (ఈఎంఐ)ని చెల్లించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిపోయింది, జరిగిపోయిందని,ఇక రుణాల గడువు మీరకూడదన్నారు. బ్యాంకులు దీనిపై సందేహాల నివృత్తికి 08912890525 నెంబరుకు ఫోన్ చేయవచ్చని, పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు. .జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్లపైన,రోడ్డుపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సిఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకున్నారు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, గ్రామ,వార్డు సచివాలయశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.మహమ్మద్ దివాన్ మైదిన్, మెప్మా ఎండీ విజయలక్ష్మి, శ్రీ నిధి ఎండీ నాంచారయ్య, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు,వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర అధికారులు సీఎం జగన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తొలి టి20లో ఏడు వికెట్ల తేడాతో భారత్ గెలుపు

**మొహాలి:** ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో భారత జట్టు బోణీకొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 158 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన టీమిండియా చెలరేగడంతో టీమిండియా మరో 15 బంతులు మిగిలి ఉండగానే విక్టరీనమోదుచేసింది. ముఖ్యంగా శివమ్‌దూబే 40 బంతుల్లో 60 పరుగులుచేసి జట్టును ఆదుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఆఫ్ఘనిస్థాన్‌కు బ్యాటింగ్ అప్పగించింది. ఆ జట్టు బ్యాటర్లలో మహ్మద్ నబీ 42 పరుగులతో రాణించడంతో ఆజట్టు గౌరవప్రదమైన స్కోరేచేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 57 పరుగులుచేసిన ఆఫ్ఘనిస్థాన్ చివరిపదిఓవర్లలో 101 పరుగులు పిండుకుంది. భారత బౌలర్లలో ముకేష్‌కుమార్ రెండు, అక్షర్‌పటేల్‌రెండు, శివం దూబే ఒకవికెట్ చొప్పున పడగొట్టారు. ఒకమోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. సమన్వయలోపంతో కెప్టెన్ రోహిత్‌శర్మ తొలతి ఓవర్‌లోనే డకౌట్‌గా పెవిలియన్‌చేరాడు. యశస్వి జైశ్వాల్ గాయంతో దూరం కావడంతో ఓపెనర్‌గా వచ్చిన శుభ్‌మన్‌గిల్ ధాటిగా ఇన్నింగ్స్ ఆడాడు. 12 బంతుల్లోనే 23 పరుగులుచేసాడు. నాలుగోస్థానంలో బ్యాటింగ్ కువచ్చిన వివమ్‌దూబె చెలరేగిపోయాడు. 40 బంతుల్లో 60పరుగులుచేసి జట్టువిజయంలో కీలకపాత్రపోషించాడు. జితేశ్‌శర్మ 20 బంతుల్లో 31, రింకూసింగ్ తొమ్మిది బంతుల్లో 16, తిలక్‌వర్మ 22 బంతుల్లో 26 పరుగులుచేసి రాణించారు.


గురువారం కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన జ్యోతుల నెహ్రూ

## ముద్రగడను కలిసిన
# టిడిపి నేత జ్యోతుల నెహ్రూ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి/గండేపల్లి , జనవరి 11, ప్రభాతవార్త:** కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడిలోని పద్మనాభం స్వగృహంలో కలిశారు. ఈ విషయమై నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేటలో తన గెలుపు కోసం సహకరించమని కోరానని తెలిపారు. అదేవిధంగా తాను చేపట్టినట కోటి మట్టి లింగాల అభిషేకం కార్యక్రమానికి వచ్చి తనను ఆశీర్వదించాలని కోరానని చెప్పారు. మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న నేత ఆశీస్సులు కావాలనే ఉద్దేశ్యంతోనే ఆయనను కలవడం జరిగిందని తన రాజకీయ స్వలాభం కోసమే కలిశానని నెహ్రూ చెప్పారు. ఆయన వెంట పలువురు టిడిపి నేతలు ఉన్నారు.

## 'క్లీన్ సిటీ'గా ఏడోసారి ఇండోర్

**న్యూఢిల్లీ, జనవరి11:** దేశంలోఅంత్యత పరిశుభ్ర నగరాల జాబితాలో తెలుగు రాష్ట్రాలు సత్తాచాయి. టాప్10లో నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. వరుసగా ఏడోసారి ఇండోర్ క్లీన్‌సిటీగా నిలిచింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం మరోసారి సత్తాచాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలిస్థానం దక్కించుకొంది. 2023 సంవత్సరానికిగానూ ప్రకటించిన స్వచ్ఛ సరేన క్షణ్ అవార్డుల్లో వరుసగా ఏడోసారి కైవసం చేసుకుంది.. ఈ ఏడాది ఇండోర్‌తోపాటు గుజరాత్‌లోని సూరత్ కూడా తొలి ర్యాంక్ దక్కించుకుంది. నవీ ముంబయి ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది.తెలుగు రాష్ట్రాలకు చెందిన విశాఖపట్నం(4), విజయవాడ(6), తిరుపతి(8) హైదరాబాద్ (9) నగరాలు టాప్ 10లో ఉన్నాయి.

# భూకంపం

≫ కొండచరియలు కూడా విరిగిపడ్డాయి. ఆఫ్ఘన్‌లో 6.1 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి పాకిస్థాన్‌లో కూడా భూమి కంపించింది. లాహోర్, ఇస్లామాబాద్, ఖైబర్ ఫక్తూక్వా సహా పలు ప్రావిన్స్‌లలో భూప్రకంపనలు నమోదయ్యాయి. ముందురోజు కూడా ఆఫ్ఘనిస్తాన్‌లో 4.1 తీవ్రతతో భూమి కంపించింది. ఆసియాఖండంలో భూకంపాలు అధికంగా వస్తున్నాయి. హిమాలయ పర్వతప్రాంతాలయిన భారత్‌లోని జమ్ముకాశ్మీర్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, తజకిస్తాన్, హిందూకుష్ హిమాలయన్‌జోన్‌కనఉ చుట్టుపక్కల వీటి కేంద్రాల ఉంటాయి. ప్రపంచంలోని అత్యధిక భూకంపాలు నమోదయ్యేజోన్ల జాబితాలో ఇది కూడా ఒకటి. భారత ఉపఖండ భూపలకం యూరేసియా ఫలకంతో ఢీకొనడమే ఇందుకు కారణమని భూకంప అధ్యయనకేంద్రం శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

## సర్వేక్షణ్ అవార్డులు

≫నుండి ప్రారంభించనుంది రైల్వే శాఖ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఇవి పట్టాలపై పరుగెడనున్నాయి. హుబ్బళ్లి-నర్సాపూర్, విశాఖ, గుంటూరు, నంద్యాల-రేణిగుంట రైళ్లను ఆయన జెండాఊపి ప్రారంభిస్తారు.

## పవర్ స్టేషన్‌లో ఇంధన లీక్‌తో బెంబేలెత్తిన ప్రజలు

**ఇంఫాల్, జనవరి 11:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ ఓ పవర్ స్టేషన్ నుంచి భారీగా ఇంధనం లీక్ అయ్యింది. కాంగ్‌పోక్పి జిల్లాలోని లీమాఖోంగ్ పవర్ స్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ ఇంధన నదుల్లోకి చేరకుండా సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బుధవారం రాత్రి పవర్ స్టేషన్ నుంచి భారీగా ఇంధనం వెలుపలికి రావడం స్థానికులను భయబ్రాంతులకు గురిచేసింది. పలు ప్రాంతాల్లో సెలయేర్లలో పారింది. అక్కడక్కడ మంటలు చెలరేగాయి. ఇంధనం చివరకు దిగువ ఇంఫాల్ లోయలోని నదిలో కలిసే ప్రమాదం ఉండడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిని కట్టడి చేయాలని సంబంధిత శాఖలకు ఉత్తర్వులు జారీచేసింది. సిబ్బంది, యంత్రాలను తక్షణమే రంగంలోకి దించాలని ఆదేశించింది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. గతేడాది మణిపూర్‌లో మొదలైన జాతుల మధ్య వైరం ఇంకా కొనసాగుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఇంధన లీక్ చోటు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు బిష్ణుపూర్ జిల్లాలో జరిగిన తాజా హింసాత్మక ఘటనలో నలుగురు కనిపించకుండా పోయారు.

# వైఎస్సార్సీ మూడో జాబితా

≫జయరాం,ఏలూరు పార్లమెంట్‌కు కారుమూరు సునీల్‌కుమార్,శ్రీకాకుళం పార్లమెంటుకు పేరాడ తిలక్‌లను ఇన్‌చార్జీలుగా నియమించారు.అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇచ్ఛాపురంకు పిరియా విజయ,టెక్కలి దువ్వాడ శ్రీనివాస్,చింతలపూడి విజయరామరాజు, దర్శి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, మదనపల్లె నిస్సార్ అహ్మద్,ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి,ఆలూరు విరుపాక్షి, కోడుమూరుకు డాక్టర్ సతీష్,మేరిగ మురళీధర్,సత్యవేడు డాక్టర్ గురుమూర్తి(తిరుపతి ఎంపీ),రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి. పూతలపట్టుకు మూతిరేవుల సునీల్ కుమార్‌లను ఇన్‌చార్జీలుగా నియమించారు. ఇప్పటికే మొదటి విడుతలో 11మంది,రెండో విడుతలో 27 మందితో విడుదల చేసింది.మూడవ జాబితాలో పెనమలూరు ఎంఎల్‌ఏ పార్థసారధికి సీటు దక్కలేదు.దాంతో ఆయన అలిగి టిడిపిలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెడనకు సారధ్యం వహిస్తున్న జోగి రమేష్‌ను పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థిగా రంగంలో నిలుస్తారు.పెడన ఎంఎల్‌ఏగా ఉప్పాల రామును నియమించారు.మూడో జాబితాలో ప్రకటించిన 15 మంది ఎంఎల్ఏ అభ్యర్థులు(ఇన్‌చార్జీలు) జాబితాను గమనిస్తే సిఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఆయన బలహీనవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారంటున్నారు. గెలుపు అవకాశాలున్న వారినే ఎంపిక చేసారని బొత్స సత్యనారాయణ, సజ్జల జాబితా విడుదల సందర్భంలో వ్యాఖ్యానించారు.శ్రీకాకుళం జడ్పీ చైర్మన్‌గా ఉప్పాడ నారాయణమ్మను నియమించేందుకు పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు.ఇప్పటి చైర్మన్ విజయకు ఇచ్ఛాపురం ఇన్‌చార్జీగా నియమించినట్లు స్పష్టం చేసారు.

# ఐదేళ్లు నెట్టుకొచ్చేసారు!

≫ నుండి కనీసం భూసేకరణ నైనా చేపట్టలేకపోయారు. ఇది ముమ్మాటికీ స్థానిక ప్రజా ప్రతినిధుల వైఫల్యమనేది కోనసీమ వాసులు చర్చించుకుంటున్నారు. స్వర్గీయ లోక్‌సభ స్పీకర్ బాలయోగి చొరవతో రూపొందిన కోనసీమ రైల్వే ప్రాజెక్టుపై ఆ తర్వాత ఆ స్థాయిలో కృషి చేసిన నేతలెవరు దర్శనమివ్వలేదు. గత తెలుగుదేశం హయాంలో ఎంపీగా చేసిన పండుల రవీంద్రబాబు ఈ ప్రాజెక్టు అంశంపై నిధులు రాబట్టేందుకు స్థానికంగా ఉద్యమిస్తున్న వారిని ప్రొత్సహించి ఢిల్లీ స్థాయిలో చర్చలకు సైతం తీసుకువెళ్లి తన వంతు ఎంతో కొంత ఉడతా భక్తిగా కృషి చేశారని, ఆ తర్వాత ప్రస్తుత ఎంపి చింతా అనురాధ ప్రకటనలు వినతిపత్రాలు ఇచ్చి మిన్నకుండటం మినహా ప్రాజెక్టు సాధన కోసం పోరాడిన దాఖలాలు కనిపించలేదని కోనసీమ వాసులు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతం నుండి బిజెపిలో కీలకంగా ఉన్న రామ్ మాధవ్ చొరవతో కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం గడిచిన కొన్ని సంవత్సరాలుగా నిధులు భారీగానే విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వాటాగా చెల్లించాల్సిన 25శాతం నిధులు చెల్లించక పోవటంతోనే ఆ ప్రభావం రైల్వే పనులపై పడిందని, కోటిపల్లి నుండి నరసాపురం వరకు దాదాపు 57 కిలోమీటర్ల మేర రైల్వే లైను నిర్మించాల్సి ఉండగా ఈ ప్రాజెక్టులో కీలకమైనది కోనసీమలోని మూడు నదీపాయలపై వంతెనలు నిర్మించడం. మొదటిగా గౌతమి నదిపై కోటిపల్లి - ముక్తేశ్వరం మధ్య దాదాపు 2.9 కిలోమీటర్ల మేర వంతెన నిర్మించాల్సి ఉంది.

దీనికి సంబంధించి ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తి కాగా గెడ్డర్ల నిర్మాణం చేయాల్సి ఉంది. వైనతేయ నదిపై బొడసకుర్రు - పాశర్లపూడి, వశిష్ట నదిపై దిండి - చించినాడ మధ్య వంతెనలు నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రెండు చోట్ల దాదాపు 80శాతం పిల్లర్లుల నిర్మాణం పూర్తయింది. ఇక కోటిపల్లి నుండి అమలాపురం సమీపంలోని భట్నవల్లి వరకు రైల్వే ట్రాక్ కోసం భూసేకరణను స్వర్గీయ బాలయోగి ఉన్న సమయంలోనే దాదాపు పూర్తిచేశారు.

భట్నవిల్లి నుండి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణపై మాత్రం గుర్తొచ్చినప్పుడల్లా ఆ ఫైలును తెరపైకి తేవటం మినహా భూసేకరణను మాత్రం ఇంతవరకు పూర్తిచేయలేకపోయారు. కోనసీమ వాసుల చిరకాల వాంఛైన కోనసీమ రైల్వే లైను గత కొన్నేళ్లుగా ఎన్నికల హామీగా మాత్రమే దర్శనమిస్తూ వస్తుంది. మళ్లీ పార్టీల టికెట్లు తెచ్చుకుని తమను గెలిపిస్తే రైల్వే ప్రాజెక్టు పూర్తికి కృషిచేస్తామని హామీ ఇచ్చే నేతలను ఈ సారి ఎన్నికల్లో కోనసీమ వాసులు నమ్మే పరిస్థితి లేదు. స్వర్గీయ లోక్‌సభ స్పీకర్ బాలయోగి కోనసీమ రైల్వే లైన్ చిరకాల వాంఛ, కోనసీమ వాసుల కల ఎప్పటికీ నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి మ.2.24, ఉత్తరాషాఢ మ.3.18
వ.సా.6.53-8.19, దు.ఉ.9.02-9.47
దు.మ.12.45-1.30, శ్రావణ కార్తె
శుభసమయం - ఉ.6.00- 6.45
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మిథునం :** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు

**కర్కాటకం :** సోదరుల నుండి ధనవస్తు లాభాలు పొందుతారు. నూతన అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. జీవిత భాగస్వామి నుండి సహాయం అందుతుంది.

**వృశ్చికం :** వృత్తివ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి. ధనలాభం పొందుతారు.

**ధనుస్సు :** సోదరుల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లాభదాయకం.

**మకరం :** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. దైవదర్శనం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. నూతన వస్తు కొనుగోలు

**మీనం :** సంతానం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 285408
2nd Prize Rs.7000/- 10108
3rd Prize Rs.3500/-
02550 10735 12982 14377 43390
49499 66980 86450 93777 98592
4th Prize Rs.200/-
0171 1250 2064 4789 6995 7163 7255
7720 8096 9449
5th Prize Rs.100/-
0935 1174 1313 2320 3420 4134 6201
7041 8474 9776
6th Prize Rs.50/-
0369 1939 3367 4688 6227 7490 9153
0404 2272 3632 4914 6340 7619 9182
0455 2377 3641 4950 6422 7637 9203
0576 2507 3682 4987 6487 7649 9282
0925 2532 3733 5146 6672 7743 9354
1236 2584 3825 5149 6703 7811 9407
1252 2624 3979 5416 6729 8021 9614
1257 2641 3981 5429 6786 8372 9642
1294 2930 4149 5547 6791 8435 9802
1405 2950 4222 5722 6861 8536 9900
1439 3108 4253 5786 7028 8580
1642 3128 4325 5993 7077 8816
1747 3228 4482 6030 7192 9000
1893 3311 4596 6090 7317 9075
1916 3341 4665 6137 7402 9145

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 532255
2nd Prize Rs.7000/- 85865
3rd Prize Rs.3500/-
06790 08117 14916 17336 31579
55042 72312 72937 75157 75949
4th Prize Rs.200/-
2286 2331 2748 3825 4306 5728 7853
8160 8696 9715
5th Prize Rs.100/-
0024 1630 2411 2423 3231 6787 6886
7587 7616 8166
6th Prize Rs.50/-
0057 0977 2599 3757 5261 6761 8807
0084 1082 2603 3778 5330 6799 8845
0090 1098 2689 3790 5359 6945 9024
0124 1170 2698 3827 5400 7083 9100
0136 1184 2757 3860 5657 7303 9135
0159 1242 2862 3888 5684 7350 9210
0211 1297 2872 3964 5770 7611 9352
0228 1308 2968 4049 5789 7970 9359
0233 1402 3006 4182 5857 7989 9577
0326 1618 3123 4245 6164 8071 9880
0424 1689 3152 4314 6264 8085
0643 1862 3239 4372 6393 8216
0816 1934 3250 4447 6531 8241
0857 2363 3319 4518 6553 8354
0906 2377 3711 4702 6607 8515

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:11/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 697938
2nd Prize Rs.7000/- 17864
3rd Prize Rs.3500/-
01830 03701 29672 37716 49770
52528 56988 67739 84457 99999
4th Prize Rs.200/-
0613 1167 4515 5107 5167 7014 7910
8885 9470 9860
5th Prize Rs.100/-
0214 0876 2531 4006 6043 6285 6492
6509 6980 7903
6th Prize Rs.50/-
0021 1608 2834 3673 5351 7212 9176
0356 1628 2976 3914 5454 7509 9209
0466 1662 3070 4234 5599 7580 9281
0648 1714 3078 4299 6039 7589 9393
0808 1791 3136 4333 6045 7627 9563
0921 1982 3198 4416 6080 7780 9571
0924 1988 3287 4525 6211 8082 9590
0998 2077 3430 4621 6239 8179 9700
1014 2181 3445 4784 6313 8727 9753
1040 2285 3474 4878 6355 8823 9965
1419 2408 3478 4949 6391 8923
1513 2550 3571 4969 6430 8948
1517 2757 3585 5050 6556 8968
1564 2771 3600 5090 6783 9115
1587 2811 3649 5295 6927 9146

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 757773
2nd Prize Rs.7000/- 91848
3rd Prize Rs.3500/-
12981 14955 22571 27569 31388
50289 50729 60867 71610 77458
4th Prize Rs.200/-
0993 1853 2554 5350 5522 5718 5829
5870 9014 9070
5th Prize Rs.100/-
0560 2474 4111 4731 4938 5800 7361
7547 8159 8992
6th Prize Rs.50/-
0170 1094 2441 4220 5805 7713 8979
0217 1107 2442 4277 5956 7775 9028
0309 1165 2678 4431 6640 7858 9199
0333 1273 2871 4447 6814 7892 9320
0489 1336 2984 4601 6838 7928 9345
0492 1360 3072 4624 6927 7961 9530
0526 1372 3156 4800 7024 8022 9593
0651 1397 3189 4834 7123 8219 9703
0722 1401 3355 4879 7128 8229 9915
0838 1578 3542 5205 7173 8275 9944
0917 1713 3639 5571 7248 8643
0918 1789 3755 5629 7401 8661
0985 1855 3835 5642 7446 8721
1005 2333 3980 5659 7684 8756
1056 2377 4159 5782 7698 8875

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 111232
2nd Prize Rs.7000/- 72200
3rd Prize Rs.3500/-
10302 51180 56689 58373 60943
61830 63373 68805 82437 89440
4th Prize Rs.200/-
2288 2473 2847 3313 3899 4466 5203
5820 6404 8490
5th Prize Rs.100/-
2117 2785 3685 5309 5981 6171 7750
8559 8765 9335
6th Prize Rs.50/-
0163 1605 2728 4377 5831 7367 9141
0167 1673 2824 4600 6160 7378 9157
0448 1696 2851 4743 6200 7609 9420
0526 1776 2870 4746 6213 7944 9429
0563 1854 2882 4800 6271 8044 9582
0651 1977 2970 4973 6387 8402 9648
0806 2033 3130 5002 6414 8468 9694
0887 2121 3180 5029 6515 8570 9739
0938 2283 3367 5040 6652 8714 9951
0942 2471 3606 5105 6770 8757 9970
0998 2483 3850 5129 6960 8783
1105 2596 3897 5374 7011 8876
1159 2628 3982 5485 7149 8924
1317 2648 4201 5730 7353 8939
1362 2668 4326 5787 7354 8982

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 843951
2nd Prize Rs.7000/- 50909
3rd Prize Rs.3500/-
10526 21648 31877 39322 53587
55493 71136 75917 77502 89476
4th Prize Rs.200/-
0013 0132 0687 2018 3261 6796 7020
7036 7523 9712
5th Prize Rs.100/-
0492 0967 0980 2955 3576 3831 7948
9153 9548 9838
6th Prize Rs.50/-
0004 1351 2742 4329 5973 7206 9113
0020 1386 2881 4555 6152 7301 9237
0076 1516 2898 4619 6187 7386 9390
0149 1624 3022 4657 6194 7470 9500
0257 1642 3030 4732 6223 7725 9617
0272 1664 3127 4917 6444 8012 9735
0403 1760 3286 4960 6457 8045 9815
0436 1785 3471 5025 6515 8114 9892
0801 1883 3526 5052 6754 8338 9896
0921 2289 3554 5180 6762 8345 9991
0923 2448 3663 5294 6769 8444
0961 2452 3733 5438 6801 8445
1178 2459 3743 5728 6810 8519
1286 2474 4075 5779 7156 8869
1334 2736 4288 5881 7192 9073

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 367302
2nd Prize Rs.7000/- 92449
3rd Prize Rs.3500/-
25979 35757 57558 68776 75584
79568 80122 85696 87547 99899
4th Prize Rs.200/-
0382 0662 1525 2331 4427 4575 4879
7469 7789 7987
5th Prize Rs.100/-
0855 2144 3935 5934 6094 7011 8663
9266 9538 9667
6th Prize Rs.50/-
0248 1557 3264 4412 5455 6868 8706
0299 1753 3312 4601 5519 6974 8960
0315 1894 3314 4619 5559 7123 9057
0398 1972 3325 4666 5620 7226 9468
0422 2076 3366 4857 5636 7393 9541
0573 2214 3586 4884 5651 7425 9663
0659 2397 3611 4894 5740 7814 9854
0661 2466 3693 4953 5744 8162 9888
0755 2473 3718 4995 6135 8254 9893
0872 2767 3788 5032 6210 8276 9938
0975 2891 3805 5109 6245 8399
1198 2945 3842 5207 6530 8460
1227 2952 3860 5299 6622 8473
1268 3128 4083 5362 6804 8497
1374 3136 4127 5438 6866 8675

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 913528
2nd Prize Rs.7000/- 71078
3rd Prize Rs.3500/-
28632 36990 44405 45575 52776
55688 64215 73003 87647 90284
4th Prize Rs.200/-
0997 1728 2240 3640 5423 5921 7913
8008 8249 9374
5th Prize Rs.100/-
0194 0685 1618 2704 5998 7161 7496
7859 9430 9798
6th Prize Rs.50/-
0063 1448 2665 3542 5385 6844 8529
0130 1467 2677 3819 5526 7008 8821
0161 1544 2721 3842 5553 7073 8969
0278 1573 2738 3893 5982 7115 9054
0325 1602 2746 4011 6105 7187 9104
0407 1656 2779 4221 6130 7775 9177
0462 1857 2853 4361 6185 7783 9329
0469 1909 2862 4396 6189 7818 9376
0669 1940 2996 4671 6210 7826 9905
0682 1962 3015 4752 6319 7947 9962
0934 1985 3030 4816 6321 8154
1118 2073 3108 4823 6345 8362
1263 2292 3179 5164 6435 8376
1368 2373 3283 5174 6510 8391
1389 2391 3446 5203 6816 8455

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 423746
2nd Prize Rs.7000/- 65478
3rd Prize Rs.3500/-
01937 04508 13954 16570 34290
44991 57861 67900 73657 80193
4th Prize Rs.200/-
2304 2567 3945 4037 4987 5380 6472
7190 8234 9473
5th Prize Rs.100/-
2390 2919 2942 3016 3694 4022 5579
5836 8519 8806
6th Prize Rs.50/-
0055 1441 2811 4112 5339 6949 8752
0207 1627 2852 4230 5605 7049 8763
0481 1680 3018 4316 5629 7441 8992
0703 1763 3147 4328 5852 7489 9216
0736 1771 3186 4405 5870 7520 9279
1146 1776 3280 4428 5882 7985 9381
1164 1850 3330 4546 5974 8044 9401
1169 2085 3476 4574 6066 8166 9724
1237 2169 3513 4598 6122 8170 9774
1331 2258 3573 4641 6360 8319 9778
1335 2274 3665 4806 6619 8448
1346 2557 3802 4856 6689 8557
1354 2643 3889 4908 6701 8559
1430 2725 3916 4983 6776 8706
1434 2795 4092 5072 6908 8734

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 937774
2nd Prize Rs.7000/- 56945
3rd Prize Rs.3500/-
10871 25562 43988 46017 48130
59234 60168 76403 81353 84275
4th Prize Rs.200/-
0692 1197 2062 2210 3410 3589 4216
4813 6103 8667
5th Prize Rs.100/-
1812 2041 2506 2671 5826 7105 7872
8321 8508 9874
6th Prize Rs.50/-
0028 1914 3510 5058 6212 8233 9187
0046 2042 3529 5361 6365 8247 9226
0324 2043 3698 5387 6557 8250 9233
0442 2046 4080 5524 6618 8324 9342
0610 2174 4162 5588 6690 8420 9462
0635 2235 4306 5631 6824 8431 9686
0696 2282 4428 5764 7020 8492 9690
0755 2520 4497 5853 7053 8544 9870
0814 2702 4532 5885 7061 8669 9912
0858 2760 4631 5897 7107 8673 9928
1155 2838 4686 5968 7198 8896
1338 2893 4711 5985 7503 8949
1529 3301 4795 6113 7574 9014
1734 3420 4983 6143 7846 9086
1784 3462 5034 6199 7883 9095

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 735164
2nd Prize Rs.7000/- 46703
3rd Prize Rs.3500/-
13473 24590 35776 46219 57388
68518 79462 81523 92261 92650
4th Prize Rs.200/-
0389 1167 4483 4911 4931 6298 7310
8331 9151 9360
5th Prize Rs.100/-
0561 0841 0940 2568 3365 4286 5355
6556 7622 9562
6th Prize Rs.50/-
0167 1362 3159 4550 5672 7676 8667
0264 1432 3616 4664 5773 7763 8790
0303 1497 3627 4728 5890 7792 8864
0419 1507 3754 4748 5975 7963 8947
0598 1509 3971 4760 6113 7978 9119
0608 1650 3983 4872 6362 7986 9354
0787 1858 4077 4888 6574 8019 9438
0879 2127 4084 5001 6649 8101 9450
0933 2220 4116 5014 6659 8132 9461
0956 2278 4189 5030 6715 8206 9801
1076 2363 4240 5158 6913 8275
1145 2379 4292 5220 7355 8377
1148 2519 4309 5237 7381 8493
1172 2778 4506 5341 7415 8593
1246 2951 4546 5478 7514 8625

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 523961
2nd Prize Rs.7000/- 91148
3rd Prize Rs.3500/-
12629 23318 34108 45205 56209
67501 78634 89768 91726 91975
4th Prize Rs.200/-
0594 2215 3261 3701 5614 6112 7238
7596 8965 9624
5th Prize Rs.100/-
2892 3678 4641 4660 4719 4869 6588
8729 9208 9698
6th Prize Rs.50/-
0043 1535 2777 4098 5293 7424 8560
0165 1555 2830 4278 5410 7493 8653
0199 1597 2852 4365 5584 7524 9040
0281 1701 2878 4460 5732 7597 9677
0560 1719 2919 4479 6194 7741 9690
0778 2057 3000 4521 6480 7799 9775
0885 2082 3094 4533 6501 7811 9814
0910 2205 3303 4544 6558 7901 9846
1112 2312 3412 4547 6600 8009 9852
1155 2334 3445 4598 6655 8055 9864
1204 2408 3516 4842 7137 8062
1288 2421 3605 4849 7159 8231
1299 2428 3659 4987 7339 8452
1417 2691 3669 5000 7363 8520
1450 2716 3799 5077 7376 8522

# స్వచ్ఛసర్వేక్షణ్‌లో విశాఖకు 4వ స్థానం



**గోపాలపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** స్వచ్ఛసర్వేక్షణ్ 2023కు గాను విశాఖకు జాతీయ స్థాయిలో 4వ స్థానం లభించింది. పరిశుభ్ర నగరంగా పురస్కారాన్ని కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహార శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మలు అందుకున్నారు. మొత్తం 4477 నగరాల మధ్య జరిగిన స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలో విశాఖ నగరం 4వ స్థానం సాధించడం గర్వకారణంగా ఉందని మేయర్, కమిషనర్ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ముఖ్యంగా నగర పౌరులు, కార్పొరేటర్లు, ఉద్యోగులు, దిగువ స్థాయి సిబ్బంది సమిష్టి కృషి ఫలితంతోనే 8879.25 మార్కులను సాధించి ఈ గౌరవాన్ని దక్కించుకున్నామని వారు తెలిపారు.

# కర్నూలు వైఎస్సార్సీ నేతలు టిడిపిలో చేరిక

## -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్



**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గానికి చెందిన వైకాపా నేతలు టిడిపిలో చేరారు.. గురువారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. కర్నూలు 17వ డివిజన్ కార్పొరేటర్ కైపా పద్మలతారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ అధినేత సుబ్బారెడ్డి, ఉమేష్ ఇంజనీరింగ్ కాలేజీ అధినేత కైపా ఆశోక్‌కుమార్‌రెడ్డి వైకాపాకు రాజీనామా చేసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.. వీరికి నారా లోకేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.. జిల్లాలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని లోకేష్ సూచించారు.. టిడిపితోనే కర్నూలు జిల్లా అభివృద్ధి సాధ్యమని, వైకాపా అధికారంలోకి వచ్చాక జిల్లాకు ఒనగూరింది ఏమీ లేదని పార్టీలో చేరిన సుబ్బారెడ్డి, పద్మలతారెడ్డి, ఆశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. కర్నూలుకు వచ్చిన పరిశ్రమలు ప్రభుత్వ వేధింపులతో పరారయ్యాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, టిడిపి నేత గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కుటుంబాలకు మెరుగైన వైద్యం

## - రూ.85 లక్షలతో నిర్మించిన నూతన లిఫ్టును ప్రారంభించిన పిసిఎండి డాక్టర్ వెంకటేశ్వర్లు



**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త** రైల్వే కుటుంబాల ఆరోగ్యం, పరిరక్షణలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సేవలు అందిస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ సికె.వెంకటేశ్వర్లు తెలిపారు. గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో పేషంట్ల సౌకరార్యర్థం కొత్తగా 85 లక్షల రూపాయల వ్యయంతో నిరిర్మంచిన అధునాతన లిఫ్టును బుధవారం ఆయన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌తో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే ఆసుపత్రిలో రైల్వే కార్మికుల, వారి కుటుంబ సభ్యులకై జోన్ పరిధిలో రైల్వే ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడకుండా కార్పోరేట్ ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సుధాకర్, సూర్యనారాయణ, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, రైల్వే అధికారులు కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, గంగరాజు, జయశంకర్ చౌహాన్, రామస్వామి, రైల్వే వైద్యాధికారులు మురళీ మోహన్, మధుకుమార్ సుదీప్ వీర్, శంకర్, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఆయన ఆసుపత్రిలో విస్తృత తనిఖీలు నిర్వహించినాంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఆసుపత్రికి వచ్చే బాధిత రోగులతో సంయమనాన్నిపాటిస్తూ ఎలా ప్రవర్తించాలో ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఖాళీలను భర్తీ చేయండి :** స్థానిక రైల్వే ఆసుపత్రితోపాటు డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరిల పోస్టులను తక్షణం భర్తీ చేయాలని పేర్కొంటు రైల్వే కార్మిక సంఘాలు వినతిపత్రాలు ఆయనకు సమర్పించారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే గత నాలుగున్నర ఏళ్ళలో ఏపీ తీసుకున్న అప్పు చాలా తక్కువ అన్నారు.తీసుకున్న ప్రతి రుణ మొత్తాన్ని పారదర్శకంగా ప్రకటించి,సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించామన్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి బుగ్గన గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళ టిడిపి ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టిడిపి హయాంలో రూ.2,71,737 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సాఆర్‌సిపి ప్రభుత్వంలో నాలుగున్నరేళ్ళలో 12 శాతం మాత్రమే అప్పలు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు,ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్ల అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంతఆ ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్టాడుతున్నారు? చంద్రబాబు హయాంలో రెవిన్యూ ఆరు శాతం కాగా,వైఎస్సార్‌సిపి ప్రభుత్వంలో 16.7 శాతం రెవిన్యూ రాబడి వచ్చింది. కర్నూలుకు చంద్రబాబు చేసేందేమీ లేదు.చంద్రబాబు ప్రతి ఊరికి వెళ్ళి వైఎస్సార్‌సిపి ఎంఎల్‌ఏలకు పేర్లు పెడుతున్నారు. లోకేశ్‌కు మేము పేరు పెట్టలేమా? రాష్ట్రంలో అన్ని పార్టీలతో చంద్రబాబు దోస్తీ చేస్తున్నారు. బిజెపి,కాంగ్రెస్,కమ్యూ నిస్టులు,జనసేన పార్టీలతో బాబు దోస్తీ,రాష్ట్ర విభజనపై చంద్రబాబు అనేక సార్లు మాట మార్చారు. రాష్ట్ర అప్పులకు చంద్రబాబు కారణం కాదా? ప్రత్యేక హోదా రాకపోవడానికి కారణం చంద్రబాబు కాదా?;ప్రత్యేక హోదా వదిలేసి ప్యాకేజికి చంద్రబాబు ఎందుకు ఒప్పుకున్నారు. టిడిపి,కాంగ్రెస్ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ప్రత్యేక హోదా వదిలేశారు. ప్యాకేజీ రాబట్టలేకపోయారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం.పోలవరం ప్రాజెక్టను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సిపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీడీపీ,జనసేన పొత్తుకు ప్రజామద్దతు లేదని వ్యాఖ్యానించారు.తమ పార్టీ అధినేత ప్రజాభిష్టానికి అనుగుణంగా నియోజకవర్గాల పరిస్థితులను సమీక్షించి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారన్నారు.ఆయన నిర్ణయాన్ని తామంతా గౌరవిస్తామన్నారు.పార్టీలో కొందరికి వారి స్థానాలను మార్చడం, టిక్కెట్లు కేటాయించక పోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తమైనా, నాయకుడు తమకు మరో విధంగా న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

# రాష్ట్రంలో నేటి నుంచి గమ్యస్థానాల పొడిగింపు

## సవరింపులతో వేళల మార్పు

## తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే పలు రైలు సర్వీసుల గమ్యస్థానాలను ప్రయాణికుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాల వరకు నేటి ( ఈ నెల 12 శుక్రవారం) నుంచి పొడిగిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు తాజాగా పొడిగింపు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హుబ్లీ-విజయవాడ-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు వరకు, నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను రేణిగుంట వరకు పొడిగించిన విషయం వార్త పాఠకులకు విదితమే. దీంతో పొడిగించిన రైళ్ల రాకపోకలకు సంబంధించిన రైళ్ల వేళల తాజా వివరాలు ఇలా ఉన్నాయి.

**హుబ్లీ-నర్సాపూర్-హుబ్లీ అమరావతి ఎక్స్‌ప్రెస్ తాజా వేళలు :**

నర్సాపూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్ ప్రెస్ రైలు ప్రతి రోజు సాయంత్రం 4:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, పాలకొల్లు 04:18/20, భీమవరం జంక్షన్ 04:53/55, భీమవరం టౌన్ 5:03/05, ఆకివీడు 05:23/25, కైకలూరు 05:38/40, గుడివాడ 06:13/15, విజయవాడ 07:40/55, గుంటూరు రాత్రి 08:35/45, నర్సారావుపేట 09:29/30, వినుకొండ 10:03/04, మార్కాపురం రోడ్ 10:59/11:00, కంబం 11:25/25, గిద్దలూరు అర్ధరాత్రి 12:03/04, నంద్యాల 02:20/25, హుబ్లీకు ఉదయం 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్ హుబ్లీ నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 01:20 గంటలకు బయల్దేరి, నంద్యాల రాత్రి 09:10/15, గిద్దలూరు 10:13/14, కంబం 10:46/47, మార్కాపురం రోడ్ 11:09/10, వినుకొండ అర్ధరాత్రి 12:04/05, నర్సారావుపేట 12:34/35, గుంటూరు 02:25/30, విజయవాడ 03:40/50, గుడివాడ 04:43/45, కైకలూరు 05:18/20, ఆకివీడు 05:33/35, భీమవరం టౌన్ 05:53/55, భీమవరం జంక్షన్ 06:13/15, పాలకొల్లు 06:58/07:00 నర్సాపూర్‌కు 7:40 గంటలకు చేరుకుంటుంది. గిద్దలూరు-హుబ్లీ, హుబ్లీ-నర్సారావుపేటల మధ్య రైలు రాకపోకల వేళల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ తాజా వేళలు :**

విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 22701 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు ఉదయం 5:20 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి విజయవాడ 11:25/35, గుంటూరుకు మధ్యాహ్నం 1:00 చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 22702 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు సాయంత్రం 4:00 గంటలకు గుంటూరు నుంచి బయల్దేరి విజయవాడ 05:05/15, విశాఖపట్నంకు రాత్రి 10:55 గంటలకు చేరుకుంటుంది. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య రైళ్ల రాకపోకల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదు.

**నంద్యాల-రేణిగుంట-నంద్యాల డెమో ప్రత్యేక రైలు వేళలు :**

ప్రస్తుతం నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 డెమో ప్రత్యేక రైలు సర్వీసుల రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల నుంచి రేణజగుంట వెళ్లే నెంబర్ 07284డెమో ప్రత్యేక రైలు ప్రతిరోజు ఉదయం 5:40 గంటలకు నంద్యాల నుంచి బయల్దేరి, కడప 08:43/45, ఒంటిమిట్ట 09:04/05, నందలూరు 09:23/25, రాజంపేట 09:44/45, ఓబుళవారిపల్లె 10:04/05, కోడూరు 10:24/25, బాలపల్లె 10:49/50, రైణిగుంటకు మధ్యాహ్నం 12 : 40 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రేణిగుంట నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 07285 డెమో ప్రత్యేక రైలు ప్రతి రోజు మధ్యాహ్నం 01:45 గంటలకు రేణిగుంట నుంచి బయల్దేరి, బాలపల్లె 02:09/10, కోడూరు 02:19/20, ఓబుళవారిపల్లె 02:34/35, రాజంపేట 02:53/54, నందలూరు 03:13/15,

ఒంటిమిట్ట 03:34/35, కడపకు సాయంత్రం 04:58/05:00 గంటలకు బయల్దేరి 09:00 గంటలకు నంద్యాల చేరుకుంటుంది. ఈ రైళ్లకు నంద్యాల-కడప-నంద్యాల మధ్య రాకపోకల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు స్పష్టం చేశాయి.

# ఎస్.కోట వైఎస్సార్సీ టిక్కెట్ ఎవరికో?

**విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి** :ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ రాజకీయం ముదిరి పాకాన పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి అసమ్మతి రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఆయనకి ఈసారి టిక్కెట్ ఇవ్వద్దనే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ పంచాయితీ జిల్లా ఎల్లలు దాటి పార్టీ అధిష్టానం వరకూ కూడా వెళ్ళింది. మంత్రి బొత్సతో పాటు వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి కూడా స్థానిక నాయకులు ఇదే విషయాన్ని తీసుకెళ్ళారు. కడుబండికి టిక్కెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని కూడా నియోజకవర్గ వైసీపీ నాయకులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. అంతేకాకుండా ఆయనకి మళ్ళీ అవకాశం ఇస్తే తాము సహకరించబోమని కూడా ఒకరిద్దరు కరాఖండీగా చెబుతున్నారు. కడుబండికి బదులు మరొకరికి ఛాన్స్ ఇవ్వాలని కూడా హై కమాండ్‌ను కోరుతున్నారు. ఈసారి టిక్కెట్ రేసులో ప్రస్తుత ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో పాటు అల్లు జోగినాయుడు, రొంగలి జగన్నాథం కూడా ఉన్నారు. కడుబండి శ్రీనివాసరావు అందరినీ కలుపుకొని వెళ్ళడం లేదని, దీంతో క్యాడర్ కూడా ఆయన తీరు పట్ల అసంతృప్తిగా ఉందని నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. ఆయనకు బదులు ఇంకెవరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టి కృషితో అభ్యర్థిని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తామని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్తులను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవాళో రేపో విడుదల కానున్న మార్పులు, చేర్పుల జాబితాలో ఎస్.కోట నియోజకవర్గం కూడా ఉండొచ్చనే వాదనలు కూడా అసమ్మతి నేతల నుంచి వినవస్తోంది. ఈసారి నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు కూడా ఛాన్స్ కొట్టేసేందుకు గట్టి లాబీయింగే చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



# వైఎస్సార్సీలో తిరువూరు మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్, కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుధారాణి

విజయవాడ, జనవరి11, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా రాజకీయంగా అనుహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.జిల్లాకు చెందిన ఎంపీ కేశినేని నాని టీడీపీకి రాజీనామా చేసి,వైకాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు.

ఈ నేపథ్యంలో ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండే నల్లగట్ల స్వామిదాస్,ఆయన భార్య సుధారాణి గురువారం సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరారు.స్వామిదాస్ సుదీర్ఘకాలం నుంచి పార్టీ కార్యకలపాల్లో అంత చురుగ్గా పాల్గొనడం లేదు.ఒక ఎన్ఆర్ఐకి తిరువూరు టీడీపీ టిక్కెట్టు ఇస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన మౌనంగా ఉంటున్నారు.ఈ పరిణామాల నడుమ ఆయన తన సతీమణితో కలిసి వైకాంగ్రెస్‌లో చేరారు.స్వామిదాస్ 1094,1999లో రెండు సార్లు తిరువూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచారు. సుధారాణి జిల్లా పరిషత్ చైర్మన్ పనిచేసారు.

ఈ క్రమంలో ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఎంఎల్ఏ కొక్కిలగడ్డ రక్షణనిధి జరుగుతున్న పరిణామాల పట్ల అసంతృప్తిగా ఉన్నారంటున్నారు.ఆయన సీఎంవో,వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తున్న ఫోన్లుకు అందుబాటులో లేరంటున్నారు.

# ఊరు వెళ్లేందుకు రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించిన ఎంపి రఘురామకృష్ణంరాజు

**విజయవాడ,జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి తమ ఊరు వెళ్తానని,రక్షణ కల్పించాలని కోరుతూ నరసాపురం ఎంపీ కనుమూరు రఘురామకృష్ణరాజు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పోలీసులు రఘురామరాజు 11 కేసులు పెట్టారని మరో కేసు పెట్టే అవకాశం ఉందని ఆయన తరపు న్యాయవాదులు ఉమేష్ చంద్ర,వైవి.రవిప్రసాద్ పిటిషన్‌లో పేర్కొన్నారు.గతంలో సీఐడీ అధికారులు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేసారు.మరో సారి తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసే అవకాశముంది.పోలీసులు నిబంధనలు పాటించేలా ఆదేశాలు ఇవ్వండి అని కోర్టును అభ్యర్థించారు. ఆర్నేష్‌కుమార్ కేసులో 41ఏ నిబంధనలు పాటిం చాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రఘురామకృష్ణరాజు పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ప్రభుత్వ న్యాయవాది వాదిం చారు.కేసు నమోదై ఏడు సంవత్సరాల లోపు శిక్షపడే అవకాశం ఉన్న సెక్షన్లు అయితేనే 41ఏ నిబంధనలు వర్తిస్తా యన్నారు. ఆయనపై ఎటువంటి కేసు పెట్టలేదని తెలిపారు.



# తిరుమల సమాచారం

# 15నుండి తిరుమల ఆలయంలో సుప్రభాతసేవ పునరుద్ధరణ

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం 14వతేదీతో ముగియనుండటంతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున మేల్కొలిపే సుప్రభాతసేవ పునరుద్ధరణ జరగనుంది. ప్రతిరోజూ వేకువజామున 2.30 గంటలకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సుప్రభాతసేవతో ఆలయ అర్చకులు, పరిచా రకులు మేల్కొలుపుతారు. డిసెంబర్ 15నుండి జనవరి 14వరకు ప్రతి ఏటా పవిత్ర ధనుర్మాసం ఆరంభంతో నెలరోజుల పాటు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. జనవరి 15వతేదీ సోమవారం యథావిధిగా స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరిస్తారు.

# వెండి గంగాళం విరాళంగా అందించిన కదిరి భక్తుడు సోమశేఖర్‌రెడ్డి



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తమ కుటుంబం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులమని, తమ కులదైవమ్ శ్రీనివాసుడికి కొంతకాలంగా తమవంతుగా కానుకలు విరాళంగా అందిస్తున్నట్లు కదిరికి చెందిన దాత సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇది వరకు తాము కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ప్రతి సారి తమబరువుకు తగ్గట్లు ఉడతాభక్తితో విరాళాలు ఇస్తున్నామని, ప్రస్తుతం స్వామివారికి వెండి గంగాళం విరాళంగా ఇచ్చామన్నారు. ఇదీ తన మొక్కుబడి అన్నారు. 6.7కిలోల బరువు వెండితో తయారుచేయించిన గంగాళాన్ని గురువారం ఉదయం దాత సోమశేఖర్‌రెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డితో కలసి టిటిడి అధికారులకు అందజేశారు. ఈ గంగాళాన్ని స్వామివారి సేవలకు వినియోగించనున్నారు.

# సిఐడి విచారణకు తిరుపతికి వచ్చిన ఎన్ఆర్ఐ యశస్వి

**తిరుపతి.జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, అధికార పార్టీకి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన కేసులో ఎన్ఆర్ఐ బి.యశస్వి సిఐడి విచారణకు గురువారం తిరుపతికి వచ్చారు. ఇప్పటికే సిఐడి అధికారులు ఈ కేసులో 41ఎ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. గురువారం తిరుపతిలోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఆయనకు మద్దతుగా పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు వచ్చారు.

# తిరుపతిలో శ్రీవారి భక్తులకు అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు

## - నిర్మాణ పనుల దిశగా టిటిడి అడుగులు



**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి లక్షమందివరకు భక్తులు తరలివస్తున్నారు. వస్తున్న భక్తులకు వసతి సౌకర్యం మెరుగ్గా కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటోంది. ఆ దిశగా వసతి సముదాయాలు నిర్మించేందుకు వడివడిగా అడుగులేస్తోంది. శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఇక నూతన నిర్మాణాలు,భవనాల కట్టడాలు నిర్మించడం నిషేధం విధించిన నేపథ్యంలో తిరుపతిలో భక్తులకు అధునాతన సౌకర్యాలతో చక్కటి వసతి కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఆనుకునే ఉన్న టిటిడి ఉచితసత్రాలు గోవిందరాజస్వామి, కోదండరామస్వామి సత్రాల భవనాలను పూర్తిగా పడగొట్టి వాటి స్థానంలో సుమారు 400కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలను నిర్మించాలని ఆలోచన చేశారు. దీనిపై టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ కీలకంగా చర్చించి ఆమోదించారు. తిరుపతిలో ఈ సత్రాలు ఎప్పుడో 70సంవత్సరాల క్రిందట నిర్మించడంతో పాతవి కావడం, కొన్ని గదులు, ప్రాంతం బాగా దెబ్బతినడంతో ఆ స్థానంలో కొత్తవి నిర్మించేందుకు టిటిడి సుముఖత చూపింది. ఒకేచోట దాదాపు 8వేలమంది భక్తులకు వసతి కల్పించేందుకు వసతిసముదాయాలు నిర్మించడం నిజంగా భక్తులకు వసతి కొరత తీరుతుందని భావిస్తున్నారు. పాతసత్రాలను పడగొట్టే పనులు మొదలయ్యాయి. ఈ పనులను గురువారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు పరిశీలించారు. త్వరగా పాతభవనాలను పడగొట్టి కొత్తవసతి సముదాయాల నిర్మాణాలకు పనులు చేపట్టే దిశగా కార్యాచరణ మొదలైంది.

**-రెండు బ్లాక్‌లుగా అచ్యుతం,శ్రీపథం:** తిరుపతిలో టిటిడి నిర్మించనున్న అచ్యుతం,శ్రీపథం వసతి సముదాయాలను రెండు బ్లాక్‌లుగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 7.04లక్షల చదరపు అడుగుల స్థలంలో 8 అంతస్థులతో నిర్మాణం చేపట్టనున్న వసతిసముదాయాల్లో మొదటి బ్లాక్‌లో రిసెప్షన్ కౌంటర్లు, ఎస్ఎస్‌డి టోకెన్ల కౌంటర్లు, రెండు రెస్టారెంట్లు, అన్నప్రసాదం ,యాత్రికులకు డార్మిటరీలు, సూట్‌గదులు, 540గదులు వరకు ఉండనున్నాయి. రెండవ బ్లాక్‌లోనూ ఇదే తరహాలో నిర్మాణం కానుంది. దాదాపు 8,200మంది భక్తులు వసతి పొందేలా ఈ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ పనులు మొదలైతే మూడేళ్ళలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి యోచన.

# స్వచ్ఛసర్వేక్షణ్‌లో రాష్ట్ర జిఎంసికి జాతీయ స్థాయిలో ర్యాంకులు

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 11,ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిఎంసి కి ఫాస్ట్ మూవింగ్ సిటిల్లో జాతీయస్థాయిలో 2,స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 17వ ర్యాంకును జిఎంసీ కైవశం చేసుకుంది.స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్‌లను సాధించిందని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఫాస్ట్ మూవింగ్ (వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వచ్ఛ నగరాల్లో) సిటిల్లో జాతీయ స్థాయిలో 5స్టార్ రేటింగ్స్‌తో 2వ ర్యాంక్,స్వచ్ఛ సర్వేక్షణ్ 2023తో 17వ ర్యాంక్ సాధించడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ సాధించామని తెలిపారు. గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డుల ఫంక్షన్‌లో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరీ చేతుల మీదుగా అవార్డులను నగర మేయర్, కమీషనర్లు అందుకున్నారు.ఈ సందర్భంగా మేయర్, కమిషనర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను 2016నుంచి జాతీయ,రాష్ట్రస్థాయిలో ర్యాంకులు కేటాయిస్తుందని, గతంలో ఎన్నడూలేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థ 2023 ఏడాదికి ఫాస్ట్ మూవింగ్ సిటిల్లో లక్ష జనాభా పైన నగరాల్లో జాతీయ స్థాయిలో 5స్టార్ రేటింగ్స్‌తో 2వ ర్యాంక్,స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో 17వ ర్యాంక్‌ను ప్రజారోగ్య కార్మికులు,అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి,సహకారంతోనే సాధించడం జరిగిందన్నారు.గత ఏడాది జాతీయస్థాయిలో 108వ ర్యాంక్ సాధించామని పేర్కొన్నారు. నగరంలో పారిశుధ్య విభాగంలో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నగరంలో ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌ల ఏర్పాటు, సచివాలయం వారీగా క్లస్టర్ల ఏర్పాటు చేశామన్నారు. హోం కంపోస్టు, వ్యర్థాల తడి పొడి విభజనపై ప్రజలకు అవగాహన,ప్రోత్సాహక కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపడు తున్నామని తెలిపారు.

ఇంటింటికి తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు వేరుగా సేకరించడానికి 3రకాల డస్ట్‌బిన్లను పంపిణీ చేశామని,

త్వరలో ఇంటింటి చెత్త సేకరణకు 220ఈ ఆటోలు కూడా అందు బాటులోనికి వచ్చాయని తెలిపారు.

వార్త


పొరపాట్లకు పరిష్కారం వాటిని మరిచిపోవడమే.

- సైరన్

# కాలుష్య కోరల్లో నగరాలు


ఊదురుగొట్టడం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టడం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు తీసుకువస్తూ ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్య కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్య కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తీసుకువచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా ఊహించని రీతిలో విస్తరించిపోతున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగానికిపైగా నగరాల్లో నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల్లో మరింత పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు,మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అవి ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28కోట్లు ఉండగా, ఇప్పుడది 45 కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణనవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్ యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేక పోతున్నాయి.భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఢిల్లీ,చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఒక ప్రైవేట్ సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణ గాలి నాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పు, చెత్త నిర్వహణ ప్రాతిపదికపై ఈ సర్వే చేశారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపు తున్నవి. ముఖ్యంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరులకు ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందని హెచ్చ రించింది. చెన్నై, కోల్‌కతా, ముంబయిల్లో వాహన కాలు ష్యం తీవ్రంగాఉంది. తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో చేరినట్లు ఆ సర్వేలో బయటపడింది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణ రంగంవల్ల పీల్చేగాలిలో అధిక శాతం దుమ్ము ధూళి చేరుతుండడం వల్ల ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగామారింది. హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యంతోపాటు నీటి కాలుష్యం కూడా తోడుకావడం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగర శివార్లలోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూ అదుపు లేకుండాపోతున్నది. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతమంతా కాలుష్య కాసారంలో కొట్టుకమిట్టాడుతున్నది. కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత జటిలం అవుతున్నది. కాలుష్య కాసారాలుగా మారిన చిన్ననీటి వనరుల్లో చేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందుజలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవజీవనం కూడా ప్రశ్నార్థకం గా మారుతున్నది.హైదరాబాద్‌లోనేకాదు అటు విజయ వాడ, విశాఖపట్నం, గుంటూరు, తదితర ఆంధ్ర ప్రదేశ్ లోని పట్టణాల్లోని పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకు లను వాయు, నీటికాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్న మైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచు కొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో 39 నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు ప్రక్రియల్లో అర్థవం తంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథం లో పయనించడం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజాగా వెల్లడించిన అభిప్రాయాలను పాలకులు అర్థం చేసుకోవాల్సిన తరుణమిది.

పనిచేసే తత్త్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.



హెన్రీఫోర్డ్

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరుక్కురళ్

## ప్రజావాక్కు



### ఎన్నికల కోసమే

కాశ్మీర్‌లో పౌరుల కాల్చివేతలు ఇంకాకొనసాగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో ఎన్నో ఘోర ఘటనలు జరిగాయి. వాటిని తలుచుకుంటే ఇప్పటికి హృదయం ద్రవించిపోతుంది. మహిళలపై అత్యాచారాలు, దాడులు, నేరాలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా జరుగుతున్నాయి అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఉత్తరప్రదేశ్. దేశ రాజధానిలో ఎమ్‌పిలకి మంత్రులకే రక్షణ లేదు. గతంలో ఎన్నడూలేనివిధంగా రూపాయి విలువపతనమయింది. అప్పులు పెరిగాయి. ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికంవంటి సమస్యలను పరిష్కరించ లేని నేతలవల్ల దేశానికి అపఖ్యాతికలుగుతోంది.కార్పొరేట్ శక్తులు దేశాన్ని శాసిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న దేశానికి వికసితభారత్ అని ఎలాఅంటున్నారు.వికసిత భారత్ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారు. మోడీ హ్యాట్రిక్ కొట్టాలనే కదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నైతిక విలువల పతనం

నేడుసమాజంలో నైతికవిలువలు చాలావరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు,ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లు ఉంటున్నారు.ఒక ఇంట్లో ఉండేవారు సెల్ ఫోన్లతో మాట్లాడుకోవాల్సిన పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరా మామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.వీరప్రసాద్, విశాఖపట్నం

### ప్రధానిని గౌరవించాలి

రాజకీయ కురువృద్ధుడు, శరత్‌పవార్ మాల్దీవ్స్ విషయంలో అత్యంత కీలకవ్యాఖ్యలుచేస్తూ భారత ప్రధాన మంత్రి మోడీపై ఇతర దేశాల వారు ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా దేశ ప్రజలు అంగీకరించరని, దేశ ప్రధానిని గౌరవిస్తామని చెప్పటంవారి అత్యంత హుందాతనం తెలుపుతుంది. దేశంలో రాజకీయ పరంగా మోడీని విమర్శించినా అది దేశ నాయకులకు పరిమితం. అంతేకానీ ఇతర దేశస్తులుప్రధానమంత్రిని విమర్శించడం దేశ వాసులు సహించరు.ఎంతో రాజకీయ అనుభవంఉన్న శరద్‌పవార్ నుండి ఇతర నాయకులు నేర్చుకోవలసినది చాలా ఉంది. ప్రతి పౌరుడు ప్రధానిని గౌరవించాలి.

- డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రత్యామ్నాయాలు వాడాలి

మనదేశంలో యేటా సుమారు 3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి.ప్లాస్టిక్ భూమిలోకలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అన్నదాతల ఆవేదన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18జిల్లాల్లో 9లక్షల ఎకరాల్లో ఈసారి రైతులు మిర్చి పంటను సాగు చేశారు. గత సంవత్సరంలో మిర్చి పంటకు మంచి ధర ఉండడంతో ఈ యేడాది అన్నదాతలు ఎక్కువ ఆసక్తి కనబరచి సాగు చేశారు. అయితే ఈ పంటకు గత కొంతకాలం నుంచి నల్లతామర, ఆకు ముడత, వేరు తెగుళ్ల ఉధృతి వల్ల పూత దెబ్బతిని కాయలు రాలిపోతున్నాయి. వీటి నివారణకు మార్కెట్లో దొరుకుతున్న మందులను వాడినా ఫలితం లేకుండా పోతోంది. వీటికి సంబంధించి నిర్దిష్ట పురుగు మందులు లేకపోవడంతో ఇతర పంటలకు వాడుతున్న వాటినే రైతులు వినియోగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీలు లాభాల కోసం నాసిరకం ఎరువులు, మందులు బాగా పనిచేస్తాయంటూ కర్షకులకు అంటగడుతున్నారు. కావునా నాణ్యమైన ఎరువులను అందించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వండి

తెలంగాణ రాష్ట్రంలో రెండో మల్టీజోన్‌లో జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 750 గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉండటం శోచనీయం. మార్చి నెలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నా ఈ పోస్టుల భర్తీ కీలకం. అదీగాక అనేక మంది ఉపాధ్యాయులు సర్వీస్ కాలంలో ఎలాంటి పదోన్నతి పొందకుండానే మార్చి నెల నుండి రిటైర్ అవ్వబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక విద్యాశాఖలోనే ఇలాంటి పరిస్థితి ఉంది. కొత్త ముఖ్యమంత్రి హెడ్‌మాస్టర్‌ల పదోన్నతులు ఇచ్చి విద్యావ్యవస్థను కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటర్నెట్ వైపరీత్యాలకు రాబోయే తరం బలి!

**టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరిం పులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్సహించాలి.**

తరిగొప్పుల విఎల్లెన్ మూర్తి

సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవి ప్రయోజకులు కావాలని కోరుకుంటారు. పిల్లలు బాగా చదవాలంటే పిల్లల ముందు భార్యాభర్తలు ఎప్పుడూ తగువులాడకోకూడదు. పక్కింటి, బంధువుల పిల్లలు చదివేస్తున్నారని పిల్లల్ని నిందించడం ముందుగా మానుకోవాలి. పిల్లల్ని కంట్రోల్ చేయలేకపోతున్నామనేది తల్లిదండ్రుల ఫిర్యాదు. నిజమే వాళ్ల సందేహాలు, సమస్యలూ, అవసరాలూ, అల్లర్లూ, ముద్దుముచ్చట్లూ ఒకటా రెండా. తీర్చేకొద్దీ ఇంకా పుట్టుకొస్తుంటాయి. ఆట వస్తువులతో ఆడుకునే వయసు దాటిన తర్వాత పిల్లలకు తమ చుట్టూ ఉన్న ఇతర వస్తువుల మీదకి దృష్టిపోతుంటుంది.పెద్దవాళ్లు వద్దన్న కొద్దీ ఆ వస్తువులను ఆపరేట్ చేయాలన్న ఆసక్తి పెరుగుతుంటుంది. ఇంట్లో ఉండే టీవీ, డివిడి ప్లేయర్లు, వాల్‌క్లాక్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఇంకా ఇతర ఖరీదైన వాటి మీదకి పిల్లల దృష్టి మరలుతుంటుంది. పెద్దవాళ్లకి తెలియకుండా ఆ వస్తువుల్ని కదలించి అటూ ఇటూ తిప్పి ఆపరేట్ చేసి ఆనందించాలనుకుంటారు. ఈ పరిస్థితుల్లో పిల్లల మీద కోప్పడి ప్రయోజనం లేదు. అలాచేస్తే పేరెంట్స్ ఇంట్లో లేనప్పుడు పిల్లలు ఆ పనే చేస్తారు. కాబట్టి వారి ఆసక్తిని గమనించి పనికిరాని, పాడైపోయి, పక్కన పడేసిన కొన్ని వస్తువుల్ని వారి ముందు ఉంచి ఆ భాగాలను సరిగా అమర్చే పనిని పిల్లలకు అప్పగించాలి. పిల్లల్ని స్కూళ్లో చేర్పించి బుక్స్ కొనిచ్చి, ఫీజులు కట్టేయడంతో పేరెంట్స్ పని అయిపోయినట్లు కాదు. పిల్లలు ఎలా చదువుతున్నారో కూడా తెలుసుకుంటూ ఉండాలి. రోజూ ఓ గంటసేపైనా పిల్లల్ని దగ్గర కూర్చోపెట్టుకుని చదివించడం అవసరం. చిన్నారుల చదువును తల్లి, పెద్ద పిల్లల చదువును తండ్రి ఎప్పుడూ పర్యవేక్షిస్తుండాలి.ఆటల వల్ల పిల్లల్లో పరిచయాలు పెరుగుతాయి. ప్రవర్తనలో సర్దుబాటుతత్వం అలవడుతుంది. జయాపజయాలు అలవడుతాయి. అప్పుడప్పుడూ పెద్దలు కూడా పిల్లలతో కలిసి ఆడటం వల్ల పిల్లలకు, పెద్దలు మరింత దగ్గరవుతారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న శక్తిని ఆటల ద్వారా చైతన్యవంతం చేస్తే వారు క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. పిల్లల చేతికి స్మార్ట్‌ఫోన్ ఇస్తే డ్రగ్స్ ఇచ్చినట్టే అంటున్నారు నిపుణులు. స్మార్ట్‌ఫోన్‌లు తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారింది. పిల్లలని మొబైల్ నుంచి దూరంగా ఉంచడానికి నానాయాతనలు పడుతున్నారు. పేరెంట్స్, శారీరక, మానసిక ఎదుగుదలకు మొబైల్‌ఫోన్లు అడ్డంకిగా మారుతున్నాయి. చాలా మంది పిల్లల్లో చాక్లెట్ వ్యసనం కంటే స్మార్ట్‌ఫోన్‌ల వ్యసనమే ఎక్కువగా ఉంది. ఇంటర్‌నెట్‌లోని అశ్లీల సాహిత్యం, అశ్లీల చిత్రాలు, వీడియోలను పరస్పరం స్మార్ట్‌ఫోన్ల ద్వారా షేర్ చేసుకోవడం ప్రైమరీ స్కూల్ పిల్లల్లో కూడా పెరుగుతోంది.ఈ విషయమై ఎంతో మంది ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్లల్లో ఆన్‌లైన్ ఉపద్రవాల గురించి సరైన అవగాహన కలిగించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంటున్నారు. ఇంటర్నెట్ సోషల్ మీడియాలు అందిస్తున్న సౌకర్యాలను పిల్లలు తమ విద్యాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలి.



అదే సమయంలో ఇంటర్నెట్‌లో గల పలు ఆకర్షణలు,వాటి వలన కలిగే దుష్పరిణామాల గురించి కూడా పిల్లలు అవగాహన కలిగి ఉండాలి. పెరుగుతోన్న టెక్నాలజీ ఆధారంగా చదువుకోవడానికి సరికొత్త పద్ధతిలో ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఇంటర్నెట్ సౌలభ్యం ఉందంటే కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రపంచాన్ని చూడ్డం, చుట్టేయడమే. పిల్లలు ఇంటర్నెట్‌లో సెర్చింగ్ బాగా ఇష్టపడతారు. దీన్నే అలుసుగా తీసుకుని, కౌమారదశలో ఉన్న పిల్లలు చెడు మార్గాల వైపు వెతుకులాట మొదలుపెడుతున్నారు. ఇంటర్నెట్‌లో విభిన్న సైట్స్‌ను చూడ్డంవల్ల ఒక్కోసారి వారికి తెలియకుండానే కొత్త కొత్త వెబ్‌సైట్స్ వచ్చేస్తుంటాయి. కొన్ని ప్రకటనల వల్ల పిల్లలు వారికి తెలియకుండానే రహస్యమైన ప్రపంచానికి ఆకర్షితులవుతున్నారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగితేలడం, ఆన్‌లైన్ పోర్నోగ్రఫీ వంటి ఇంటర్నెట్‌లో గల అభ్యంతరకర విషయాలు పిల్లల దృష్టి మళ్లించి వారిలో తమ పట్ల ఇతరుల పట్ల అవాంఛనీయ ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. తరగతి గదుల్లో పిల్లలు నడిపే సెక్స్టింగ్ వ్యవహారం టీచర్లకు పెద్ద తలనొప్పి అయిందని 'ది నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఉమెన్ టీచర్స్' అనే టీచింగ్ యూనియన్ అంటోంది. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు తమని కూడా వేధిస్తున్నారని కొందరు టీచర్లు ఫిర్యాదు చేస్తున్నారు కూడా. తాము చేసిన సగంపైగా ఫిర్యాదులపై ఇప్పటిదాకా ఎలాంటి స్పందన రాలేదని ఆ టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్లూవేల్ ఛాలెంజ్, పోకెమాన్ గో, పబ్జీ ఇవన్నీ పేరుకు ఆన్‌లైన్ గేమ్స్.కానీ మనుషుల ప్రాణాలు తీస్తున్న గేమ్స్ అని గ్రహించలేకపోతున్నారు. ఆటలో గెలవలేదని ఒత్తిడికి గురవుతున్నారు. అనుబంధాలను విస్మరిస్తున్నారు. హత్యలు కూడా జరుగుతున్నాయంటే ఆటలు ఏవిధంగా అడిక్ట్ చేస్తున్నాయో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల క్రీడల్లో 60 శాతం యువత నిత్యం గేమ్స్‌లలో మునిగిపోతున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన సంకేతమని నిపుణులు భావిస్తున్నారు. మనకు అవసరం లేని సైట్స్‌ను బ్లాక్ చేయడానికి మార్కెట్లోకి కొన్ని సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ సాఫ్ట్‌వేర్‌లు యాంటీ వైరస్‌లా పనిచేస్తాయి. అలాంటి సాఫ్ట్‌వేర్‌లను పోర్న్ సైట్స్‌ను బ్లాక్ చేసేందుకు ఉపయోగిస్తారు. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసారన్న విషయం తెలియకుండా చేస్తుంది ఈ సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ కేవలం సైట్‌ను బ్లాక్ చేయడమే కాదు, ఇంటర్నెట్‌లో ఏం చూశారు, ఏం చేశారు అన్న విషయాలన్నింటినీ సేవ్ చేసి పెడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఎవరెవరితో ఏమేం చాట్ చేశామో చూపిస్తుందట. ఎంతసేపు కంప్యూటర్‌ను ఉపయోగించామనే విషయాలను కనిపెట్టడమే కాకుండా వాటన్నింటిని సేవ్ చేస్తుంది. టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరింపులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్సహించాలి. ♦

# భారత్ -మాల్దీవుల వివాదానికి కారణాలు..

జాజుల దినేష్

మాల్దీవుల్లోని 'మాల్' అనే పదం మలయాళ పదం 'మాల' నుంచి వచ్చింది. మాల్దీవులలో 'మాల్' అంటే దండ.దీవ్ అంటే ద్వీపం.1965లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఇక్కడ మొదట్లో రాచరికం ఉంది. అయితే 1968 నవంబర్‌లో రిపబ్లిక్‌గా మారింది. మాల్దీవులు భారతదేశానికి నైరుతిలో ఉంది.కొచ్చి నగరం మాల్దీవులకు దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం. మాల్దీవులు మాల్దీవుల వైశాల్యం 300 చదరపు కిలోమీటర్లు. అంటే పరిమాణంలో ఢిల్లీకంటే దాదాపు ఐదు రెట్లు చిన్నది. మాల్దీవుల జనాభా దాదాపు ఐదు లక్షలు. మాల్దీవులలో దివేహి, ఇంగ్లీష్ మాట్లాడుతారు. ఈ దేశ ఆర్థికవ్యవస్థ టూరిజంపై ఆధారపడి ఉంది. ఇక్కడి దీవుల ఆర్థికవ్యవస్థ కూడా పర్యాటకంపై ఆధారపడి ఉంటుంది. జనవరి 5న ప్రధాని నరేంద్ర మోడీ ఒక అందమైన బీచ్‌లో తన చిత్రంతోపాటు 'తమలోని సాహిసికుడిని ఆలింగనం చేసుకోవాలనుకునే వారికి, లక్షద్వీప్ మీ జాబితాలో ఉండాలి' అనే క్యాప్షన్‌తో కూడిన పోస్ట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షద్వీప్‌లోని మంత్రముగ్ధులను చేసే బీచ్‌ను ప్రదర్శించే అందమైన పోస్ట్ ఇంటర్నెట్‌ను తుఫానుకు గురిచేసింది. అనుకొని విధంగా, సాధారణం పోస్ట్ మాల్దీవులు, భారతదేశం మధ్య వివాదాన్ని రేకెత్తించింది. వివాదానికి కారణం మాల్దీవుల్లోని యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందినముగ్గురు డిప్యూటీ మంత్రుల ప్రతికూల వ్యాఖ్యల వెనుక ఉంది. అంటే మల్షా షరీఫ్, మహ్జూమ్ మజిద్, మర్యమ్ షునా ప్రధాన మంత్రి ఇటీవల లక్షద్వీప్ దీవులు, భారతదేశ పర్యటన గురించి మర్యమ్ షియునా ట్విట్టర్ వేదికగా ఫ్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ ద్వారా భారతదేశానికి ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలను లింక్ చేశారు. అదనంగా ఆమె సహచరులు ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని లక్షద్వీప్ పర్యటన వాస్తవానికి పర్యాటకాన్ని సవాలు చేసే ఉద్దేశ్యంతో ఉందని అన్నారు. భారత ప్రధాని పోస్ట్ షోషల్ మీడియాలో విపరీతమైన ప్రజాదరణ పొందిన తరువాత, భారతీయ క్రీడాకారులు, వ్యాపార వ్యవస్థాపకులు, ప్రముఖ ప్రముఖులు భారతీయ దీవుల అందం గురించి, వారు అక్కడ ప్రయాణించడానికి ఎలా ఆసక్తిగా ఉన్నారనే దాని గురించి వ్యక్తం చేశారు. ఇంకా భారతదేశం మాల్దీవుల మధ్య వివాదం, ప్రధానమంత్రి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ జనాదరణ



కారణంగా చాలా మంది భారతీయులు మాల్దీవులకు వెళ్లాలి అనుకున్నవారు, వాస్తవానికి ఆ దేశానికి తమ హాలిడే బుకింగ్‌లను రద్దు చేసుకున్నారు. మిస్ కాకుండా ప్రజలు తమ రద్దు స్క్రీన్‌షాట్‌లను కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూభారత్‌కు, ప్రధానికి మద్దతుగా నిలుస్తున్నారు. దేశంలోని ప్రసిద్ధ ట్రావెల్ సర్వీస్ పోర్టల్ బ్లూ స్టార్ ఎయిర్ ట్రావెల్ సర్వీసెస్ డైరెక్టర్ మాధవ ఓజా మాట్లాడుతూ మాల్దీవుల పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది. వారికి భారతదేశం పట్ల దేశభక్తి ఉందన్నారు. భారతదేశం నుండి 8 విమానాల ద్వారా ప్రతిరోజు సుమారు 1,200-1,300 మంది మాల్దీవులకు వెళుతున్నారని మాధవ్ ఓజా చెప్పారు. తాజా వివాదం తర్వాత దృష్టాంత్యాన్ని పరిశీలిస్తే దాదాపు 20 నుంచి 30శాతం మంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నారు. దేశంలోని రెండవ అతిపెద్ద ట్రావెల్ బుకింగ్ యాప్ ఈజ్ మైట్రిప్ మాల్దీవులకు ట్రావెల్ బుకింగ్‌లను తీసుకోవడం ఆపివేసింది. పోర్టల్ సహ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ మేము మా దేశంతో పాటు మా ప్రధాన మంత్రికి కూడా అండగా ఉంటామని తెలిపారు. ఇకపై మాల్దీవుల కోసం ఎటువంటి బుకింగ్ ప్రారంభించబోమన్నారు. మాల్దీవులు-భారత్ మధ్య వివాదాస్పద వాతావరణ నెలకొన్న వేళ చైనా తన దుష్టబుద్ధిని బయటపెట్టింది.మాల్దీవుల అంశంలో భారత్‌పై మరోసారి విమర్శలు గుప్పించింది. ఆసియా దేశాల మధ్య దౌత్యసంబంధాల్లో భారత్ మరింత ఓపెన్‌మైండెడ్ (విశాల దృక్పథంతో) ఆలోచించాలని విమర్శలు చేసింది.డ్రాగన్ కన్ను ఎప్పుడు భారత్ మీదనే. అటు పాకిస్థాన్‌నీ ఎగేసి కయ్యానికి కాలు దువ్వుతుంది. సందు దొరికితే ఎట్లా భారత విషయంలో దురదామా అని చూస్తుంది. ఇప్పుడు మల్దీవుల విషయంలో మరోసారి చైనా వక్రబుద్ధి కనబరించింది.మాల్దీవుల్లో గత సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి భారత్ మాల్దీవుల మధ్యసంబంధాలు దెబ్బతిన్నాయి. ఈయనకు ముందు వరకు మాల్దీవులు భారత్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకున్నాయి.కానీ మయిజ్జు అధికారంలోకి వచ్చాక మాల్దీవులకు చైనాతో సాన్నిహిత్యం ఎక్కువైంది. ఆ దేశంలో చైనా పెట్టుబడులు పెట్టి తనప్రభావాన్ని విస్తరిస్తోంది.అధ్యక్షునిగా పదవి చేపట్టిన వెంటనే ఆయన మొదట చైనాకే పర్యటించారు.భారతీయులలో తమ దేశం పట్ల ప్రేమ, మాల్దీవులపై ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. అయితే దేశభక్తితోపాటు ప్రధానమంత్రి పట్ల ఉన్న గౌరవం కారణంగా ప్రజలు భుజం, భుజం కలిపి నిలబడి ఉన్నారు. ♦

# యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద



పరిమి శ్యామల రాధాకృష్ణ

నేటి యువతకు ఆయన విజ్ఞత, ఇతరుల కాష్టనిష్టారములను గ్రహించే శక్తి. ఆయన జగత్తును వీక్షించిన రీతి ఎంతో ఉపయుక్తములు! అందుకే జాతీయ యువత దినోత్సవంగా జనవరి12వ తేదీ ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జరుపుకోవడం ఆనవాయితీ. అతడొక తత్వవేత్త, గొప్ప వక్త, ఉగ్రమైన దేశభక్తికలవాడు. ఎన్నో 'యిజములు' పుట్టుకొస్తున్న నేడు యువతలో ఆ దేశభక్తిని రగిల్చి, తమ జీవిత పర్యంతము సమాజ సేవకే ఉపయోగించమంటూ తన శిష్యులను ఉత్సాహపరిచారు. ఈ వివేకి,జ్ఞాని భగవంతుణ్ణి కనుగొనే నవ్యనూతన మార్గాన్ని ఆకలి, పేదరికంతో అలమటిస్తున్న దళితుల, అణచివేయబడ్డ వారికి సేవచేయడం ద్వారా మాధవసేవగా దైవాన్ని సాక్షాత్కరింపచేసుకున్న జ్ఞాని. అతిపిన్న వయస్సునుండే మతం, ఆధ్యాత్మికతల పట్ల మొగ్గుచూపించేవారు. బ్రిటిష్ ఇండియా సమయంలో భారతదేశ విస్తృత పర్యటనంతో మానవాళి జీవన స్థితిగతులను మొట్టమొదట సమాచారాలను గ్రహించి,అట్టి పరిస్థితికి చింతించి యుఎస్ చేరుకొని మనమంతా విని, చూచినంతగా ముచ్చటపడిన ఆ సర్వమత సమావేశంలో అమెరికా సోదర సోదరీమణులారా అన్నసంబోధన వారి చెవుల్లో దివ్యసంబోధన కాగా లేచినిలబడి, మూడు నిమిషాల పర్యంతముపైగా ఆగని కరతాళ ధ్వనులతో మార్మోగించి ఆ అమూల్య ఆదివ్యముహూర్తాన మన హిందుత్వాన్ని అమెరికాలో ప్రభావితంగా పరిచయం చేసిన ఆ యువత స్ఫురద్రూపిని ఆనాటి అమెరికా పత్రికలు 'దివ్య హక్కుగల వక్త. నిస్సంశయంగా పార్లమెంటులో అతి ఉత్కృష్టమైన వ్యక్తి' అని వర్ణించి శ్లాఘించారంటే నేడే కాదు, తరతరాల యువకిశోరుల శరీర వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయనేనే అతిశయోక్తి కాదు సుమా! ప్రతి మనిషిలో ఏదో ఒక శక్తి, కళ దాగివుంటుంది. నేటి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం నేడు అంతరిక్ష యానం, చంద్రమండలంలో పాదములు మోపడం లాంటి అపురూపమైనవి మేధో మథనంతో మనిషి విశ్వంలో నిగూఢమైన వానిని ఛేదిస్తుండగా నేటి యువత తమలోని శక్తిని గ్రహించి తమ యువత వనరులను అనౌచిత దారులవెంటపోక ఒక బెంగాలు వాని నరేంద్రనాథ్ దత్తా శారీరక వ్యాయామాలు, స్పోర్ట్స్ ఆటల్లో ఇండియన్ క్లాసికల్‌లో కూడా తర్ఫీదు పొంది శరీర ధార్ఢ్యతను సంతరించుకున్న యువ కిశోరుడు. 'లెమ్ము లేలెమ్ము, ఉత్సాహం పుంజుకో! సోమరితనం నుండి మేల్కొనుము! నీ లక్ష్యం చేరేవరకూ నెరవేరేవరకూ ఆగకు. ఆగొద్దు.ఈ చిరస్మరణీయ చిరుపదసముదాయంతో సందేశంజగత్తులోని నిద్రమత్తులాంటి సోమరితనాన్ని పోగొట్టే హెచ్చరిక. సర్వమత సమ్మేళంలో యువశక్తిలా ఎదిగి, భారతీయ సంస్కృతి అనే జెండాను విదేశంలో ఎగురవేసి దేశభక్తికి చిరునామా వంటి వివేకానందుల జీవిత పర్యంత సంఘటనలన్నీ యువత ప్రేరణకు మూలమంటే అతిశయోక్తికానేరదు.నరేంద్రుని ఐస్పాన్‌శక్తి బహుపెద్ది. అంటే చదవడంలో గొప్పస్పీడ్ కలవాడు.అతని అద్భుత జాపకశక్తికి జోహారులు. 40 శాతం యువతలో మన భారత మాతబిడ్డల్లో కొందరిలోనైనా ఈ శక్తి లేకపోదు.తల్లిదండ్రులు ఇంట, బడిలో ఉపాధ్యాయులు చిన్నతనంలోనే గుర్తించి సానపెట్టగలిగితే నరేంద్రుని చిన్న తమ్ముళ్లు కాలేరా? ఒకసారి వివేకానందులు సర్ జాన్‌లుబ్‌బుక్ రచించిన కొన్ని గ్రంథాలను గ్రంథాలయాధికారి నుండి వేడుకొని, ఇంటికి తీసుకెళ్లి, మరునాడే తిరిగి ఇచ్చిన అతన్ని లైబ్రేరియన్ ఆ పుస్తకంలోని కొన్నింటిని సంగ్రహముగా చెప్పగలిగిన అతడు ఆ పుస్తకాలను ఒక్కరోజులో చదవగలిగాడన్న నిజాన్ని గ్రహించి అతని సత్యసంధతకు పఠనావేగానికి, శ్రుతిధారకు ముగ్ధుడయ్యారట. నేటి తరానికి ఇది చాలా అవశ్యకం. అంతటి పఠనావేగం మాటటుంచి పుస్తక పఠనాసక్తికి ఇంచుమించు డిజిటల్ సాంకేతికత పిల్లల్లో స్వస్తి చెబుతున్నది. గ్రంథాలయానికి దారి మరిచి మొబైల్ హస్తభూషణమవుతున్న యువత గ్రంథాల నుండి నేర్చుకోవలసింది ఎంతో ఉందని అది తమ వ్యక్తిత్వానికి సుభూషణమని, అలనాడు వివేకానంద లుబ్‌బుక్ రచనలు చదవడంలో అంతరార్థం ఉంది. జ్ఞానం, సారం, సాహిత్యాభిలాష, 'సమస్త నేస్తం పుస్తకం' పుస్తకాన్ని మించిన నిజస్నేహితులుండరు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో' అన్న కందుకూరి విరేశలింగం మాటలు చెవికెక్కాలి. పదజాలం, కమ్యూనికేటివ్ స్కిల్స్‌కి పుస్తకపఠనం దోహదముకాదా? కేవలం పాశ్చాత్యులకే వర్తించే ఈసొటరిజం తన సొంతం చేసుకున్నారు వివేకానంద. మానవాళికి సేవఅంటే స్వార్థరహితంగా ఉండాలని ఆయనభావన. మనదేశం అవిద్యావంతులతో ఉండడమే కాకుండా వాస్తవానికి భారతదేశం విశ్వానికే గురువని గ్రహించేలా చేశారు.యువత ఇనుపకండరాలు.ఉక్కునరాలు కావాలి.ప్రోత్సహిస్తే ప్రేరేపితులు కాగల యువత మనవారు అన్నారు. తన దేశానికి సేవ చేయాలన్నా తపన, ఆత్మాభిమానం, ఆత్మ విశ్వాసంలోని శక్తి, వ్యక్తి స్వీయ శ్రమ,సమర్థత, కౌశల్యాలను పోషించేత్యాగనిరతి, శీల నిర్మాణానికి అవశ్యకం.మరి నేటి అల్లకల్లోల సమాజ ప్రతికూల లక్షాలు సంఘ విద్రోహక చర్యలకు పాల్పడి తమ యువత వనరులు దేశ అభ్యుదయానికి కాక, అధోగతికి మరలకుండా ఆత్మపరిణతికి అనుకూల ప్రవృత్తులు, మంచి ఆలోచనా విధానం, సరైన అవగాహనాశక్తి అన్నింటిని మించి ప్రకృతితో సమానమైన సహజత్వం గల జీవన సరళి కావాలి.యువత తమ జీవితానికి ఒక అర్థం, పరమార్థం పుణికిపుచ్చుకునే వ్యక్తిత్వం పెంచుకుని భావితరాలకు మార్గదర్శకాలు కావాలని, అట్టినూరుగురు యువతను నాకందిస్తే దేశ తలరాతను మార్చివేయగలనంటూ ఆశించి 'టన్నుల కొద్దీ మాట్లాడాలి' అని అనుకోకండి సాహసించి మంచి కార్యము తలపెట్టండి అని ఆయన స్నేహసాంగత్యమును చవిచూచిన సోదరి నివేదిత.'మేము నిష్క్రమించిన తరువాత ఆయన సందేశం,మహత్కార్యము కాలగర్భంలో కలసిపోనీక, పాశ్చాత్య దేశాల వైఖరినే ఆమూలాగ్రంగా మార్చివేసిన ఆయన సంస్కృతిని భారత యువకులు 'మందలో ఒకరిగా కాక, వందలో ఒకరిగా ఆయనలా ఉండడానికి యత్నించు అన్నారు నివేదిత. స్వామివివేకానంద మరోమారు పశ్చిమదేశాల పర్యటన 1900లో ముగించి4 జులై 1902న ఆయన నిర్యానదినం బేలూర్ మఠంలో తనగదిని చేరి, తనను ఇక ఇబ్బంది పెట్టవద్దని కోరుతూ ధ్యానంచేస్తూ పరమపదించడం విషాదం. ♦



నేడు స్వామి వివేకానంద జయంతి

# అయోధ్య రామునికి అరుదైన కానుకలు

## 2100 కిలోల గంట, 1100 కిలోల దివ్వె, 108 అడుగుల అగర్‌బత్తిల రాక

**అయోధ్య, జనవరి 11:** ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ట కార్యక్రమాల తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ బాలరామునికి కానుకలు వెల్లువలా వస్తున్నాయి. భారతదేశంలోనే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రవాసభారతీయులు కానుకలు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 2100 కిలోల బరువున్న గంటను పంపించారు. అత్యంత పెద్దదయిన జ్యోతిని కూడా పంపించారు. ఈ జ్యోతి దివ్వె బరువు 1100 కిలోలుగా చెపుతున్నారు. అలాగే బంగారపు పాదరక్షలు, పది అడుగుల ఎత్తున్న తాళం, తాళం చెవులు, ఒక భారీ గడియారం కూడా వచ్చాయి. ఎనిమిది దేశాలనుంచి ఈ ప్రత్యేక బహుమానాలు రామ్ మందిరానికి వచ్చాయి. 22వ తేదీ దేవాలయంలో శ్రీరాముని విగ్రహప్రతిష్ట జనరంజకంగా జరుగుతున్నందున దేశ విదేశాల నుంచి ఏడువేలమందికిపైగా అతిథులు కూడా వస్తున్నారు. వీరందరికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా వసతిఏర్పాట్లు పూర్తిచేసారు. ప్రారంభోత్సవం రోజునసే వీటిని వినియోగించాలని కళాకారులు కోరుతున్నారు. మూడువేలకుపైగా బహుమతులు రామునికోసం సీతాదేవి జన్మస్థలం నేపాల్‌లోని జనక్‌పూర్‌నుంచి వచ్చాయి. వెండి పాదరక్షలు, ఆభరణాలు, దుస్తులు వీటిలో ఉన్నాయి. సుమారు 30 వాహనాల్లో జనక్‌పూర్ ధామ్ రామజానకి దేవాలయంనుంచి నేరుగా అయోధ్యకు వచ్చి చేరాయి. అలాగే అయోధ్యకు ఇటీవలే శ్రీలంక బృందం కూడా వచ్చింది. అశోక్‌వాటికనుంచి ప్రత్యేక బహుమతిని తెచ్చింది. రావణలంకలో సీతాదేవిని దాచిన అశోకవాటిక శిల్పాన్ని తీసుకునివచ్చారు. దేవాలయం మొదటిదశ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ప్రధానిమోడీ ఈనెల 22వ తేదీ సంప్రోక్షణ కార్యక్రమంలోకూడా పాల్గొంటారు. ప్రారంభోత్సవ వేడుకతోపాటు దేవాలయ అధికారులు లెక్కలేనని బహుమతులు కూడా అందుకున్నారు. 108 అడుగుల పొడవున్న అగరొత్తిని కూడా తీసుకున్నారు. సుమారు 3610 కిలోల బరువు ఉంటుందని, 3.5 అడుగుల



వెడల్పుతో ఉంటుందని చెపుతున్నారు. గుజరాత్‌లోని వడోదరలో అగరుఒలబాపు చేయించారని, ఈ అగర్‌బత్తిస్టిక్‌ను రూపొందించారు. వాతావరణ కాలుష్య రహితంగా ఈ అగర్‌బత్తి ఉంటుందని, నెలన్నర రోజులపాటు పనిచేస్తుందని తయారీదారులు విహా భర్వాడ్ తెలిపారు. 376 కిలోల గమ్‌రెసిజ్, 376 కిలోల కొబ్బరి చిప్పలు, 190 కిలోల నెయ్యి, 1470 కిలోల ఆవుపేడ, 4209 కిలోల వన మూలికలు ఇందుకోసం వినియోగించినట్లు తేలింది. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్‌లో సగానికి ఎత్తులో ఈ అగర్‌బత్తి ఉంటుందని తెలిపారు. భర్వాడ్ మరో 25 మంది భక్తులు వడోదరనుంచి ఈ భారీ అగర్‌బత్తి స్టిక్‌ను తీసుకుని ఒకటవ తేదీ బయలుదేరి 18వ తేదీకి అయోధ్యకు చేరేవిధంగా ప్రణాళిక వేసారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ 44 అడుగుల ధ్వజస్తంభాన్ని అయోధ్యకు తరలించారు. గుజరాత్ లోని దాహోద్‌లోనిరామజ్ ఆధ్వర్యంలో తయారుచేసిన నగారా(అతిపెద్ద డ్రమ్)ను పంపించారు. 56 అంగుళాల కాల నగారు బంగారుపూతతో తయారయింది. అలీగఢ్‌కు చెందిన సత్యప్రకాశ్‌శర్మ 400 కిలోల బరువు, పది అడుగుల ఎత్తు, 4.6 అడుగుల వెడల్పు 9.5 అంగుళాల మందంతోకలిగిన తాళాన్ని తయారుచేసారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద తాళంగా రికార్డు సాధించింది. దేవాలయంలో ఈ తాళం వినియోగించేందుకు వీలుగారూపొందించామన్నారు. అలాగే 2100 కిలోల గంట అష్టధాతుతో రూపొందించింది కూడా తెచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఈటావడ్ జాలేసార్‌నుంచి తీసుకు వచ్చారు. ఎనిమిది దేశాల్లో కాలమానం తెలిపే విధంగా సరికొత్త గడియారాన్ని 52 ఏళ్ల అనిల్‌కుమార్‌సాహు రూపొందించి బహూకరించారని ట్రస్టు నిర్వాహకులు చెప్పారు. ఈ గడియారంలో భారత్, టోక్యో, మాస్కో, దుబాయి, బీజింగ్; సింగపూర్; మెక్సికోసిటీ, వాషింగ్టన్‌డిసి, న్యూయార్క్ నగరాల కాలమానం కూడా తెలుస్తుంది. అలిగాన్‌ఘర్‌వాసి విష్ణుమనోహర్ ఏడువేల కిలోల రామ్ హల్వాను రూపొందిస్తాని ప్రకటించారు. అయోధ్యలోని శ్రీసత్య జన్మస్థానసేవా సంస్థాన్ 200 కిలోల లడ్డును యజ్ఞంకోసం తయారుచేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని టిటిడి కూడా లక్ష లడ్డులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లోని సూరత్ నగరంలో ప్రత్యేక చీరను బహూకరించారు. శ్రీరాముని చిత్రంతోపాటు అయోధ్య మందిరాన్నికూడా ఈచీరపై ముద్రించారు. శ్రీరామ పట్టాభిషేక సీతాదేవికోసం రూపొందించామని, మాజానకిదేవి ఈ మొదటిచీరను ధరించేస్తారని నిర్వాహకులు చెప్పారు. అలాగే ఐదువేల అమెరికా వజ్రాలతోను రెండు కిలోల వెండితోను తయారుచేసిన నెక్లెస్ కంఠాభరణాన్ని బహూకరించారు. 35రోజుల్లో ఈ కంఠాభరణం పూర్తిచేసారు. బంగారుపూతపూసిన పాదరక్షలు తయారుచేసిన శ్రీరామ్ కరోసుపడుబ వల్లా శ్రీనివాసశాస్త్రి హైదరాబాద్‌నుంచి అయోధ్యకు సుమారు 8వేల కిలోమీటర్లు పాదయాత్రచేసి చేరుకోవాలని నిర్ణయించారు. వడోదర వాసి అరవింద్‌భాయ్ మంగళ్‌భాయ్‌పటేల్ 1100 కిలోల బరువున్న దివ్వెను తయారుచేసారు. 9.25 అడుగుల ఎత్తు, ఎనిమిది అడుగుల వెడల్పుతో ఈదివ్వె రూపొందించారు. మొత్తం 851 కిలోల నెయ్యితో ఈ దివ్వెలో దీపం వెలిగించే అవకాశం ఉంది.పంచధాతులోహంతో రూపొందించినట్లు పటేల్ తెలిపారు. ఇదిలా ఉంటే 22వ తేదీ కార్యక్రమాలనుప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు.



# స్వచ్ఛసర్వేక్షణ్‌లో మహారాష్ట్ర టాప్

## నగరాల్లో ఇండోర్, సూరత్‌లే బెస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 11:** స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఈ ఏడాది భారత్‌లో రెండునగరాలు మాత్రమే ఎంపికయ్యాయి. ఉత్తమ పనితీరు చూపించిన రాష్ట్రాల్లో గుజరాత్‌లోని సూరత్; మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలుఎంపికయ్యాయి. టాప్ ర్యాంకులో మహారాష్ట్ర నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లు నిలిచాయి. పారిశుధ్య నిర్వహణలో అత్యుత్తమంగా నిలిచిన నగరాల్లో గుజరాత్‌లోని సూరత్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలతోపాటు నవీముంబయి కూడా మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం సాలీనా ఇస్తున్న ఈ అవార్డుల్లో ఈసారి నగరాలు పోటీ పడ్డాయనే చెప్పవచ్చు. స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు 2023 కింద రాష్ట్రాలవారీగా మహారాష్ట్ర అగ్ర స్థానంలో నిలిచింది. వరుసగా ఏడోసారి ఇండోర్‌నగరం అత్యంత స్వచ్ఛనగరంగా నిలిచింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఈ అవార్డులను పంపిణీచేసారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి మరికొందరు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామ మందిర ప్రారంభానికి రానున్న అద్వానీ: విహెచ్‌పి



**న్యూఢిల్లీ, జనవరి 11:** అయోధ్య రామమందిర ప్రారంభ వేడుకకు బిజెపి కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ హాజరవుతారని విహెచ్‌పి నేత అలోక్ కుమార్ వెల్లడించారు.అయోధ్య రామమందిర ఉద్యమానికి ఊపిరులూది ఉప్పెనలా మార్చిన ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలు రామ మందిర కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ గతంలో వార్తలువచ్చాయి. “అద్వానీ, జోషీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారిద్దరినీ రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావద్దని విజ్ఞప్తి చేశాం. మా వినతిని వారిద్దరూ అంగీకరించార్ను అని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ డిసెంబర్ 18న మీడియాకు వెల్లడించగా.. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో డిసెంబర్ 20న ఆలోచ్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అయోధ్య రామమందిరలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ప్రస్తుతం ఎల్‌కే అద్వానీకి 96 ఏళ్లు కాగా, జోషికి89 సంవత్సరాలు.

# విమానం తలుపు తీసుకుని కిందకి దూకిన వ్యక్తి

## షాక్‌కు గురైన సిబ్బంది, ప్రయాణికులు!

**టొరంటో, జనవరి 11:** గత కొన్ని నెలలుగా విమానాల్లో జరుగుతున్న ఘటనలు చిత్రవిచిత్రంగా ఉంటున్నాయి. విమానంలోని సిబ్బంది, ప్రయాణికులు ప్రవరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. ఇక మద్యం మత్తులో ప్రయాణికులు దాడులు చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, వింతవింత ఘటనలకుదిగడం, విమాన సిబ్బందిపై దాడులకు దిగడం సంచలనంగా మారుతోంది. ఇక మరికొన్ని ఘటనల్లో ఎయిర్‌లైన్స్ సంస్థల తప్పులు, పొరపాట్లు బయటకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఎందుకంటే విమానంలో నుంచి ఓ వ్యక్తి తలుపు తీసుకుని బయటికి దూకేశాడు. కెనడాలోని టొరంటో విమానాశ్రయంలో ఈ నెల 8వ తేదీన ఈ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్ కెనడాకు చెందిన బోయింగ్ 747 విమానం టొరంటో ఎయిర్‌పోర్ట్‌నుంచి దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. రన్‌వేపై ఉన్న విమానంలో ఓ ప్రయాణికుడు ఒక్కసారిగా క్యాబిన్ తలుపు తెరిచాడు. అది గమనించేలోపే అందులో నుంచి కిందకు దూకేశాడు. ఈ ఆకస్మిక ఘటనతో ఆ విమానంలోఉన్న ప్రయాణికులు, విమాన సిబ్బంది ఒక్కసారిగా షాక్‌అయ్యారు. అయితే విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ఈఘటన జరగడంతో ఆ విమానంలోని ప్రయాణికులతో పాటు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. 20 అడుగుల ఎత్తు నుంచి ఆ ప్రయాణికుడు దూకడంతో తీవ్రంగా గాయపడినట్లు ఎయిర్ కెనడా అధికారులు తమ వెబ్‌సైట్‌లో తెలిపారు. అయితే ఆ వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు పేర్కొంది. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి ఎలా ఉందో ఎయిర్‌కెనడా వెల్లడించలేదు. అతడు ఎందుకు అలా ప్రవర్తించాడో అన్న విషయాన్ని తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నారు.



# ఎక్స్‌పో శాట్ పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), జనవరి 11 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ నెల 1న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎక్స్‌పోశాట్ ఉపగ్రహం అంతరిక్షంలో మెరుగైన పరిశోధన చేస్తున్నట్లు ఇస్రో బుధవారం ప్రకటించింది. క్యాసియోపియా, ఎ-సూపర్‌నోవా అవశేషాల పరిశీలనతో ఎక్స్‌పెట్ పేలోడ్ తనిఖీలు ప్రారంభించింది. ఎక్స్‌పెట్ యొక్క స్పెక్టరల్ మరియు టెంపోరల్ అధ్యయనాలు మృదువైన ఎక్స్ కిరణాలలో విశ్వ రహస్యాలను ఆవిష్కరిస్తున్నట్లు ఇందులో పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోశాట్ ఉపగ్రహంలోని ఎక్స్‌పెట్‌ని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఇస్రో అభివృద్ధి చేసింది. ఇదిలావుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే ఇస్రో వరుస ఘన విజయాలు సాధిస్తోంది. పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహ ప్రయోగంతో పాటు ఆదిత్య ఎల్1ని సురక్షితమైన లాగ్రాంజ్ పాయింట్‌లో ప్రవేశపెట్టారు. ఈ నెలాఖరుకు జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

# ఏకకాలంలో 32 చోట్ల ఎన్ఐఎ దాడులు





## లారెన్స్‌బిష్ణోయ్ లింకులు ధ్వసంచేస్తున్న దర్యాప్తుసంస్థ

**న్యూఢిల్లీ, జనవరి 11:** జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ మూడు రాష్ట్రాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులునిర్వహించింది. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్‌కేసుకు సంబంధించి ఈ దాడులు నిర్వహించింది. ఎన్ఐఎ ఈనెల 6వ తేదీ లారెన్స్ బిష్ణోయ్‌కి చెందిన ఆరు స్థిరాస్తులను జప్తుచేసిన సంగతి తెలిసిందే. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్లు, డ్రగ్ స్మగ్లర్ల మాఫియాను కూకటివేళ్లతో పెకలించేందుకువీలుగా ఎన్ఐఎ భారీ ఎత్తున సోదాలు నిర్వహిస్తోంది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్‌ప్రాంతాల్లో 32 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఏజెన్సీకి చెందిన అనేక బృందాలు ఈ దాడులు సోదాల్లో పాల్గొన్నాయి. వ్యవస్థీకృత నేరాలు, ఎంపికచేసిన ప్రముఖులను టార్గెట్ చేయడం, డ్రగ్ స్మగ్లింగ్‌తో నేరుగా సంబంధాలు ఏర్పరుచుకున్న ముఠాలపై ఎన్ఐఎ కన్నేసింది. ప్రత్యేకించి లారెన్స్ బిష్ణోయ్ ఉగ్రనేర సిండికేట్‌ను బ్రేక్‌చేస్తోంది. ఏకకాలంలో అనేక బృందాలు ఒక్కసారిగా దాడులునిర్వహించాయి. జజ్జర్; సోనిపట్ ప్రాంతాల్లోకూడా ఈసోదాలు జరిగినట్లు సమాచారం అందింది. హర్యానా, పంజాబ్ ఉత్తరప్రదేశ్‌లలో ఈ గ్యాంగ్‌స్టర్‌కు చెందిన ఆస్తులు మొత్తం సీజ్‌చేసారు. ఈ ఆస్తులన్నీ కూడా ఉగ్రవాదం, నేరపూరిత చర్యలద్వారా మాత్రమే సంపాదించిన వని, తీవ్రస్థాయి నేరాలుచేయడం వల్లనే ఈ ఆస్తులు కూడబెట్టుకోగలిగాడని తెలుస్తోంది. ఉగ్రగ్యాంగ్‌కు ఆశ్రయం కల్పిస్తున్న వికాస్‌సింగ్ పేరిట ఉన్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. పంజాబ్‌లోని ఫాజిల్కాలో కూడా మరో రెండు స్థిరాస్తులను గుర్తించారు. నిందితుడు దలీప్‌కుమార్ అలియాస్ భోలా అలియాస్ దలీప్ బిష్ణోయ్‌కి చెందినవిగా గుర్తించారు. అలాగే ఒక ఫార్చ్యూనర్ కారును కూడా స్వాధీనంచేసుకున్నారు.

జోగిందర్‌సింగ్ అనే వ్యక్తిపేరిట ఈ కారు ఉంది. వికాస్‌సింగ్ లారెన్స్ బిష్ణోయ్‌గానయంగ్‌కు పని చేస్తున్నట్లు ఎన్ఐఎ అనుమానించింది. రాకెట్ ప్రొఫెల్డ్ గ్రేనేడ్ దాడిలో ఈతని హస్తం ఉన్నట్లు తేలింది. గ్యాంగ్‌స్టర్ కాలారాణా తండ్రి జోగిందర్ సింగ్ గాంగ్‌సభ్యులకు తన వాహనంలో ఆయుధాలు, ఆయుధ సామగ్రి తీసుకెళ్లేందుకు సహకరించేవాడు. దలీప్‌కుమార్‌కు ఒక షెల్టర్, ఒక గోదాము ఉంది. వీటిలోనే ఆయుధాలను భద్రపరుచుకునేవారు. అలాగే ఉగ్ర గ్యాంగ్‌కు స్థావరంగా కూడా ఉపయోగపడేది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో వీరందరిపైనా కేసులు నమోదయ్యాయి.

ఈ సిండికేట్ అనేక తీవ్రస్థాయి నేరాల్లో పాల్గొన్నట్లుఎన్ఐఎ వాదిస్తోంది. పంజాబ్ సింగర్ మూసేవాలా, ఆధ్యాత్మిక నాయకులు పర్‌దీప్‌కుమార్ వంటివారి హత్యల్లో వీరి ప్రమేయం ఉంది. విదేశాలనుంచి స్కెచ్‌వేసి భారత్‌లో అమలుచేస్తున్నట్లు గుర్తించారు. పాకిస్థాన్, కెనడాల్లో ఆశ్రయం పొందుతూ భారత్‌లోని గ్యాంగ్ ద్వారా నేరాలు చేయిస్తున్నట్లు చెపుతున్నారు. ఉగ్రలింకులు, గ్యాంగ్‌స్టర్లను ఏరివేత ఒక పక్క మరోపక్క వారి స్థిరచరాస్తులను అటాచ్‌చేయడం కూడా ఎన్ఐఎ చేపట్టింది. దీనివల్ల వారిని ముందు ఏకాకులుగా మార్చడంద్వారా వారి నెట్‌వర్క్‌ను సులువుగా పట్టుకోవచ్చని తెలుస్తోంది.



# ముషారఫ్‌కు మరణానంతరం మరణశిక్ష!

## గతంలో విధించిన శిక్షను ఖరారు చేసిన సుప్రీంకోర్టు

**ఇస్లామాబాద్, జనవరి 11:** పాకిస్థాన్ మాజీ సైనిక పాలకుడు పర్వేజ్ ముషారఫ్ ఇప్పటికే మరణించినా ఆయనకు గతంలో విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేసి 2007 నవంబరు 3న పాక్‌లో అత్యయిక స్థితిని విధించినందుకు ముషారఫ్‌కు 2019 డిసెంబరులో ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. అప్పటికే ముషారఫ్ దుబాయ్‌కి ప్రవాసం వెళ్లారు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు తీర్పును 2020 జనవరిలో లాహోర్ హైకోర్టు తిరస్కరించింది. అయితే పాక్ సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు విధించిన మరణశిక్షను సమర్థించింది.

పాక్ చరిత్రలో ఒక సైనిక నియంత రాజ్యాంగాన్ని ఉల్లంఘించారంటూ మరణశిక్ష విధించడం ఇదే మొదటసారి. ముషారఫ్ దీర్ఘకాలిక అస్వస్థతతో 2023 ఫిబ్రవరి 5న మరణించారు.

# ‘జమిలి ఎన్నికలతో ఏకీభవించడం లేదు!

## కోవింద్ కమిటీకి దీదీ లేఖ

**కొల్‌కతా,జనవరి 11:** ఒకే దేశం-ఒకే ఎన్నికతో ఏకభవించడం లేదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు.జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఈ మేరకు లేఖ రాశారు.ఈ తరహా విధానం భారత రాజ్యంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా మారుతుందన్నారు. ‘నేను నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే జమిలి ఎన్నికలకూ దూర్గం అని మమతా పేర్కొన్నారు. జమిలి ఎన్నికల విషయంలో మీ సూత్రీకణ, ప్రతిపాదనలతో విభేదిస్తున్నాం. ఈ కాన్సెప్ట్ స్పష్టంగా లేదు. భారత రాజ్యాంగం ‘ఒకే దేశం-ఒకే ప్రభుత్వం‘అనే భాషను అనుసరించడం లేదు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాల వల్ల తమ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయక



పోవచ్చు. గత 50 ఏళ్లలో లోక్‌సభ అనేకసార్లు ముందస్తుగా రద్దయింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందస్తుగా రద్దయింది.ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందుస్తుకు వెళాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయరాదు. ఇలా చేస్తే ఐదేళ్ల పాలన విషయంలో ఓటర్ల విశ్వాసాన్ని ప్రాథమికంగా ఉల్లంగించడమే అవుతుంది అని మమతా పేర్కొన్నారు.

‘ఒకే దేశం -ఒకే ఎన్నికలకోసం గతేడాది సెప్టెంబర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండు సార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ జాతీయ, 33 ప్రాంతీయ పార్టీ నుంచి అభిప్రాయలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయకమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించింది.ఇప్పటి వరకు 5వేలకు పైగా ఈ మెయిళ్లు వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 270 కి.మీ. పనులు పూర్తి

## బుల్లెట్ ట్రైన్‌పై రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



**ముంబయి: జనవరి 11:** బుల్లెట్ రైలుకు సంబంధించిన ప్రాజెక్టుపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 508 కి.మీ.లకు గాను 270 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. పనులు సకాలంలోనే జరుగుతున్నాయన్నారు. ముంబయి-థానే మధ్య సముద్ర గర్భంలో టన్నెల్ పనులు సైతం ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇదే మార్గంలో ఎనిమిది నదులపై వంతెన పనులను సైతం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు రెండు వంతెనల పనులు పూర్తయ్యాయన్నారు. సబర్మతి టెర్మినల్ స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. అయోధ్య రామ మందిరం ప్రారంభం నేపథ్యంలో అయోధ్య ధామ్ స్టేషన్ సామర్థ్యం పెంపుపై సైతం రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ స్పందించారు.

అయోధ్యలో ఐదు స్టేషన్లు ఉన్నాయని, వాటన్నిటి సామర్థ్యాన్ని పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. లక్నో నుంచి వచ్చే రైల్వే లైన్లను డబ్లింగ్ చేసే పనులు కొనసాగుతున్నాయన్నారు. దాంతో పాటు వారణాసి వెళ్లే లైన్లను సైతం రెట్టింపు చేస్తామన్నారు. ప్రయాగ్‌రాజ్, గోరఖ్‌పూర్ నుంచి వచ్చే లైన్లు సైతం పొడిగిస్తున్నట్లు చెప్పారు. ముంబయి-అహ్మదాబాద్ రైల్ కారిడార్ కోసం గుజరాత్, మహారాష్ట్ర, దాద్రానగర్ హవేలీల్లో వంద శాతం భూసేకరణపనులను పూర్తిచేసినట్లు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్ఆర్‌సిఎల్) సోమవారం తెలిపింది. ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలుమార్గాన్ని నిర్మిస్తున్నారు.

జపాన్ షింకన్‌సెన్ టెక్నాలజీని ఉపయోగించి హై-స్పీడ్ రైలు మార్గాన్ని కేంద్రం నిర్మిస్తున్నది. రూ. 88 వేల కోట్ల సాఫ్ట్ లోన్‌తో జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఏజెన్సీ (జెఐసిఎ) ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తుంది. రూ. 1.10 లక్షల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2022 నాటికి పూర్తి చేయాలని భావించినప్పటికీ భూసేకరణలో అడ్డంకులు ఎదురయ్యాయి. 2026 నాటికి దక్షిణ గుజరాత్‌లోని సూరత్, బిలిమోరా మధ్య మొదటి దశ బుల్లెట్ రైలును నడపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది.

# ఈ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తిమంతమైనవి

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రపంచంలోనే 2024కిగానూ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తిమంతమైనవిగా నిలిచాయి. వీటిలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, జపాన్, సింగపూర్ ఉన్నాయి. ‘హెన్లీ పాస్‌పోర్టు సూచి’ నివేదికలో ఇవి తొలి స్థానంలో నిలిచాయి. 227 దేశాలతో కూడిన ఈ జాబితాలో భారత్ 80వ స్థానం దక్కించుకొంది. తొలి స్థానంలో నిలిచిన ఆరు దేశాల పాస్‌పోర్టులతో ఏకంగా 194 దేశాలకు ముందస్తు వీసా లేకుండానే ప్రయాణించొచ్చు. గత ఐదేళ్లుగా ఈ సూచీలో సింగపూర్, జపాన్ తొలిస్థానంలో నిలుస్తున్నాయి. ఈ సారి అదనంగా మరో నాలుగు దేశాలు వాటి సరసన చేరాయి. రెండో స్థానంలో ఉన్న దక్షిణ కొరియా, ఫిన్లాండ్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులతో 193 దేశాలకు సౌకర్యవంతంగా వెళ్లొచ్చు. ఆస్ట్రియా, డెన్మార్క్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ పాస్‌పోర్టులు మూడో స్థానంలో ఉన్నాయి. వీటితో 192 దేశాలకు వెళ్లేందుకు ముందస్తు వీసా అవసరం లేదు. 191 దేశాలకు ప్రయాణించే సౌకర్యం ఉన్న యూకే పాస్‌పోర్టు నాలుగో స్థానం దక్కించుకుంది. తాజా సూచీలో 80వ స్థానంలో ఉన్న భారత పాస్‌పోర్టుతో 62 దేశాలకు ప్రయాణించొచ్చు. గతయేడాది 59 దేశాలు మాత్రమే ముందస్తువీసా లేకుండా మన పాస్‌పోర్టుతో ప్రయాణించేందుకు అనుమతించాయి. దీంతో 2023లో మన దేశం ఈ జాబితాలో 85వ స్థానంలో నిలిచింది. ‘హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్’ ప్రకారం 2006లో భారత్ 71వ స్థానంలో ఉండేది. ఈ సారి జాబితాలో అఫ్గానిస్థాన్ చివరి స్థానం (104)లో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 28 దేశాలు మాత్రమే ఈ రకంగా అనుమతిస్తున్నాయి. దీని కంటే మూడు స్థానాలు మెరుగ్గా 101వ ర్యాంకులో పాక్ పాస్‌పోర్టు ఉంది. దశాబ్ద కాలంలో యుఎఇ పాస్‌పోర్టు 55 నుంచి 11వ స్థానానికి ఎగబాకింది. ఉక్రెయిన్, చైనా 21 స్థానాలు మెరుగుపర్చుకున్నాయి. చైనా తాజాగా 62, ఉక్రెయిన్ పాస్‌పోర్టు 32వ స్థానంలో నిలిచింది. రష్యా పదేళ్లలో 24 స్థానాలు ఎగబాకి ఈ సారి 51వ ర్యాంకుకు చేరింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 119 దేశాలకు ముందస్తు వీసాలేకుండా వెళ్లొచ్చు.

# డిసెంబర్‌లో కరోనాతో 10 వేల మంది మృతి!

## వెల్లడించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్

**న్యూయార్క్, జనవరి 11:** కరోనా ఇన్ఫెక్షన్ కేసులు ప్రపంచవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రత్యేకించి కరోనా జెఎన్1 వేరియంట్ కేసులు నమోదవుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. సింగపూర్, అమెరికాలో కరోనా వేవ్ అక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. భారత్‌లో గడిచిన 50 రోజుల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలోనే పెరిగాయి. ఇటీవల క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవుల్లో జనం జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ మరింతగా విస్తరించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు. గత డిసెంబర్‌లో కరోనా ఇన్‌ఫెక్షన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10వేల మంది మరణించారని పేర్కొన్నారు. 50 దేశాల నుంచి అందిన డేటా ప్రకారం ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య కూడా 42 శాతం మేరకు పెరిగిందన్నారు. భారత్‌లో కూడా కరోనా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నాయని, ప్రతిరోజు సగటున 600 వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా గత 24 గంటల్లో దేశంలో కొత్తగా 514 కరోనా కేసులు నమోదయ్యాయి.

ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,422. దీనికి ముందు కొత్తగా 605 కరోనా కేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా కారణంగా రోజుకు సగటున అయిదుగురు మృత్యువాత పడుతున్నారని వివిధ నివేదికలు చెబుతున్నాయి.

# చిరు వ్యాపారలలో జగనన్న తోడు ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది

## కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 11ప్రభాతవార్త :జగనన్న తోడు పథకం ద్వారా ఇస్తున్న రూ.10 వేలు రుణం ద్వారా చిరు వ్యాపారుల్లో ఆత్మ గౌరవాన్ని పెంచుతుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి పేర్కొన్నారు.గురువారం నాడు వరుసగా 8 వ విడత జగనన్న తోడు వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, యంబిసి చైర్మన్ పెంద్ర. వీరన్న, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు వర్చువల్ గా తిలకించారు.ఈ కార్యక్రమంలో వార్డు, గ్రామ గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిఆర్డిఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు ఎ. నాగేంద్ర ప్రసాదు, డిపియం కె శ్రీనివాస్, సిటి మిషన్ మేనేజరు సి హెచ్ నానిబాబు, పట్టణ సమైఖ్య అధ్యక్షురాలు సిహెచ్ కృపారాణి, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



భీమవరం జనవరి 11 ప్రభాతవార్త : దిరుసుమర్రు రోడ్ లో ఆదిత్య డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ యం శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. ప్రాంగణములో రంగు రంగుల రంగవల్లులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. విద్యార్థినులు రంగవల్లులు పోటీ లో పాల్గొన్నారు.వివిధ రకాల సంక్రాంతి పిండివంటలను ప్రదర్శించారు.భోగి మంటలు వేసి కోలాటాలు చేశారు ప్రిన్సిపాల్ కమలాకర్ ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను సంక్రాతి విశిష్టత ను విద్యార్థులకు వివరించారు విద్యార్థిని విద్యార్థులు సంగీత నృత్యాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి సురేష్, అధ్యాపకులు అధ్యాకకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యలో సంక్రాంతి వేడుక






నరసాపురం సూర్య కళాశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు కళాశాల సెక్రటేరియన్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ.
ప్రభాతవార్త నరసాపురం

# ఏలూరులో సంక్రాంతి సంబరాలు

## -సాంప్రదాయాలకు ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు
## -సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన కలెక్టర్ వెంకటేష్









**ప్రభాతవార్త-ఏలూరు :** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి పండుగ అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ, ఏలూరు జిల్లా ప్రభుత్వం యంత్రాంగం, హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఎ) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వైఎంహెచ్ఎ హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సంక్రాంతి సంబరాల్లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దంగా కుటుంబ సమేతంగా కలిసి చేసుకునే ప్రత్యేకమైన సంక్రాంతి పండుగను నూతన సంవత్సరంలో మొదటి పండుగగా మూడు రోజుల పాటు ఆనందోత్సహాలతో జరిగించుకోవడం ఆచారంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడటమే కాకుండా నేటి సమాజంలో యువతకు సంస్కృతి సాంప్రదాయాలపై మక్కువను కూడా పెంచడానికి ఈ పండుగ దోహదం చేస్తుందని అన్నారు. సంక్రాంతి పండుగ ఏలూరులో రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిపించడం ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రజలందరికి సంక్రాంతి శుబాకాంక్షలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పాల్గొని భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల పండుగ ఆనందోత్సాహాలతో ప్రజలందరూ ప్రతి సంవత్సరం జరిపించుకోవడం జరుగుతుందని ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ పండుగ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులకు, కార్పోరేటర్లకు, కళాకారులకు సంక్రాంతి శుబాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ తెలుగు వారి సంస్కృతిక సంప్రదాయాలను ఆచరిస్తూ ప్రతి ఒక్కరికి మార్గదర్శకులు అవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాసరావు, నగర డిప్యూటీ మేయర్లు ఎన్.సుధీర్ బాబు, జి.శ్రీనివాస్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, సెట్ వెల్ సిఇఓ మెహరాజ్, నాట్యచార్య కేవివి.సత్యనారాయణ, నగరపాలక సంస్థ కార్పోరేటర్లతో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటను, గంగిరెద్దులు, హరిదాసులు, సంక్రాంతి ముగ్గులు, గాలిపటాలు, తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించిన బాలలు, కోలాటం, తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోడిపందాలకు అనుమతి లేదు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి కోడిపందాలకు అనుమతి లేదని డీఎస్పీ ధనుంజయుడు తెలిపారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మూడ్రోజుల పాటు సబ్ డివిజన్ ప్రాంతంలో పేకాట, కోడిపందాలకు అనుమతులున్నాయని జరుగుతున్న అసత్యప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. ఇప్పటి వరకు సబ్ డివిజన్ పరిధిలో 274 బైండోవర్ కేసులు నమోదు చేసి, 523మందిని తహసీల్దార్ కోర్టులో హాజరుపర్చి పూచీకత్తులు తీసుకోవడం జరిగిందన్నారు. 16 పేకాట కేసులలో 95మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.97,160లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా కేసుల్లో 20 కేసులు నమోదు చేసి, 19 మందిపై కేసులు నమోదు చేసి, 127 లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకున్నామన్నారు. జంగారెడ్డిగూడెంలో అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు గాని లేదా డయల్ 100, 112, 8332959175కు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడు మొబైల్ నెం.9440796626కు తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ సమావేశంలో సీఐ పి.రాజేష్, ట్రయినీ డీఎస్పీ విద్య, ఎస్సై మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కీలకం

నరసాపురం ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధిపై అధికారులు చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు గురువారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు, ఎంపీ టీసీల తో రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై అధికారులు శ్రద్ధ చూపాలని అన్నారు. వివిధ దశల్లో ఉన్న పనులు, నిధులు మంజూరు అయ్యి మొదలు కాని పనులను వెంటనే మొదలు పెట్టి 20 రోజులలోగా పూర్తి చేయాలని అధికారులు ఆయన ఆదేశించారు. మండలంలోని కొత్త నవరసపురం, పాత నవరసపురం త్రాగునీటి సమస్యలపై అధికారులు చర్యలు తీసుకుని వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో రేవుల నిర్మాణానకు రూ:3 లక్షలు మండల పరిషత్తు నిధులను మంజూరు చేయడం జరిగినదని వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తిచేయలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జగనన్న నిర్మాణాలు, బర్నల్ గౌడ్ లెవెలింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ మౌలాల ఫాజిల్, ఎంపీడీవో వీరభద్రరావు,హౌసింగ్ డి ఇ వెంకటేశ్వరరావు, ఏఈ రవీంద్ర గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమంపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ
## ఎండిఓ దుర్గాప్రసాద్



చాట్రాయి, జనవరి 11, ప్రభాతవార్త : పేదల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో వికసత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నారని చెప్పారు. పేదలకు వైద్యం అందించాలని లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని దీనివల్ల కార్పొరేట్ ఆసుపత్రిలో ఐదు లక్షల వరకు వైద్యం సేవలు పొందవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, అంగనవాడి సూపర్వైజర్లు, బిజెపి మండల అధ్యక్షులు ఓబిల్లినేని రాజా, గడ్డం సంజీవరెడ్డి, కనుమ రెడ్డి ముత్తారెడ్డి, పోతిరెడ్డిపల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం జనవరి 11 ప్రభాతవార్త :సాంప్రదాయలకు ప్రతీక సంక్రాతి అని జిల్లాకలెక్టర్ ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా ఖజానా కార్యాలయం నందు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువును జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రారంభించి ఖజానా కార్యాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబరాలు సాంప్రదాయం ఉట్టిపడేలా వేడుకగా జిల్లా ట్రెజరీ అధికారి ఆడారి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని ప్రశంశించారు. కోలం ముగ్గులను, బొమ్మల కొలువును అలంకరణలను పరిశీలించి చాలా బాగుందని కితాబ్ ఇచ్చి, ఈ అలంకరణలో పాల్గొన్న మహిళా సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వాళ్ళ అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, కుటుంబ సభ్యులందరూ పండగ రోజుల్లో ఒక చోట చేరి ఆనందోత్సహాలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. బుద్ధిని వృద్ధి చేసుకోవడం అనేది సంక్రాంతి పండుగ లోని ఆంతర్యం అన్నారు. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో తెలుగు సంక్రాతి పండుగను పురస్కరించుకొని మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులు పాటు సంక్రాంతిసంబరాలునిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రంగవల్లులు, పువ్వులతో కార్యాలయాన్ని అలంకరించటం, బొమ్మల కొలువు, భోగి మంట, చెరుకు గెడలు, పూర్ణకలశాలు, ధాన్యపు కంకులు, రేగిపళ్ళు మొదలైన వాటితో సంక్రాంతి శోభను తీర్చిదిద్దారు. జిల్లా ట్రెజరీ సభ్యులందరికి "ఖేలో ఖజానా" పేరుతో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. గురువారం మధ్యాహ్నం సంక్రాంతి వంటలైన క్షీరాన్నం, కొబ్బరి అన్నం, చింతపండు పులిహోర, పెరుగు ఆవడ, అరిసెలు, బూరెలు, గారెలు, బొబ్బట్లు, కాజాలు, సున్నుండలు, లడ్డూలు పూతరేకులు, కజ్జికాయలు, జంతికలు, అప్పడాలు, ఉలవచారు, పచ్చిపులుసు, రోటి పచ్చడి మొదలైన పిండివంటలను సిబ్బంది స్వయంగా తయారుచేసి ఆహుతులకు సంక్రాంతి విందును ఏర్పాటు చేశారు. తదుపరి క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ వేడుకలలో జిల్లా ట్రెజరీ అధికారి ఆడారి గణేష్, సహాయ ట్రెజరీ అధికారి అబ్దుల్ హకీం, ఎస్ టి ఓలు జె. రామారావు, ఇ.హిమబిందు, ఎ.రవివర్మ, పి.హరిబాబు, ఎ.వి. శివాజీ, ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షులు యు.వి.పాండురంగారావు సినియర్ అకౌంటెంట్లు జె.మౌనిక, జ్యోతి, పి. వినీల, పి.విశాలి, జి.చంద్ర శేఖర రావు, సాయి బాలాజీ, ఎ. శ్రీనివాస్ రావు, ఎం.జగదీశ్వర రాజు, యం. సత్యనారాయణ, జి. సతీష్, పి. కొండలరావు, ప్రసాద్, అంబేద్కర్, కాశి విశ్వనాధం, ఆంజనేయులు, శారద, కిరణ్మయి, మాధవి, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డి పి ఆర్ ఓ టి. నాగేశ్వరరావు, డి యల్ డి వో కె సి హెచ్ అప్పారావు, డి.యం.హెచ్.వో, జిల్లా శిశుసంక్షేమ అధికారి, డీఈవో, తదితరులు పాల్గొని తిలకించారు.



## ఈ నెల 20వ తేదీన హిందూ ధర్మ పాదయాత్ర

పెనుమంట్ర–ప్రభాతవార్త : మండల కేంద్రం పెనుమంట్ర కనకదుర్గమ్మ ఆలయం వద్ద నుండి వాడపల్లి శ్రీ వేంకటేశ్వస్వామి వారి ఆలయం వరకు ఈనెల 20వ తేదీ హిందూ ధర్మ పాదయాత్ర నిర్వహించబడును. ఈ పాదయాత్రలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారం,భోజనాలు, తిరుగు ప్రయాణం ఏర్పాటు చేయడమైనది. అందరూ ఆహ్వానితులే ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు 18వ తేదీ సాయంత్రం లోపు తప్పనిసరిగా పేర్లు నమోదు చేయించుకోవలెను. మరిన్ని వివరములకు కే మోహన్ రెడ్డి–96668 35555, జే శ్రీనివాస రాజు–99596 96403, ఎన్ రామిరెడ్డి–94935 22228, టి. సాయిరెడ్డి –83318 16566 అను ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

# నిడమర్రులో వాలీబాల్ పోటీలు

ప్రభాతవార్త నిడమర్రు : నిడమర్రు మండలంఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిడమర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మండల నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో జి. విజయ్ కుమారి అధ్యక్షతన గురువారం వాలీబాల్ కబడ్డీ ఆటలు జరుపగా కబడ్డీ టీం ఫైనల్ చిన్న నింద్రకొలను అడవికులను గ్రామాలు కు జరిగినది అడవికొలను గ్రామం విజయం సాధించి నియోజకవర్గం స్థాయిలో ఫైనల్కు అర్హత సాధించింది వాలీబాల్ ఇంకా మ్యాచులు జరగవలసినవి ఉన్నాయని నోడల్ ఆఫీసర్ విజయకుమారి తెలియజేశారు ఈ ఆటల పోటీలకు పీ.డీలు బావా యి పాలెం హై స్కూల్ కంచం రామకృష్ణ. నిడమర్రు పి. డి తోకలపల్లి పి. డి పాల్ ఆటలకు న్యాయం నిర్ణయతలుగా



ఉన్నారు మండలంలో ఆటలు పోటీల్లో పాల్గొన్న గ్రామ కార్యదర్శులు. బావా యి పాలెం సంజీవరావు. నిడమర్రు నరసింహా స్వామి పెద్ద నింద్రకొలనుహె సునంద డిజిటల్ పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగకు కోడి పందాలు, జూద క్రీడలకు దూరంగా ఉండండి : ఆర్డీఓ ఖాజావలి

ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు డివిజన్ లో కోడి పందాలు, జూదం గుండాట తదితర వాటిని నిర్వహించడం, ఆడటంపై నిషేధ ఆజ్ఞలు వున్నాయని రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్కె.ఖాజావలి తెలిపారు. అందువల్ల ఆ విషయంలో పందాలు ఉత్తర్వులు ఉల్లంగించిన వారిపై తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇదే విషయం 2023వ సంవత్సరం డిశంబరు నెలలో కూడా పత్రికా ముఖంగా ప్రకటించడం జరిగిందన్నారు. అదే విదంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ద్వారా జారీచేసిన షరతులు ఉల్లంఘి%శీ%చిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాలేది లేదని హెచ్చరించారు. అందువల్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉంది ఏలూరు డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి, ఆయా ప్రదేశాలు గురించి సమాచారం తెలిసిన వెంటనే వారు సంబందిత తహసిల్దార్ వారికి లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్ లేదా గ్రామ రెవిన్యూ ఆఫీసర్ లేదా పంచాయతి కార్యదర్శికి తెలపాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన కోరారు. అందువల్ల రైతులు, యువత, ప్రజలు కష్టపడి సంపాదించిన సంపాదనను వృధా చేయకుండా సంక్రాంతి పండుగను బంధువులు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచించారు. యువత క్రిమినల్ కేసులలో ఉండి వారి భవిష్యత్తును ఇబ్బందికర పరిస్థితుల్లో నెట్టుకోవద్దని సూచించారు.

## కోడిపందాలు జూదాలకు దూరంగా ఉండండి

ప్రభాతవార్త నిడమర్రు : నిడమర్రు మండలం సంక్రాంతికి కోడిపందాలు జూదం గుండాటలు అక్రమ మందు అమ్మకాలు హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధంలో ఉన్నాయని నిడమర్రు ఎస్ఐ శ్రీనివాసరావు తెలియజేశారు. నిడమర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలో ఉన్న యువతకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు నిడమర్రు తాసిల్దారు బి సాయిరాజ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కోడిపందాలు జూదానికి వెళ్లి అప్పుల పాలు అవ్వొద్దని అప్పులు తీర్చలేక నానా అవస్థలు పడాలని కుటుంబ కలహాలు వస్తాయని ఈ అప్పులతో మీకు ఉన్న గౌరవాన్ని కుటుంబంలో దిగజార్చుకోవద్దని అన్నారు మేడం గారు గ్రామ సర్పంచి పొట్నూరి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి సంసారంలో కలతలు అప్పుల పాలు అవ్వదని కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను ఎంజాయ్ చేయాలని అన్నారు గణపవరం సిఐ ఎం. వి.సుభాష్ పండుగలకు ముఖ్యంగా యువకులు దూరంగా ఉండటం మంచిదని కోడిపందాలకు జూదాలకు వెళ్ళినట్లయితే ఇరుక్కుంటారని కేసు బుక్ అయిన తరువాత



ఆ కేసును తొలగించడం చాలా కష్టమని మీరు ఉద్యోగ అవకాశాలను పోగొట్టుకున్న వాళ్ళు అవుతారని ఇటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ పండుగ సమయంలో ఆటపాటలకు ప్రాముఖ్యత ఇచ్చి పండుగను సరదాగా గడపాలని అన్నారు ఎంపీడీవో. జి. విజయ కుమారి మండలంలో ఉన్న కార్యదర్శులు టి నరసింహస్వామి. సంజీవరావు సునంద వీఆర్వోలు. డిజిటల్ అసిస్టెంట్లు హై స్కూల్ పీడీలు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు.
### విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరం జనవరి 11 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలో ఆదిత్య కాలేజీ నుండి కొమరాడ, అనాకోడేరు వరకు రూ 3 కోట్ల నిధులతో నిర్మించే సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన గురువారం అనాకోడేరు గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి రోడ్డు కూడా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా భీమవరం నుండి లోసరి వరకు ఏడు కోట్లతో నిర్మించే రోడ్డుకు సంబంధించిన పనులు త్వరలో మొదలు పెడతామని అన్నారు. మిగిలిన రోడ్ల పనులు కూడా కొన్ని జరుగుతున్నాయని, మరి కొన్ని పనులను పండుగ వెళ్లిన తర్వాత ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కొన్ని రోడ్లుకు సంబంధించి ప్యాచ్ వర్క్ కూడా చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేశ్వరరావు ,డిఇ రామరాజు, తాసిల్దార్ వై రవికుమార్, గ్రామ సర్పంచ్ జుత్తిగ కనకదుర్గ వరప్రసాద్, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి రవికుమార్ రాజు, నంబూరి వెంకట కృష్ణంరాజు, యర్రం శెట్టి కృష్ణమూర్తి, పెచ్చేటి సత్యనారాయణ, తానింకి బంగారయ్య, చిన మిల్లి వెంకటరాయుడు, చిన మిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, జవ్వాది గణేష్, సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## డా.బిఆర్.అంబేద్కర్ అందరి వాడు...ప్రపంచ దార్శనికుడు
### ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్, ఎస్పీ, జేసీలు

ప్రభాతవార్త–ఏలూరు : ప్రపంచ దార్శనికులు డా. బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తదితరులు సంతకాలు చేశారు. ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వారు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలో స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహాక్రతువుల నేపద్యంలో సామాజిక సమత సంకల్పం పేరిట జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోజూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ దార్శనికుడైన డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వ లక్షణాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. కుల



నిర్మూలనద్వారా మాత్రమే వ్యక్తి , సమాజ, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ఆచరణాత్మకంగా డా. బి.ఆర్.అంబేద్కర్ కృషి చేశారన్నారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన వారందరూ కూడా డా .బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు.

# ధర్మరాజు పర్యటన



భీమడోలు( నిడమర్రు మండలం )గ్రామానికి చెందిన కొరకూటి సూర్యారావు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురయ్యారు. వారిని కలిసి పరామర్శించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు . భీమడోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తి మధన్, తాటి మళ్ళ రామ్మూర్తి, భీమన దుర్గా పల్లవి ఏర్రం శెట్టి వాసు ముప్పిరీ శెట్టి దుర్గారావు, కనుమూరి లీల కృష్ణ, నీలం అజయ్, ఈత కోట సత్య కృష్ణ, వేజ్జు బాబు, అన్నదాసు కళ్యాణ్, ఈత కోట మున్నా మరియు గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు..!

## నేటి నుంచి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఎమ్మెల్యే కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూడు రోజులపాటు జరిగే ఎమ్మెల్యే కప్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం ప్రారంభం కానున్నట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ పోటీలు పురుషులు మహిళలకు వేర్వేరుగా జరగనున్నాయి. స్థానిక బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రారంభిస్తారని, క్రీడకార్లను నర్సాపురం ఆర్డీవో ఎంఏ అంబారిష్ పరిచయం చేసుకుంటారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. మూడు రోజులు సాయంత్రం ఫ్లడ్ లైట్లు ల్లో వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. 14వ తేదీ ముగింపు రోజున సాయంత్రం నాలుగు గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగును. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు, క్షీరపురి ఉత్సవ కమిటీ చైర్మన్ చేగొండి సూర్య ప్రకాష్, ఎ ఎం సి మాజీ చైర్మన్ కబర్ధి తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా సూర్య మిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ యిర్రింకి సూర్యారావు, సినీ నిర్మాత వాకాడ అంజన్ కుమార్, సినీ గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్ లకు పౌర సన్మానం జరుగుతుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.

## బండారు జన్మదిన వేడుకలు
### పలు సేవా కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణం– నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పుట్టిన రోజు వేడుకలు స్థానిక రాయిపేట కార్యాలయంలో అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయాలకు అద్దం పడుతూ కోలాట నృత్యాలు, గంగిరెద్దులు, సన్నాయి మేళాతాళాల తో జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరిగాయి. నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో 50 మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు. మాధవ నాయుడు యువత ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు అందజేశారు.

## అక్రమ మద్యం సీసాలు కల్గిన వ్యక్తి అరెస్ట్

అత్తిలి – జనవరి 11( ప్రభాత వార్త ): తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన అయి శెట్టి పాపారావు ను అరెస్ట్ చేసినట్లు తణుకు రురల్ ఎస్ ఐ . చంద్రశేఖర్ తెలిపారు . గోవా లో తయారైన 15 విస్కీ బాటిళ్లు , 10 స్మూత్ విస్కీ బాటిళ్లు , 180 మిల్లీలీటర్ల 8 విస్కీ బాటిళ్లను నిందితుని నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బాటిళ్ల విలువ 5940 రూపాయలుగా తెలిపారు. తాడేపల్లిగూడెం డిఎస్పి సి . శరత్ రాజ్ కుమార్ , తణుకు రురల్ సిఐ సీహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు

## సజ్జాపురం లో ముగ్గుల పోటీలు

అత్తిలి – జనవరి 11( ప్రభాత వార్త ):తణుకు పట్టణంలోని సజ్జాపురం శివాలయం వీధిలో జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు, తణుకు పట్టణం అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు విడివాడ రామచంద్ర రావు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సుంకర ప్రసాదు,కొమ్మిరెడ్డి సూర్య కుమారి ,దుర్గ భవాని ,సునీత ,కామవరపు రూపా, తెలగ రెడ్డి లక్ష్మి ,కొండేటి విజయ కుమారి, వీరబాబు, వంశీ ముక్కాల శ్రీనివాస్ పాల్గొన్నారు

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
## డిఎస్పి శ్రీనివాసులు హెచ్చరిక

**ప్రభాతవార్త–ఏలూరు :** హైకోర్టు ఉత్తర్వులు మేరకు పేకాట, కోడి పందాలకు ఏలూరు జిల్లాలో ఎక్కడ అనుమతులు లేవని ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఈ.శ్రీనివాసులు హెచ్చరించారు. సంక్రాంతి పండుగా 3 రోజుల పాటు ఏలూరు సబ్ డివిజన్ ప్రాంతంలో పేకాట కోడిపందాలకు అనుమతులు ఉన్నాయని జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఎవరికి ఎటువంటి అనుమతులను ఇవ్వలేదని డీఎస్పీ స్పష్టం చేశారు. కోడి పందాలు, కోడి కత్తులు తయారీదారులు, పేకాట, నిర్వహకులపై ఇప్పటికే సబ్ డివిజన్ వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వారిపై గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని చెప్పారు. కోడి పందాలు, జూదం, వంటి వాటి వలన ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి వారి యొక్క ధనాన్ని నష్టపోతున్నారన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో 2024వ సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుండి 9వ తేదీ వరకు 673 బైండోవర్ కేసులు నమోదు చేసి 1102 మందిని సంబంధిత తాహిసిల్దార్ (ఎంఅర్ఒ) కోర్టు ఎదుట హాజరపరిచి పూచికత్తులు తీసుకున్నట్లు వివరించారు. అలాగే ఏలూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ఇప్పటివరకు 39 పేకాట కేసులను నమోదు చేసి 231 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 4,39,950 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశామని చెప్పారు. అదేవిధంగా ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై 4 కేసులు నమోదు చేసి 18 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 11,790/– రూపాయలు నగదు, 7 కోడిపుంజులు, 4 కోడి కత్తులను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేశామని అన్నారు. నాటు సారా తయారీ మరియు అక్రమ రవాణా దారులపై ఒక కేసులు నమోదు చేసి ఒకరిపై కేసు నమోదు చేసి 5 లీటర్ల నాటు సారాన్ని స్వాధీనం చేసుకున్నామని, అలాగే 70 కేసులు డ్యూటీ లిక్కర్ కలిగి ఉన్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి 70 మందిని అదుపులోనికి తీసుకుని 180 ఎం ఎల్–349, 750 ఎం ఎల్–2, బీర్–7 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100, 112 లేదా 8332959175 కు, ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు ఫోన్ నెంబర్ 9440796603 కు లేదా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 14500, ఫోన్ 073826 23669 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం తెలియ చేయాలని, అటువంటి వారి సమాచారం గోపంగా ఉంచుతామని డిఎస్పి వివరించారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు సంతోషంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకునేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని డిఎస్పి కోరారు.




## ముగ్గుల వల్ల బహుళ ప్రయోజనాలు - ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాతవార్త పాలకొల్లు : సంక్రాంతి ముగ్గుల వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయనే ఉద్దేశంతోనే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం పోడూరు మండల స్థాయిలో మహిళలకు ముగ్గులు పోటీలను జిన్నూరు లో దేవళ్ల ప్రసాద్ ఇంటి ప్రాంతంలో నిర్వహించారు. పోటీలో మొత్తం 52 మంది పాల్గొనగా ఏడుగురు వరుసగా బొబ్బిలి ఇందు, శీలం వెంకట పద్మావతి, దొమ్మేటి పార్వతి, లంకలపల్లి సునీత, వాకపల్లి సావిత్రి, కొండేటి శ్రీజ, దొమ్మేటి రేవతి లు విజేతగా నిలిచారు.పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ ధర్మారావు ఫౌండేషన్ తరపున చీర, ప్లాస్టిక్ డబ్బాను ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా సంక్రాంతి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు, రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యే కప్ వాలీబాల్ పోటీలో నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో విజేతలు 14వ తేదీన జరిగే ముగింపు సభ రోజున నియోజకవర్గ స్థాయిలో జరిగే ముగ్గులు పోటీలకు అర్హులు అన్నారు. మహిళలందరూ కుటుంబ సమేతంగా ముగింపు సంబరాలకు రావాలంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సేవకునిగా పనిచేయడమే నాకు సంతృప్తి - ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాతవార్త పాలకొల్లు : ఎమ్మెల్యే పదవి కన్నా నా నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పనిచేయడమే నాకు సంతృప్తి అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు రూరల్ పంది గుంటలో జరిగిన క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీస్తు బోధనలు వల్ల సేవా గుణం, సేవా తత్పరత, ప్రేమ దయ కరుణ, నిస్వార్థం వంటివి అలవర్చుకోవచ్చునని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. దళిత నివాస ప్రాంతాల్లో ఒకరోజు నివాసం ఉండి స్వయంగా సమస్యలను తెలుసుకోవడం వల్లనే దళిత ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. పెదగరువులో సిమెంట్ రహదారి నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం వేయించ గలిగానని ఎమ్మెల్యే తెలిపారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వాహకులు ప్రార్థన చేసి ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాస్టర్ మోషే, గొట్టుముక్కల సత్తిపండు రాజు, మారంపూడి సత్యానందం, మారంపూడి ధర్మారావు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంపు- ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో మరో మూడు నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన కూటమి దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకోవడంతోపాటు పెన్షన్ సొమ్మును పెంచుతుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. ఆయన కార్యాలయంలో గురువారం ఆయనను దివ్యాంగులు కలిసి తమన ఆదుకోవడంతో పాటు పెన్షన్ పెంచాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే రామానాయుడు స్పందిస్తూఏ పని చేసుకోలేని ఎటువంటి ఆదరణ లేని దివ్యాంగుల న్యాయమైన కోరికను తప్పకుండా అమలు చేస్తామన్నారు. చంద్రబాబు టిడిపి ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వితంతువులకు రూ 200 ఉన్న పెన్షన్ రూ రెండు వేలకు పెంచగా దివ్యాంగులకు మూడు వేలు వరకు పెరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా దగా మోసం చేసిందని విమర్శించారు.వృద్ధులు, వితంతువులకు మూడు వేలు చేస్తామని చెప్పి ఐదేళ్లలో దప దపాలుగా పెంచుతూ ఎన్నికలకు వెళ్లే ముందు అమలు చేసిందన్నారు.ఈ ప్రభుత్వంలో పేద మధ్యతరగతి వర్గాలకు నిబంధనల పేరుతో పెన్షన్ సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందన్నారు. టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో ఎటువంటి నిబంధనలు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు బంగారు పళ్లెంలో పెట్టి ఇస్తామని ఎమ్మెల్యే రామానాయుడుహాతెలిపారు.

## రేపు గరికపాటి ధ్యాన మందిర పదవ వార్షికోత్సవం

ఆగిరిపల్లి జనవరి 11 ప్రభాతవార్త : స్థానిక బ్రాహ్మణ బజారులో ఉన్న గరికిపాటి పిరమిడ్ ధ్యాన మందిరం 10వ వార్షికోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 9 గంటల నుంచి ఒకటిన్నర వరకు బ్రహ్మ విద్యారిష్ట జక్కా పద్మ వసంత శాస్త్రి గారిచే ఆత్మజ్ఞాన సందేశాలు మధ్యాహ్నం 200 నుంచి 5:30 వరకు అభిషేక్ మరియు జగన్మోహిని బృందం వారిచే సంగీత నాద ధ్యానం ఆధ్యాత్మిక సంకీర్తనలు అనేక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు డాక్టర్ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ గారి దివ్య స్ఫూర్తితో నిర్వహించబడుతున్న గరికివాడి ధ్యాన మందిరంలో అనేకమంది ప్రతిరోజు ధ్యాన సాధన వలన ఆరోగ్యం మానసిక ప్రశాంతత పొంది, ఆత్మవిశ్వాసం ధైర్యం పెరిగి నైపుణ్యంతో అన్ని పనులు సమర్థవంతంగా చేయగలరని గరికిపాటి పిరమిడ్ వారు తెలిపారు. ఈ కార్యక్రమాలు అందరూ పాల్గొనాలని కోరారు.

## కలెక్టర్ ప్రశాంతి, జె.సి. రాంసుందరరెడ్డి కి అయోధ్య అక్షింతలు

భీమవరం జనవరి 11 ప్రభాతవార్త : జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి కి అయోధ్యరాముని అక్షింతలు విశ్వహిందూపరిషత్నాయకులుగురువారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో అందజేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం ఈనెల 22న మధ్యాహ్నం 12.20 నిమిషాలకు జరగనుందని, దీనిలో భాగంగా శ్రీరాముని పూజ అక్షింతలు దేశ వ్యాప్తంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టామని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఈ అక్షింతలు ఈనెల 22 న మధ్యాహ్నం 12.20 నిమిషాలకు శిరస్సు పై వేసుకుని సాయంత్రం 5 గంటలకు ప్రమీదలను వెలిగించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు వబిలిశెట్టి



వెంకటేశ్వర్లు కోరారు.కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, చెట్లపల్లి జగన్మోహన్, నోరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసన

అత్తిలి – జనవరి 11( ప్రభాత వార్త ): అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన కార్యక్రమం 31 వ రోజుకు చేరింది .కనీస వేతనం , గ్రాట్యుటీ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు విధుల్లో చేరాలంటూ ఇండ్ల వద్ద నోటీసులు అంటించటం తగదన్నారు. సిపి యమ్ నాయకులు వనం రాంబాబు , కౌలు రైతు సంఘ నాయకుడు కేతా గోపాలన్ , సిఐటీయూ నాయకుడు కర్రి ధర్మేంద్ర ,అంగన్వాడీ కార్యకర్తలు , సహాయకులు పాల్గొన్నారు .

## అధిక ఆదాయం కోసం డిసిసిబిలో డిపాజిట్ చేయండి

అత్తిలి – జనవరి 11( ప్రభాత వార్త ): జిల్లా సహకార బ్యాంకు లో ఇతర బ్యాంకుల కన్నా అర శాతం వడ్డీ అధికంగా వడ్డీని డిపాజిట్ లపై చెల్లిస్తున్నట్లు అత్తిలి బ్రాంచ్ మేనేజర్ టి. శ్రీనివాసరావు తెలిపారు. సేవింగ్స్ ఖాతాలపై 3 శాతం , డిపాజిట్ లపై రెండు సంవత్సరాల వరకు 7.75 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు సీనియర్ సిటిజన్స్ , స్వచ్ఛంద సేవ సంస్థలకు , ట్రస్ట్ లకు అర శాతం అదనంగా వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు లో 54 కోట్ల డిపాజిట్లు ఉండగా 80 కోట్ల అప్పులుగా ఇచ్చినట్లు తెలిపారు బంగారం పై గరిష్టంగా 20 లక్షల వరకు అప్పు ఇస్తున్నట్లు తెలిపారు లాకర్లు , ఆర్టీజిఎస్ , నెఫ్ట్ సదుపాయం ఉన్నట్లు తెలిపారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

రికవరీ డిపార్ట్మెంట్, సర్కిల్ ఆఫీస్ : ఎం.వి.ఆర్. వినాయగర్ ట్రేడ్ సెంటర్, 8వ అంతస్తు, డి.నెం.9-1-45/2/9/1, విఐపి రోడ్డు, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003 (ఆంధ్రప్రదేశ్).

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.30-10-2023

శ్రీ కళాదాసి నాగేశ్వరరావు, డి.నెం. 11-3-10, పాత టౌన్, కామిరెడ్డి వారి వీధి, తణుకు - 534211. శ్రీ తావర్తి రామసీత, భర్త : మల్లిఖార్జునరావు, డి.నెం.32-8-3, నల్లజర్ల వారి వీధి, తణుకు - 534211.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: మీరు హౌసింగ్ లోన్ (ఖాతా నెం.481800NC00000345) మా తణుకు బ్రాంచ్ నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, తణుకు బ్రాంచ్ నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 30-10-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | టెర్మ్లోన్ (481800NC00000345) | రూ. 6,80,000/- | రూ. 5,41,981/- |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను తేది.29.09.2023న నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

తేది.30-10-2023 నాటికి బకాయి మొత్తము రూ.5,41,981/- (అక్షరాల ఐదు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.30.09.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

ఆస్తి వివరములు:

సమాన తనఖాలో గల తణుకు, కామిరెడ్డి వారి వీధి, డోర్ నెం.11-03-10, ఆర్.ఎస్.నెం.118/2 వద్ద గల నివాస భూమి మరియు భవనం ఆస్తి కళాదాసి నాగేశ్వరరావు గారి పేరున కలదు. ఆస్తి హద్దులు : తూర్పు : నల్లా సర్వా రాయుడు గారి గోడ, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : పాలడుగు సత్యనారాయణ మరియు వీరమల్లు సుబ్బారావు గారి ఇల్లు, ఉత్తరం : గరగ గంగరత్నం గారి గోడ.

మేము మీకు SARFAESI (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి రూ.5,41,981/- (అక్షరాల ఐదు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమైనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రెయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.

* దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.

ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 11-01-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# జంగారెడ్డిగూడెంలో ఆపరేషన్ స్వేచ్ఛ-2024

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : 14 ఏళ్ళ లోపు బాలబాలికలను పనిలో చేర్పించడం చట్టరీత్యా నేరమని, అటువంటి నేరాలకు పాల్పడిన వారు శిక్షార్హులని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ, లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ స్వేచ్ఛ-2024 కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెంలోని పలు దుకాణాలను తనిఖీ చేసి, 14 ఏళ్ళ లోపు బాలబాలికలను వ్యాపారాల్లో చేర్చుకోవడం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. జంగారెడ్డిగూడెం జీవీ మాల్‌లో జరిగిన ఉద్యోగుల అవగాహన సదస్సులో ఏలూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జీవీ.రమణ ఉద్యోగుల హక్కులను గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, న్యాయవాదులు సీహెచ్‌డీవీ.కోటేశ్వరరావు,



మాదేపల్లి క్రాంతికుమార్, మనెల్లి గంగరాజు (ఎంజీఆర్), ఏఎస్సై మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్‌గా శ్రీధర్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా జంగారెడ్డిగూడెం టీడీపీ సీనియర్ నాయకుడు చెరుకూరి శ్రీధర్ నియమితులయ్యారు. జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్‌ను సన్మానించారు. శ్రీధర్ టీడీపీ నాయకులకు శుభాకాంక్షలు, కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి అబ్జర్వర్ కోళ్ళ నాగేశ్వరరావు మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, టీడీపీ నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, తూటికుంట రాము, అల్లూరి రామకృష్ణ, చేను ప్రసాద్, కాసాని ప్రసాద్, నాయుడు శ్రీను, శీలం గోపీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవకుడిగా పనిచేయడమే నాకు సంతృప్తి - ఎమ్మెల్యే నిమ్మల


పోడూరు, జనవరి 11,ప్రభాతవార్త: ఎమ్మెల్యే పదవి కన్నా ప్రజా సేవకుడిగా పనిచేయడమే నాకు సంతృప్తి అని పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు రూరల్ పంది గుంటలో జరిగిన క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు వల్ల సేవా గుణం, సేవా తత్పరత, ప్రేమ దయ కరుణ, నిస్వార్థం వంటివి అలవర్చుకోవచ్చునని తెలిపారు. దళిత నివాస ప్రాంతాల్లో ఒకరోజు నివాసం ఉండి స్వయంగా సమస్యలను తెలుసుకోవడం వల్లనే దళిత ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. పెదగరువులో సిమెంట్ రహదారి నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం వేయించ గలిగానని ఎమ్మెల్యే తెలిపారు. అందరికీ నూతన సంవత్సర



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వాహకులు ప్రార్థన చేసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మోషే, గొట్టుముక్కల సత్తిపండు రాజు, మారంపూడి సత్యానందం, మారంపూడి ధర్మారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ మిషన్‌కు సహకరిస్తా...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : హ్యూమన్ రైట్స్ మిషన్ సంస్థ చేసే మంచి పనులకు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడు అన్నారు. హ్యూమన్ రైట్స్ మిషన్ జిల్లా అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్‌ఆర్) ఆధ్వర్యంలో డీఎస్పీ ధనుంజయుడును వారి కార్యాలయంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్ఆర్.కృష్ణబాబు, సత్యనారాయణ, దాట్ల అన్నపూర్ణాదేవి, త్రిపుర రమేష్, రాధాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయుడును సత్కరించారు.



# బుట్టాయగూడెంలో ఆడుదాం ఆంధ్రా మండల పోటీలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దేశంలోనే ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బాలరాజు, పోలవరం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి జ్యోతిప్రజ్వలన చేసి, క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతిరమణ, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# వైసీపీలో బీసీలు బలిపశువులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైసీపీలో బీసీలను బలి పశువులు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు విమర్శించారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, విశ్వకర్మ డైరెక్టర్ చిట్రోజు తాతాజీతో కలిసి గురువారం జంగారెడ్డిగూడెం మండలంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ వైసీపీ బీసీలకు పెద్ద పీట వేస్తోందని జగన్ నా బీసీలు అని చెబుతూ తడిగుడ్డతో బీసీల గొంతు కోస్తున్నాడని ఆరోపించారు. పేరుకు బీసీలకు మంత్రిపదవులు కానీ పెత్తనం అంతా తన సొంత సామాజికవర్గాల సామంత రాజులకే అని అన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీల నేతలను తిట్టడానికి తప్ప తమ శాఖలకు రివ్యూ చేయడానికి కూడా వారు పనికి రాకుండా చేస్తున్నారని విమర్శించారు. ఇది మరో మారు నిన్నటి సంఘటనతో రుజువైందని కర్నూలు వైసీసీ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ బీసీలకు వైసీపీలో ఎలాంటి అవమానాలు ఎదురవుతన్నాయో చాలా



భారంతో చెప్పిన విషయాన్ని గమనించాలన్నారు. కర్నూలు ఎం.పీ డాక్టర్ సంజీవ్‌కుమార్, పెనుమలూరు ఎమ్మెల్యే కొలను పార్థసారధిలు ఆవేదన, ఆరోపణలను ఆయన గుర్తు చేశారు. చిట్రోజు తాతాజీ మాట్లాడుతూ బీసీలకు ఒక్క తెలుగుదేశం పార్టీలో మాత్రమే గుర్తింపు ఉందన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు కొంచాడ ప్రసాద్, వీరమళ్ళ పోసిబాబు, పులపాకుల విజయ తదితరులు పాల్గొన్నారు.

# డాంగేనగర్‌లో ముగ్గుల పోటీలు


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డాంగే నగర్ అంబేద్కర్‌సెంటర్‌లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మగ్గుల పోటీలు నిర్వహించి, సాంప్రదాయ విలువలను తెలియపరిచే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. సీఐ రాజేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో జూదక్రీడల వైపు యువత మొగ్గు చూపుతూ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారన్నారు. అనంతరం న్యాయనిర్ణేతలుగా ఉమర్ ఆలీ, త్రిపుర రమేష్‌లు వ్యవహరించారు. యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవాధ్యక్షుడు



నేలప్రోలు ప్రభాకరరావు, అధ్యక్ష, కార్యదర్శులు కే.లక్ష్మణరావు, పటాన్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# గారపాటి చౌదరి గెలుపునకు కృషి చేస్తా....!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో ఏలూరు ఎం.పీగా పోటీలో నిలబడనున్న గారపాటి సీతారామాంజనేయులు గెలుపు ఖాయమని, ఏలూరులో మూడు నెలల పాటు ఉండి గారపాటి చౌదరి గెలుపునకు కృషి చేస్తానని సినీ గేయ రచయిత అనంతశ్రీరామ్ సంచలన ప్రకటన చేశారు. గురువారం జంగారెడ్డిగూడెంలో తపన ఫౌండేషన్ సహకారంతో జేఆర్‌జీ సిటీకేబుల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతశ్రీరామ్ మాట్లాడుతూ 15 ఏళ్ళుగా తాను సంపాదించిన సంపదతో నిస్వార్థంగా తపన ఫౌండేషన్ ద్వారా సేవ చేస్తున్న గారపాటి చౌదరిని, ఆయన జీవితాన్ని చూసి తనకు



స్ఫూర్తినిచ్చిందని, మనం చేయలేని పనులు ఇతరులు చేస్తున్నప్పుడు వారికి అండగా నిలవాలన్నారు.

# ఆదర్శనీయుడు బి ఆర్ అంబేద్కర్ :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జనవరి 11ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయుడని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు.డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ గురువారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ప్రారంభించారు. అంబేద్కర్ జీవితంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కలెక్టరేట్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి.గణపతిరావు, జిల్లా ట్రైబల్ అధికారి డి.పుష్పరాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్లు జిల్లెళ్ళ సత్య సుధామ, సిహెచ్ మంగరాజు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కె. రాజారావు, నాయకులు పాలపర్తి జోన, కె సి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే పైలట్ ప్రాజెక్టు తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి - జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి



భీమవరం జనవరి 11 ప్రభాతవార్త :గురువారం జిల్లా జాయింటు కలెక్టర్ ఛాంబరులో తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి, 12 వ తేదీ శుక్రవారం నోటిఫికేషన్ జారీ తదితర అంశాలపై ఆర్డీవో కె చెన్నయ్య, జిల్లా సర్వే అధికారి కె జాషువా, సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ దేశంలోనే పైలట్ ప్రాజెక్టు క్రింద తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే పూర్తి అవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,మొత్తం టీమ్ ను అభినందించారు. పూర్తయిన దస్త్రాలను, మ్యాప్ లను పరిశీలించి ఆయన సంతృప్తి చేశారు. 12 వ తేదీ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. చెన్నెయ్య, జిల్లా సర్వే అధికారి కె జాషువా, పురపాలక సంఘం కమీషనరు డా.ఏ శామ్యూల్, తహాశీల్దారు యస్ శివ శంకర్, జిల్లా కలెక్టరేటు ల్యాండు తహాశీల్దారు సి హెచ్ రవికుమార్, సహాయ సిటీ ప్లానర్ జి సీతారామ్, మండల సర్వేయరు ఆర్ రామ కృష్ణ, ఐటి టీమ్స్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కేదరీ ఘాట్ ను అభివృద్ధి చేయండి



పోడూరు, జనవరి 11,ప్రభాతవార్త: మండలంలోని తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజును సిద్ధాంతం గ్రామం నుంచి వచ్చిన ఎం వి ఎస్ హరిప్రసాద్, ధార్లంక మారుతి సూర్య గణప్రసాద్, గోనుగుంట్ల ప్రసాద్ కిరణ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్ధాంతం కేదారి ఘాట్ ప్రాంతాన్ని అభివృద్ధి కొరకు సహకరించవలసిందిగా ఎమ్మెల్యే రంగనాథరాజును కోరారు.

## ముగ్గుల పోటీలు వల్ల మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుంది: ఎమ్మెల్యే నిమ్మల




పోడూరు, జనవరి 11,ప్రభాతవార్త: ముగ్గుల పోటీలు వల్ల మహిళల్లో సృజనాత్మకత, పోటీతత్వం పెరుగుతుందనే ఉద్దేశంతోనే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించామని పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం మండల స్థాయిలో జిన్నూరు లో దేవళ్ల ప్రసాద్ ఇంటి ప్రాంతంలో మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు, రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యే కప్ వాలీబాల్ పోటీలో నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో విజేతలు 14వ తేదీన జరిగే ముగింపు సభ రోజున నియోజకవర్గ స్థాయిలో జరిగే ముగ్గులు పోటీలకు అర్హులు అన్నారు. మహిళలందరూ కుటుంబ సమేతంగా ముగింపు సంబరాలకు రావాలంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు పోటీలో మొత్తం 52 మంది పాల్గొనగా ఏడుగురు వరుసగా బొబ్బిలి ఇందు, శీలం వెంకట పద్మావతి, దొమ్మేటి పార్వతి, లంకలపల్లి సునీత, వాకపల్లి సావిత్రి, కొండేటి శ్రీజ, దొమ్మేటి రేవతి లు విజేతగా నిలిచారు. పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ ధర్మారావు ఫౌండేషన్ తరపున చీర, ప్లాస్టిక్ డబ్బాను ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా అందించారు.

# 13 నుంచి శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలు

## - 28 రోజులపాటు ఉత్సవాలు .. -ఫిబ్రవరి 9న అన్న సమారాధన

భీమవరం జనవరి 11ప్రభాతవార్త : భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 60వ జాతర మహోత్సవాలను ఈనెల 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 13వ తేదీన మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చే అమ్మవారి గ్రామోత్సవము సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామలచే ఉత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 9న అన్న సమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది సుమారు రూ 85 లక్షల వ్యయంతో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం చుట్టూ ప్రత్యేక లైటింగ్ సెట్టింగ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే 20 పౌరాణిక నాటకాలు, 4 బుర్రకథలు, 7 హరికథలు, 13 సంగీత విభావరి, మ్యూజికల్ నైట్స్, 13 కూచిపూడి నృత్య



ప్రదర్శనలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయనున్నారు. అనంతరం ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు తుటారపు ఏడుకొండలు, రామాయణం గోవిందరావు, కొప్పుల సత్తిబాబు, రామాయణం చిన్నారి, కట్టా కొండ, నరహరిశెట్టి సూర్యనారాయణ, రామాయణం శ్రీనివాసరావు, మానే తేజ, అప్పన రామకృష్ణ, ఆకుల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ సేతు వంతెన నిర్మాణంలో ఎస్ ఆర్ కె ఆర్ పూర్వ విద్యార్థి



భీమవరం జనవరి 11 ప్రభాతవార్త దేశంలోనే ప్రతిష్టాకరమైన ముంబైలో అతి పొడవైన సముద్రం పై నిర్మించిన 22 కిలోమీటర్ల అటల్ సేతు వంతెన నిర్మాణంలో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి గొట్టుముక్కల వి ఆర్ రాజు నిర్మాణంలో పాలుపంచుకున్నారని కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వపు హెడ్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఈ నెల 12వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల చేతుల మీదగా దానిని ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే నిర్మాణ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనలో పేరెన్నిక గన్న సంస్థ" ఏ ఈ కం." సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న విఆర్ రాజు అయిన పర్యవేక్షణలోని సంస్థ అటల్ సేతు బ్రిడ్జి నిర్మాణంలో పాలుపంచుకుందని ఈ మేరకు వి ఆర్ రాజు తన కళాశాల అధ్యాపకులకు సమాచారం అందించి ఆనందాన్ని పంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది తమ కళాశాలకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. ఇప్పటికే తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు ప్రతిష్టాకరమైన పోలవరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ మిషన్ భగీరథ ప్రాజెక్టుల్లో ప్రధాన భూమికలు పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం గర్వించే నిర్మాణాల్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు భాగస్వామ్యం కావటం తమ కళాశాలకు అందుతున్న అరుదైన గౌరవంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విఆర్ రాజుకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజులు అభినందనలు తెలిపారు.

## డా. బిఆర్.అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దూలం

ప్రభాతవార్త–ఏలూరు : భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి భారతదేశంలో పునాది వేసిన ఏకైక వ్యక్తి డా. బిఆర్.అంబేద్కర్ అని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయంపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. డా.బిఆర్. అంబేద్కర్ వంటి మహానేత జీవత చరిత్ర ఆయన




సమాజానికి చేసిన సేవలను ప్రతిఒక్కరూ తెలుసుకోవల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా బిసి నాయకులు ఘంటా ప్రసాదరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె.ఖాజవలి, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..జగనన్న తోడు : కలెక్టర్ వెంకటేష్

## -8వ విడతలో 16,289 మంది లబ్దిదారులకు రూ. 17.23 కోట్లు వడ్డీ లేని రుణాలు

ప్రభాతవార్త–ఏలూరు : జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్దిదారులకు ఒకోక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.17.23 కోట్లు లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం జగనన్న తోడు పథకం 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించినవారికి సంబంధించిన వడ్డీ రాయితీని కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమచేసే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. అనంతరం చిరువ్యాపారులకు వడ్డీలేని రుణాలు, వడ్డీ రియింబర్స్ మెంట్ నమూనా చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారి ఉపాధికి ఊతంగా జగనన్న తోడు నిలుస్తోందన్నారు. జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్దిదారులకు ఒకోక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.17.23 కోట్లు లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 26,339 మంది లబ్దిదారులకు రూ. 65.62 లక్షలు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్దిదారులకు జమ చేయడం



జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు సాంప్రదాయ వృత్తులవారికి జగనన్న తోడు అపన్న హస్తంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారం చేసుకొనే వారికి ఈ పథకం కింద అండగా నిలుస్తోందని తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి వడ్డీలేని రుణాలు పొందవచ్చన్నారు. చిరు వ్యాపారులు ఇతరులపై ఆధారపడి అధిక వడ్డీల భారిన పడకుండా స్వయం ఉపాధితో వారి జీవించే విధంగా వడ్డీని ప్రభుత్వమే భరిస్తూ జగనన్న ప్రభుత్వం వారికి అండగా నిలబడుతూ ఆర్థిక భరోసా అందిస్తుందన్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న తోడు ద్వారా అందిస్తున్న రూ.10 వేల రుణం ద్వారా చిరువ్యాపారుల్లో ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. చిరువ్యాపారులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నేరుగా ఈ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 1817 మంది లబ్దిదారులకు రూ.1.93 కోట్లు రుణంగా అందించగా, వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 1092 మందికి రూ.3.73 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు.

# అడబాలకు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఘన నివాళులు


పెనుమంట్ర–ప్రభాతవార్త :ఆచంట మండలం కరుగోరిమిల్లి గ్రామానికి చెందిన సాక్షి మీడియా ప్రతినిధి అడబాల యజ్ఞ విజయ్ కుమార్ అనారోగ్యంతో భీమవరం ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు వారి నివాస గృహానికి విచ్చేసి వారి భౌతికకాయానికి పుష్పమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను . ఓదార్చారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎం.సి చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ ఛాంబర్ అధ్యక్ష్యులు సుంకర సీతారాం, ఇంఛార్జిలు ముత్యాల నాగేశ్వర రావు, మొల్లేటి రామకృష్ణ



,జర్నలిస్ట్ లు ముత్యాల షన్ముఖ్, వెలగల రామ కృష్ణ రెడ్డి, బెజవాడ ఉపేంద్ర, ఇలి అబ్రహం, నలిమిల్లి రామరెడ్డి, గంగోలు విజయ కుమార్, తానేటి శేఖర్, ఆచంట నియోజకవర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ తదితర విలేకరులు సంతాపం వ్యక్తం చేశారు.

# దుబాయిలో ఆంధ్రా అబ్బాయికి గిన్నిస్ బుక్ లో చోటు

పెనుమంట్ర–ప్రభాతవార్త : ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన మేడపాటి సీతా శ్యామ్ మోహన్ రెడ్డి దుబాయ్ మున్సిపాలిటీలో సీనియర్ మెయింటినెన్స్ ఇంజనీర్ గా పది సంవత్సరాలు నుండి పనిచేస్తున్నారు. వీరికి దుబాయిలో అరుదైన గౌరవం దక్కింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కారు. వీరి బృందం పొడవైన బ్రెయిలీ హ్యాండ్ రైల్ 319.11 మీ (1046 అడుగులు 11.38 అంగుళాలు) హ్యాండ్ రైల్ నిర్మించి అందులకు సులువుగా పట్టుకుని నడిచే విధంగా దుబాయ్ మునిసిపాలిటీ (యూఏఈ), సీతా శ్యామ్ మోహన్ (భారతదేశం)తో సంయుక్తంగా కలిసి తయారుచేసి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో సెక్షన్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్లా బిన్ స్లిమ్ గౌరవ ప్రధానం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. పలువురు స్నేహితులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.






# అరుదైన ఖనిజాల పరిశోధనలు చేస్తూ..

**కరకు రాళ్లను చూసి కఠినమైనవి అనుకుంటాం కానీ.. కాలాన్ని తట్టుకొని.. భూమిగుట్టు విప్పేవి అవే కదా! అవని లోతుల్లో దాగిన అరుదైన ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ.. ఎన్జీఆర్ఐ (నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)లో భూవిజ్ఞాన శాస్త్రవేత్తగా రాణిస్తున్నారు డాక్టర్ మాణిక్యంబ. ప్రతిష్ఠాత్మక ఎస్‌జిఎటి అవార్డు అందుకున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం...**

నా చుట్టూ పరిశోధనల ప్రపంచం దాన్ని చూశాక. నాకూ ఆ దిశగా అడుగులు వేయాలనిపించింది. అలా పెళ్లయ్యాకనే శాస్త్రవేత్తనవ్వాలనే ఆలోచన మొలకెత్తింది. మాది పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం. నాన్న సూర్యనారాయణ జెడ్పి స్కూల్‌లో ఉపాధ్యాయుడు. అమ్మ యశోద. మేము నలుగురం. అన్నయ్య, నేను, ఇద్దరు చెల్లెళ్లు. పదో తరగతి వరకు మా ఊరి పక్కనున్న చాగల్లులో చదివా. నర్సాపురంలో బిఎస్సీ ఆఖరి ఏడాదిలో ఉండగా పెళ్లయ్యింది. మావారు లక్ష్మీనరసింహారావు ఉమ్మడ సైన్స్ అకాడమీలో అసిస్టెంట్ సెక్రటరీ. ఆయన ప్రోత్సాహంతోనే ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివి ఎన్జీఆర్ఐలో తాత్కాలిక ఉద్యోగినిగా చేరా. అక్కడి జియోకెమిస్ట్రీ ల్యాబోరేటరీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేశా. ఆ సమయంలో చుట్టూ ఉన్న వాతావరణం నన్ను బాగా ప్రభావితం చేసింది. అక్కడ పరిశోధనలు చేస్తున్న వారిని చూశాక నాకూ రిసెర్చ్ చేయాలన్న కోరిక కలిగింది. మనసులో మాట చెబితే.. ఎన్జీఆర్ఐలోనూ, ఇంట్లోనూ ప్రోత్సాహం లభించింది. దాంతో ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డిలో చేరా. ఓ పక్క బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో పనిచేస్తూనే.. మరోపక్క పరిశోధనలకు అవసరం అయిన ఫీల్డ్ విజిట్స్ కూడా చేసేదాన్ని. అలా బ్యాండెడ్ ఐరన్ ఫార్మేషన్ అంశంపై పిహెచ్‌డి చేసి ఎన్జీఆర్ఐలో శాస్త్రవేత్తగా మారా. ఆ సమయంలో ఈ రంగంలో మహిళల సంఖ్య చాలా తక్కువ

**భూమిపొరల్లో..** శిలలపై పరిశోధనలు అంత తేలికైన విషయం కాదు. ముఖ్యంగా ఖనిజాలుండే చోట్లకి స్వయంగా వెళ్లి పరిశోధనలు చేయాలి. ఎత్తైన పర్వతాలు, కొండలు ఎక్కి దిగాలి. అక్కడుండే శిలల్ని లోతుగా అధ్యయనం చేయాలి. అనుకున్న శిలలు లభిస్తే.. అక్కడి నుంచి మా పరిశోధన మొదలవుతుంది. వాటిని ల్యాబ్‌కి చేర్చి.. వాటిలోని రసాయన సమ్మేళనాల వివరాలు తెలుసుకుంటాం. ముఖ్యంగా ఏ కాలం నాటివో తెలుసుకోవాలంటే అపారమైన అనుభవం కావాలి. గోధుమరంగులో సన్నని గీతలున్న (బ్యాండెడ్ ఐరన్ ఫార్మేషన్స్) శిలలపై చేసిన పరిశోధనలు నాకు గుర్తింపుని తెచ్చిపెట్టాయి. అవి వట్టి శిలలు కావు. ఇనుముతో నిండినవి. కర్ణాటకలోని సండూర్ ప్రాంతంలో ఏర్పడ్డ ఈ రాళ్లు ప్రీకాంబ్రియన్ యుగానికి చెందినవి. క్లుప్తంగా చెప్పాలంటే భూమి ఏర్పడ్డ తొలినాళ్లలోనివి అనుకోవచ్చు. ఆ కాలంలో అంత ఆక్సిజన్ ఎలా లభ్యమైంది? ఈ అన్వేషణలో బంగారం కూడా దొరుకుతుందా. ఇలా సాయి పరిశోధనలు. నా కష్టం వృథా పోలేదు. ఎన్నో అరుదైన విషయాలు నా పరిశోధనల్లో తెలిశాయి. 1995లో ఎర్త్ సైన్సెస్ విభాగం నుంచి సిఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్) యంగ్ సైంటిస్టు అవార్డుతో సత్కరించింది. ఆ తర్వాతా పరిశోధనలు ఈ ప్రీకాంబ్రియన్ శిలలపైనే సాగించా. ధార్వాడ్, సింగ్‌భూమ్. బుందేల్‌ఖండ్, గద్వాల్, భువనగిరి, కదిరి, చిత్రదుర్గ, షిమోగా, బస్తర్, కృష్ణా-గోదావరీ పరివాహక ప్రాంతాల్లోని అరుదైన శిలల్ని గుర్తించి, పరిశోధనలు సాగించా. 'శ్రమ ఎక్కువ కదా.. ఇబ్బంది అనిపించడం లేదా అంటారు చాలామంది. ఇష్టపడి చేసే పనికదా కష్టంగా అనిపించదు' అంటాను. ఫలితాలు అనుకున్నట్టుగా రానప్పుడు నిరాశపడిన సందర్భాలూ ఉన్నాయి. అయినా మళ్లీ ముందడుగు వేసేదాన్ని. నా పరిశోధనా ఫలితాలు 130కిపైగా అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురితమయ్యాయి. 12 మందికి పిహెచ్‌డి చేసేందుకు మార్గనిర్దేశం చేశాను. అమ్మాయిలు ధైర్యంగా ఈ రంగంలోకి రావాలన్నదే నా కోరిక. ❑

# 27వ పాశురం

## తిరుప్పావై



కూడారై వెల్లుమ్‌శీర్ గోవిన్దా! ఉందన్నై
ప్పాడి పఱైకొణ్డు యామ్ పెఱు శమ్మానమ్
నాడుపుకళుమ్ పరిశినాల్ నన్దాక,
శూడగమే యెన్ఱనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్‌తు ముళంగై వళివార
కూడియిరున్దు కుళిర్‌న్దేలో రెమ్బావాయ్॥

ఇరవై ఏడవ పాట
క్రూరుడైనను నినుకూడి సేవింపకోరు

గోపాల నీ గొప్ప మహిమ చేత
గోవింద నిను కొలచి గొప్ప వరములపొంది
లోకమంతట ఖ్యాతిగాంచినాము
చేతగాజులు తొడిగి, చెవులకమ్మలు తొడిగి
అరవంకీలు తొడిగి, హారముల తొడిగి
కాలగజ్జెలు తొడిగి కడియముల తొడిగి
పట్టు వస్త్రము కట్టి ఆపైన పాల అన్నము వండి
నెయ్యి మోచేయి కారునట్లు ఆరగించి ఆడిపాడి
కలసి ఉండాలి ఇకపైన కృష్ణ మనము
లోకులందరు మా గొప్పతనము మెచ్చుచుండ
మేము నోచిన మా నోము పండుచుండ!

**భావం:** శత్రువులను జయించు వాడా, కళ్యాణ గుణ సంపదలు కలవాడా, గోవిందాయను నామము గలవాడా, 'పర'యను సాధనము పొందుతాము. లోకమంతయు ప్రశంసించు మాదిరిగా మాకు ఈ వస్తువులిమ్ము. చెవులకు దిద్దులు, చేతికి కంకణములు, దండకడియములు అనేక రకములైన ఆభరణములు మాకుండాలి. అందమైన వస్త్రములుండాలి. రుచికరమైన పరమా న్నము, పాలతో నెయ్యి బాగా వేసి మోచేతిదాకా కారునట్లుండవలెను. నీతో కలిసి ఆరగించాలి. అదే మాకు సుఖము. సంతోషము అంటూ గోపికలు తమ ప్రతిఫలమును తెలుపుతున్నారు.

**ఫలం:** జనన, మరణ ఝంఝూటం తప్పటం కొరకు ❑



# దేశ, విదేశాలకు పండుగ పార్సిల్..

**'నాకు అమ్మమ్మ చేసే గట్టి అరిసెలే కావాలి. అవి ఎక్కడైనా దొరుకుతాయేమో చూడమ్మా.. అమ్మాయి డిమాండ్ 'అత్తమ్మా.. నాకయితే ఆత్రేయపురం పూతరేకులు.. అల్లుడుగారి రిక్వెస్ట్. నాన్నమ్మ.. అప్పుడొచ్చినప్పుడు వెన్న ఉండలు పెట్టావు చూడు. అవి పంపవూ.. ముద్దుల మనవరాలి కోరిక. ఇవన్నీ పంపే అమ్మమ్మలూ నానమ్మలూ ఉంటే సరేసరి. ఏ కారణంవల్లో వాళ్లు లేకున్నా, ఒకవేళ ఉన్నా వాళ్లకంత ఓపికా తీరికా లేకపోతేనో.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే విదేశాల్లో ఉన్నవాళ్లకీ తమవైన సంప్రదాయ పిండివంటల్నీ పొరుగు రాష్ట్రాల రుచుల్నీ ఆస్వాదించే వెసులుబాటును కల్పిస్తున్నాయి కొన్ని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు..**

సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు.. తెలుగు లోగిళ్లలో సందడే సందడి. నేతి అరిసెలూ చేతిచెక్కలూ నువ్వుల లడ్డూలూ కారబ్బూందీలూ కజ్జికాయలూ సకినాలూ.. ఇలా రకరకాల



పండివంటలు నోరువులూరిస్తుంటాయి. ఇంట్లో చేసుకోలేనివాళ్లు దుకాణాల్లో కొనుక్కునైనా ఆ రుచుల్ని ఆస్వాదిస్తారు. అయితే ఇంటికి దూరంగా విదేశాల్లో నివసిస్తున్నవాళ్లకు సైతం ఈ సంప్రదాయ రుచుల్ని అందిస్తున్నాయి ఆహార్, ఊర్ల, నేటివ్‌స్పెషల్, పిక్‌యువర్‌కార్ట్.. వంటి ఆన్‌లైన్ దుకాణాలు. సంప్రదాయ పిండివంటల్ని అందించే స్వగృహాఫుడ్స్, మిఠాయిషాపులు, ఆన్‌లైన్ వెబ్‌సైట్లు దేశవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అయితే కొన్ని రకాల స్వీట్లూ స్నాక్సూ లేదా పచ్చళ్లూ కారాలూ పొడులూ కొన్ని ప్రాంతాల్లో చేస్తేనే బాగుంటాయి. అలాగే మాడుగుల హల్వా, బందరు లడ్డూ, తాపేశ్వరం కాజా, అమలాపురం బెల్లం జీడీ, సర్పవరం మామిడితాండ్ర.. వంట ఇసిగ్నేచర్ వెరైటీలూ ఉంటాయి. వీటిని ఆయా షాపుల నుంచే తెప్పించి మరీ ఎన్నారైలకు పార్సిల్ చేస్తున్నాయి కొన్ని వెబ్ దుకాణాలు.

**వండిస్తూ.. ప్యాక్ చేస్తూ...** దూరాన ఉండటంవల్ల కావచ్చు. పుట్టినూరినీ సొంతవాళ్లనీ మిస్సవుతున్నామన్న ఫీల్‌తోపాటు చిన్ననాటి రుచులూ సంప్రదాయ వంటకాల క్రేవింగ్స్ ఎన్నారైలకు కాస్త ఎక్కువనే చెప్పాలి. అదీ వాళ్లకి ఏదో ఒక షాపులోది అని కాకుండా ప్రత్యేకంగా ఆ ఊళ్లో చేసేదే కావాలని అడుగుతుంటారు. బిజీ జీవితంలో అవన్నీ తెప్పించి పంపే తీరిక అందరికీ ఉండటంలేదు. ఆ విషయాన్ని గ్రహించే ఇప్పుడు వాళ్లు కోరుకున్నవి నేరుగా పంపించే ఆన్‌లైన్ దుకాణాలు వెలుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆహార్ వెబ్‌సైట్‌నే తీసుకుంటే వీళ్లేమీ స్వీట్లు తయారుచేయరు.. మసాలాలూ దంచరు. ఆయా వంటకాలూ దినుసులకు ప్రాచుర్యం పొందిన ఊళ్లనుంచి వాటిని కొనుగోలు చేసి, జాగ్రత్తగా ప్యాక్‌చేసి మరీ పంపిస్తారు. ఉదాహరణకు బందరు, ఆత్రేయపురం, తాపేశ్వరం, మాడుగుల, వక్కలగడ్డ.. ప్రాంతాల నుంచి ఆయా మిఠాయిలూ స్నాక్స్‌తోపాటు పొడులూ కారాలూ వడియాలూ.. వంటివన్నీ తెపి ఊపంచి పంపిస్తారు. కోయంబత్తూరుకి చెందిన ఊర్ల సంస్థ సైతం జిఐ ట్యాగుని సొంతం చేసుకున్న శ్రీవిల్లిపుత్తూరు పాలకోవా, తిరునెల్వేలి హల్వా.. ఇలా తమిళనాట ప్రాచుక్యం పొందిన వాటితోపాటు తెలుగిళ్లలో వండుకునే రిసెలు, గవ్వలు.. వంటి అన్ని రకాల వంటకాల్నీ అందిస్తుంది. దాంతో సముద్రాలు దాటెళ్లినా తమకెంతో ఇష్టమైన చిన్ననాటి సంప్రదాయ మిఠాయిల్నీ స్నాక్స్‌నీ ఇష్టంగా తింటున్నారు వెన్నారైలు. నేటివ్‌స్పెషల్ కూడా తమిళ, తెలుగు ప్రాంతాలకు చంఎదిన వంటకాల్ని ప్రత్యేకంగా పండించి మరీ పంపిస్తుంది. హైదరాబాద్‌లోన ఇపిక్‌యువర్‌కార్ట్, చెన్నైకి చెందిన 24 చక్ర.. వంటి వెబ్‌సైట్‌లు అయితే ఆయా నగరాల్లోని ప్రముఖ స్వీటుషాపుల నుంచి ఎన్నారైలకు కావాల్సినవి కొని పార్సిల్ చేస్తాయి. పోతే, మిరియాలగూడ కేంద్రంగా పనిచేస్తున్న మామ్స్‌స్నాక్స్‌బాక్స్ కూడా అన్ని రకాల పిండివంటల్నీ పచ్చళ్లనీ వడియాల్నీ ఎంచక్కా ప్యాక్ చేసేస్తుంది. కాబట్టి ఒకప్పటిలా తమకు కావాల్సిన రుచులకోసం ఎన్నారైలు వృద్ధులైన అమ్మానాన్నల మీదో ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఉండే బంధువులమీదో ఆధారపడకుండా రాజాలా కోరినవి ఆన్‌లైన్లో ఆర్డరు పెట్టుకుంటే ఒక్క పండుగనేముందీ.. ఏ సందర్భాన్నయినా సంప్రదాయ వంటకాలతో ఎంజాయ్ చేయొచ్చన్న మాట. ❑

# తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా..



**ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు. క్రమంగా ఈ అలవాటే వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు.**

1. అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి. రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు. దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి.
2. పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందో కూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు. ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.

# పిల్లలను నేర్చుకోనివ్వండి..



సైకిల్ పట్టుకుంటే.. పడి పోతారని భయం.. తెలిసినవాళ్లతో వెళతామంటే ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనన్న కంగారు. ఇలా ప్రతిదానికీ భయపడు తోంటే పిల్లలు నేర్చుకునేదెలా? దీన్ని 'ఓవర్ కేరింగ్' అంట న్నారు నిపుణులు. ఇది మేలు చేయకపోగా.. వాళ్లకి చేటు చేస్తుంది కాబట్టి.. 'వాళ్ల భవిష్యత్తు కోసమే.. అని మనమెంత వాదించినా.. ఈ తీరు అంతర్లీనంగా పిల్లలు స్వతంత్రంగా ఆలోచించే శక్తిని తగ్గిస్తుంది. ప్రతిదానికీ దెబ్బలు తగులుతాయి. నీకు రాదు. అమ్మో ప్రమాదం అని వాళ్లనలా ఆపేస్తోంటే.. భవిస్యత్తులో కొత్తది నేర్చుకోవాలన్న తెగువ, ధైర్యం వారిలో ఏర్పడదు. వీటికి బదులుగా జాగ్రత్తలు చెబుతూ ప్రోత్సహిచండి. కొన్ని రోజులు వెంట ఉంటే సరి. మీరున్నారన్న ధైర్యంతో ముందడుగేస్తారు. మీ జాగ్రత్తలతో నేర్చుకునే ప్రక్రియ కూడా సులువవుతుంది.

**మీరే అన్నీ చెప్పొద్దు...** వీళ్లతో సావాసం వద్దు అని పిల్లలకు చెబుతున్నారా? అలా చేయొద్దు. బదులుగా ఆ వ్యక్తిలో ఉన్న చెడు లక్షణం ఏంటో చెప్పండి. అలా ప్రవర్తిస్తే వాళ్ల గురించి ఏమనుకుంటారో చెబితే ఆ ప్రవర్తనకు దూరంగా ఉంటారు. ఇక స్నేహం సంగతంటారా? అది వారికే వదిలేయండి. అన్ని నిర్ణయాల్లో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషిస్తే పిల్లలు సొంతంగా నిర్ణయం తీసుకోగలిగే నైపుణ్యాలను పొందలేరు. పైగా జీవితంలో ఎప్పుడైనా సమస్యలెదురైతే ఎలా సాగాలో తెలియక సతమతమవుతారు. .. వంత పాడకండి... నేనుంటే వాడినో కంట కనిపెట్టుకుంటా .. చాలామంది తల్లిదండ్రులు అనే మాటే ఇది. మనముంటే భద్రంగా చూసుకుంటామన్న మాట వాస్తవమే కానీ.. ఏదైనా సందర్భంలో తోడు ఉండలేకపోతే? బంధువులు, స్నేహితుల వద్ద అప్పుడప్పుడూ వదలండి. ఎవరితో ఎలా ప్రర్తించాలన్నది తెలుస్తుంది. అలాగే..ఒక్కగానొక్క బిడ్డ అంటూ అతి గారాబం కూడా వారికి చేటే చేస్తుంది. తప్పుగా మాట్లాడినా.. పెద్దలను అగౌరవ పరచినా నీ ఇష్టం.. అంటూ వంతపాడొద్దు. సున్నితంగా అయినా కచ్చితంగా చెప్పాల్సిందే. లేదంటే పిల్లలతోపాటు ఈ అలవాటు కూడ పెరుగుతుంది. అప్పుడు ఒక్కసారిగా ఎవరైనా తన తీరు మార్చాలని ప్రయత్నిస్తే తట్టుకోలేరు. ఆత్మన్యూనతకీ లోనవుతారు. అందుకే మంచి చేస్తే పొగడటమే కాదు. తప్పు చేసినప్పుడు సరిచేయడమూ మన బాధ్యతే. ❑

# ముత్యాల ముగ్గు



17 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు
సరి చుక్కలు



వై. కల్యాణి
సూళ్ళూరు పేట
నెల్లూరు జిల్లా



23 చుక్కలు
3 వరుసలు
సరి చుక్కలు
3 వచ్చే వరకు



వి. స్నేహాలత
రామగుండం

# ఎలక్ట్రిక్ జాకెట్, బ్లాంకెట్

**చలిగాలులకు చిక్కకుండా నులివెచ్చదనాన్ని ఆస్వాదించ డానికి ఎన్నెన్నో ఆవిష్కరణ లొచ్చేశాయి. వాటిల్లో ఈ స్మార్ట్ కోటు, బ్లాంకెట్ కూడా ఉన్నాయి. అవెలా పనిచేస్తాయో చూద్దామా !**

**జాకెట్..** ఒక్కోసారి స్వెటర్ వేసుకున్నా చలి ఆగదు. ఇలాంటప్పుడు ఈ హీటెడ్ జాకెట్‌ని ఎంచుకోండి. దీని లోపల ఐదారు. చిన్న చిన్న బ్యాటరీలను అమరుస్తారు. ఒంటికి ఏ మాత్రం హాని కలగకుండా





మూడు పొరల మందంతో దీన్ని తయారు చేస్తారు. మనం ఎంచుకునే ఉష్ణోగ్రత స్థాయిని బట్టి మూడు నుంచి ఆరుగంటల పాటు ఈ వెచ్చదనం ఉంటుంది. కేవలం బటన్ సాయంతో హెచ్చుతగ్గులను నియంత్రించొచ్చు.

**బ్లాంకెట్..** చల్లదనానికి సరిగా నిద్రకూడా పట్టదు. ఇలాంటప్పుడు ఈ ఎలక్ట్రిక్ బ్లాంకెట్‌ను మంచం మీద పరచి ప్లగ్ పెట్టి వేడి చేయండి. మీకు కావాల్సిన వెచ్చదనాన్ని రిమోట్‌తో నియంత్రించుకోవచ్చు కూడా. ❑

# ఐల్యాండ్ రంగోలీ పళ్లాలు



సంక్రాంతిని వాకిళ్లని ముగ్గులతో నింపేస్తాం. వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి.. ముంగిళ్లు కళకళ్లాడేలా చేస్తాం. మరి పట్టణాలూ, నగరాల్లో ఆ పరిస్థితి ఉండదు కదా! పైగా ఇవన్నీ చేసేంత సమయమూ ఉండదు. కానీ 'ఐల్యాండ్ రంగోలీ'లు మనకి సమయం, స్థలం ఆదా చేస్తూ.. కావల్సిన సైజుల్లో, నచ్చిన డిజైన్లలో దొరుకుతున్నాయి. వీటిని ఉపయోగించడం చాలా తేలిక. రెడీమేడ్‌గా దొరికే ఈ రంగోలీ పళ్లాల్లో కావాల్సిన రంగులని నింపుకోవచ్చు. నీళ్లు కలిపి లిక్విడ్ రంగోలీలనూ వేసుకోవచ్చు. పండగ అయ్యాక శుభ్రం చేసి భద్రపరుచరుకోవడమూ సులభమై. భలే సౌకర్యంగా ఉన్నాయి కదా! ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.



## నాకురాని ఛాన్స్ కోహ్లీ, రోహిత్‌లకు వచ్చింది

### దక్షిణాఫ్రికా దిగ్గజం ఎబిడివిలియర్స్




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇవ్వడం తనకేమీ ఆశ్చర్యం లేదని దక్షిణాఫ్రికా క్రికెట్ వీరుడు ఎబిడివిలియర్స్ అన్నాడు. ఈపరిస్థితుల్లోనే తనకు దక్కని అవకాశం కోహ్లీ రోహిత్‌లకు దక్కిందని తెలిపాడు. అనుభవం కలిగిన కోహ్లీ, రోహిత్‌లను టి20జట్టులోకి తీసుకుని టీమిండియా మేనేజ్‌మెంట్‌మంచి పనిచేసిందని అన్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న ఎబి డివిలియర్స్ మాట్లాడుతూ కోహ్లీ, రోహిత్‌శర్మ టి20ల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదని ఈ ఇద్దరూ మరో ప్రపంచకప్ ఆడుతున్నందుకు సంతోషంగా ఉందన్నాడు. టి20 ప్రపంచకప్ గెలవాలంటే అత్యుతనతమ జట్టుతోనే బరిలోకి దిగాలని, కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ నేపథ్యంలో వస్తున్న విమర్శలను అర్థంచేసుకోవాలని ఈ ఇద్దరి రాకతో కొంతమంది యువకులకు అన్యాయం జరుగుతుందని అన్నాడు.

గత కొంతకాలంగా జట్టులోకొనసాగిన కుర్రాల్లు ఛాన్స్ కోల్పోతారని, కానీ అనుభవం కలిగిన ఆటగాళ్లతో టీమ్‌కు బలం పెరుగుతుందని అన్నాడు. ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్ అవసరాన్ని 20 ఏళ్లకుర్రాళ్లకు అర్థం అవుతుందని, తన కెరీర్‌లో ఇలాంటిపరిస్థితుల్లోనే అవకాశం రాలేదని, జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కానీ కోహ్లీ, రోహిత్‌లకు ఛాన్స్ వచినచందని, ఇది సరైన చర్యేకాకుండా తెలివైన నిర్ణయం కూడా అన్నాడు. సీనియర్ ఆటగాళ్ల జట్టులో ఉంటే గతంలో మాదిరే ప్రపంచకప్ విజయం కోసం శ్రమిస్తారని డివిలియర్స్ అన్నాడు.

## వేలం తర్వాత పవర్‌ఫుల్‌గా లక్నో సూపర్‌జెయింట్స్



**లక్నో:** ఐపిఎల్‌లోకి ప్రవేశిస్తూనే సంచలనం రేపిన కొత్తఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ రెండేళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌పై కన్నేసింది. వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ చేరిన ఆ జట్టు అదృష్టం కలిసిరాక ఫైనల్‌చేరలేకపోయింది. గత సీజన్‌లో కెప్టెన్ కెఎల్‌రాహుల్ గాయంతో జట్టుకు దూరం కావడం విజయావకాశాలను దెబ్బతీసింది. ఈక్రమంలోనే అప్‌కమింగ్‌సీజన్‌కోసం ఎల్‌ఎస్జీ శక్తివంతమైన జట్టుగా తయారవుతోంది. కోచ్ మెంటార్‌ను మార్చిన లక్నో దుబాయ్ వేదికగా జరిగినమినీ వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనేసింది. యువపేసర్ శివమ్‌మావికి 6.40 కోట్లు యువ ప్లేయర్ ఎం సిద్దార్థ్‌ను 2.40 కోట్లకు తీసుకుంది. ఇంగ్లండ్ వెటరన్‌పేసర్ డేవిడ్ విల్లేను రెండుకోట్లతో రాబట్టింది.

కోర్‌టీమ్ మొత్తాన్ని రిటైన్‌చేసుకున్న లక్నో బ్యాకప్ ప్లేయర్లను మాత్రమే వేలంలో కొనుగోలుచేసింది. ఆసీస్ మాజీ హెడ్‌కోచ్ జస్టిన్ లాంగర్‌పర్యవేక్షణలో ఐపిఎల్ 2024 ఆడనుంది. ఇకటీమ్ కాంబినేషన్ అంతా బాగున్నా అసలు సమరంలో ఎలా ఉంటుందన్నది చూడాలి. తుదిజట్టుపరంగా కెప్టెన్ కెఎల్‌రాహుల్, క్వింటన్ డీకాక్, దేవదత్‌పడిక్కల్, నికొలస్ పూరన్, కృనాల్‌పాండ్యా, మార్కస్ స్టొయినీస్, దీపక్‌హుడా,శివమ్‌మావి, మార్క్‌వుడ్, రవిబిష్ణోయ్, మోహిసిన్‌ఖాన్, యశ్‌ఠాకూర్‌లు ఉంటారు. ఇక వేలంలో అర్షిణికులకర్ణిని 20 లక్షలకు, ఆస్టన్‌టర్నర్‌ను కోటి, డేవిడ్ విల్లేను రెండుకోట్లు,మ హ్మద్ అర్షద్‌ఖాన్‌ను 20 లక్షలకు కొనుగోలుచేసింది.



## కోహ్లీతో పెట్టుకుంటే వార్ వన్‌సైడే!

### ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్

**లండన్:** ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో భారత్ టెస్టుసిరీస్ ఆడుతుంది. ఈనెల 25నుంచి మార్చి 11 వరకూ ఇంగ్లీష్‌జట్టుతో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ తలపడుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టేబుల్‌లో టాప్2లో స్థానాన్ని సుస్థిరంచేసుకోవాలంటే ఇరుజట్లకనఉ ఈసిరీస్ ఎంతో కీలకం అవుతుంది. మరోవైపు సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం ఏజట్టుకైనా కష్టతరమే. ఈక్రమంలోనే ఇంగ్లండ్ జట్టుకు మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్ పొరపాటున కూడా కోహ్లీని కవ్వించవద్దని, తమ యజట్టుకే నష్టం వస్తుందని హెచ్చరించాడు.

కోహ్లీతో ఏమీ మాట్లాడొద్దని, గతంలో మాకు స్పష్టంగా చెప్పారు. ఎందుకంటే ఆ తర్వాత మైదానంలో వార్‌వన్‌సైడ్ అన్నట్లుగా కోహ్లీరెచ్చిపోతాడని చెప్పాడు.గతంలో స్టీఫెన్‌ఫిన్ బౌలింగ్‌లో కోహ్లీ అద్భుతషాట్లతో బౌండరీలు సాధించాడు. తర్వాత కోహ్లీని స్టీఫెన్ కవ్వించాడు. దీనితో కోహ్లీ గర్జించాడు. మైదానం నలుమూలలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. స్టీవెన్ రెట్టింపుగా నష్టపోయాడు. ఇప్పటివరకూ విరాట్ వైట్‌బాల్‌క్రికెట్‌లోనే తన పోరుచూపించాడు. టెస్టుల్లో ఆతడి సత్తాను ఎవ్వరూ ఊహించలేరని గ్రేమ్‌స్వాన్ అన్నాడు.

## ఇంగ్లండ్‌కౌంటీలపై ఢిల్లీకేపిటల్స్ నజర్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌ఫ్రాంచైజీ ఢిల్లీ కేపిటల్స్ ప్రపంచ వ్యాప్తంగా తమ బ్రాండ్‌ను విస్తరిస్తోంది. ఇప్పటికే దుబాయ్, దక్షిణాఫ్రికా టి20లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్న డిసి సహ యజమాన్యం జిఎంఆర్‌గ్రూప్ ఇపుడు ఇంగ్లండ్‌లోని కౌంటీలపూ ఆసక్తిచూపుతోంది.అందుకోసం ముందస్తుచర్చలు కొనసాగిస్తోంది. హాంప్‌షైర్ జట్టులో షేర్లను కొనుగోలుచేసే ప్రయత్నాలను ముమ్మరంచేసినట్లు తెలుస్తోంది. కౌంటీ క్రికెట్ క్లబ్‌లో మెజార్టీ వాటాదారు రాడ్‌బ్రాన్స్‌గ్రోవ్ ఈజట్టుకు మాజీ ఛైర్మన్ అయిన రాడ్‌నుంచి స్టాక్‌ను కొనుగోలుచేసేందుకు ఇప్పటికే ముందస్తు చర్చలుజరిగాయి. హాంప్‌షైర్‌లో భాగస్వామి అయ్యేందుకు జిఎంఆర్‌గ్రూప్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకవేళ ఈ డీల్‌కుదిరితే విదేశీ ఫ్రాంచైజీ యాజమాన్యం కిందకువెళ్లిన తొలి ఇంగ్లండ్ కౌంటీ జట్టుగా హాంప్‌షైర్‌నిలుస్తోంది. ఇంగ్లండ్ హండ్రెడ్ టోర్నమెంట్‌కు విపరీతమైన ఆదరణ ఉంటుంది.

ఇపుడు కౌంటీల్లోకి అడుగు పెట్టడం వల్ల ఐపిఎల్‌లో సొంతంగాప్లేయర్లను ఏర్పాటుచేసుకునే ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు కౌంటీ జట్టుకు స్టాక్‌ను 50శాతంవరకూ విక్రయించుకునేం దుకు అవకాశం కల్పించింది.



## స్టీవ్‌స్మిత్ ఆటకు జకోవిచ్ ఫిదా!

**బ్రిస్బేన్:** ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌కు టెన్నిస్ దిగ్గజం సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ సలాం కొట్టాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ టెన్నిస్ స్కిల్స్ చూసి జకోవిచ్ షాక్ అయ్యాడు. ఆతనితో సరదాగా టెన్నిస్ ఆడిన జకోవిచ్ స్మిత్ టెన్నిస్ నైపుణ్యానికి ఫిదా అయ్యాడు. సూపర్ ఫుట్‌వర్క్‌తో స్టీవ్ స్మిత్ పాయింట్ సాధించడంతో విస్తుపోయిన జకోవిచ్ కోర్టులోనే ఆతడికి స్టాండింగ్‌ఒవేషన్ ఇచ్చాడు. జనవరి 14నుంచి ఆసీస్ ఓపెన్‌ప్రారంభం అవుతోంది. ఈ ఇద్దరు సూపర్‌స్టార్లు ఒక ఛారిటీ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పవర్‌ఫుల్ సర్వీస్‌ను ఎదుర్కొన్న స్మిత్ సూపర్ ఫుట్‌వర్క్‌తో బంతిని నెట్‌పైనుంచి దాటించాడు. స్మత్ కొట్టిన సాట్‌కు జకోవిచ్‌వద్ద జవాబులేదు. వెంటనే స్మిత్‌కు జకోవిచ్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు. ఆ తర్వాత టెన్నిస్‌కోర్టులోనే జకోవిచ్ బ్యాటింగ్‌చేసాడు. కానీ స్మిత్‌లా ఆకట్టుకోలేకపోయాడు. కనీసం బంతిని బ్యాట్‌తో టచ్‌కూడా చేయలేకపోయాడు. బ్యాట్‌తో తనకు ఆడటం రాలేదనిటెన్నిస్ రాకెట్‌తో క్రికెట్ ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా జకోవిచ్‌ఆసీస్ ఓపెన్ ఆడనున్నాడు. ప్రీక్వార్టర్‌లో తొలి మ్యాచ్ ఆడతాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జకోవిచ్ క్వార్టర్‌లో స్టెఫనోస్ సిట్సిపాస్‌తో తలపడే అవకాశం ఉంది. ఈ ఏడాది అన్నిటోర్నీల్లో గెలిచిన జకోవిచ్ పారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్‌మెడల్‌సాధించే పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు స్టీవ్‌స్మిత్ వెస్టిండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆసీస్‌జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ప్యాట్‌కమిన్స్‌కు రెస్ట్ ఇవ్వడంతో ఆతడికి కెప్టెన్సీ దక్కింది.

## టీమ్ కాంబినేషన్‌కోసమే ఆముగ్గురిని పక్కనపెట్టాం


### సంజూ,ఆవేశ్, యశస్విలపై కెప్టెన్ రోహిత్‌శర్మ



**మొహాలి:** 3టి20ల సిరీస్‌లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న తొలి టి20లో టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈనిర్ణయం వెనుక ప్రత్యేకకారణం ఏమీ లేదని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. పిచ్‌చూసేందుకు బాగుందనిఅన్న రోహిత్ పెద్దగా మారే ఛాన్స్‌లేదన్నాడు. టీమ్‌కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్‌యాదవ్‌లను పక్కనపెట్టామన్నాడు. మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నామని, ఇందుకు కచినచతమైన కారణం ఏమీ లేదని, పిచ్‌బాగుందని, పెద్దగా మారే అవకాశం లేదన్నాడు. మెగా టోర్నీ ముందు ఐపిఎల్‌మాత్రమే ఆడనున్నాం. ఈ మూడుమ్యాచ్‌లను మా టీమ్ కాంబినేషన్‌కు వాడుకుంటాం అన్నాడు. ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తో చర్చించానని, జట్టుకు కావాల్సిన కాంబినేషన్ ఎంపికచేసేందుకు ఈసిరీస్‌ను ఉపయోగించుకుంటామన్నాడు. ఈ సిరీస్ గెలవడంకూడా మాకు ముఖ్యమేనని టీమ్ కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్ యాదవ్‌లకు అవకాశం ఇవ్వలేదని రోహిత్ అన్నాడు.

## టాప్ 10లో ఏకైక ఇండియన్ కంపెనీ టిసిఎస్

**ముంబై, జనవరి 11:** దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్న వ్యాపార సమూహాల్లో టాటాగ్రూప్ ముందు వరుసలో ఉంటుంది. ఇక దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టాప్ అంతర్జాతీయ సంస్థలకు పోటీ ఇస్తూ సాగిపోతోంది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలలో టిసిఎస్ రికార్డు సృష్టించింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, టెస్లా వంటి గ్లోబల్ కంపెనీలకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ధీటుగా నిలిచింది. భారీగా ఉపాధి కల్పించడంలో వాటితో పోటీపడుతోంది. ఉద్యోగులపరంగా ప్రపంచంలోని టాప్ 10 కంపెనీలలో ఒకటిగా పేరుగాంచింది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, టిసిఎస్‌లో 6,14,795 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సిబ్బందిపరంగా టిసిఎస్ కంటే ముందు వరుసలో కేవలం 5 కంపెనీలే ఉన్నాయి. అమెరికాకు చెందిన వాల్‌మార్ట్, అమెజాన్‌లో వరుసగా 21 లక్షలు, 15.14 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్‌లో 8.26 లక్షలు, యాక్సెంచర్ మరియు వోక్స్‌వ్యాగన్‌లో 7.33 లక్షలు విధులు నిర్వహిస్తున్నారు. వీటి తర్వాత అత్యధికంగా 6.14లక్షల మందితో టిసిఎస్ 6వ స్థానంలో ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఐటి కంపెనీలలో టిసిఎస్ ఒకటి. మార్కెట్ విలువ చూస్తే టిసిఎస్ భారతదేశంలో రెండవ అతిపెద్ద కంపెనీ. జనవరి 5 నాటికి కంపెనీ మార్కెట్ విలువ 13లక్షల 52వేల కోట్లు. ఇక టాప్ 100లో టిసిఎస్‌తో పాటు ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ కూడా జాబితాలో ఉన్నాయి. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, ఇన్ఫోసిస్ 3.28 లక్షలు, మహీంద్రా అండ్ మహీంద్రా 2.60లక్షలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.36లక్షల మంది ఉద్యోగులు ఆయా కంపెనీల్లో పనిచేస్తున్నారు.





## బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లకు అమెరికా ఓకే..

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రధాన మంత్రి పెట్టుబడి ఫండ్లలోకి బిట్‌కాయిన్‌ను అనుమతిస్తూ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. స్పాట్ బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్లను అనుమతించింది. దీంతో క్రిప్టోకరెన్సీల్లో ఇకపై పెన్షన్ ఫండ్స్ నుంచి సాధారణ పెట్టుబడి దారుల వరకు ఎవరైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. కీలక మైలురాయిగా చెబుతున్న ఈ నిర్ణయంతో పెట్టుబడులు వెల్లువలా వస్తాయని క్రిప్టో పరిశ్రమ ఆశిస్తోంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లను ఆఫర్ చేసేందుకు పలు ప్రముఖ సంస్థలు చేసుకున్న 11 దరఖాస్తులకు అమెరికా 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్' (ఎస్ఇసి) ఆమోదం తెలిపింది. అదే సమయంలో క్రిప్టోలతో ఉన్న ముప్పును గుర్తుచేస్తూ ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. క్రిప్టోకరెన్సీపై ఆసక్తి ఉన్నవారు మాత్రం తాజా పరిణామంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుసార్లు ఈ తరహా దరఖాస్తులను ఎస్ఇసి తిరస్కరించింది. ఇన్వెస్టర్లకు నష్టం కలిగే అవకాశం ఉన్న పెట్టుబడి సాధారణాలను ప్రోత్సహించలేమని తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. కానీ ఎస్ఇసి చెబుతున్న కారణాలు తిరస్కరణకు సరిపోవని ఓ న్యాయస్థానం అభిప్రాయపడింది. దీంతో ఈ తరహా ఇటిఎఫ్‌లకు అనుమతివ్వడం అనివార్యమైంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్ అనుమతిని, తాము క్రిప్టోకరెన్సీలకు ఇస్తున్న మద్దతుగా పొరబడొద్దని ఎస్ఇసి ఛైర్మన్ గ్యారీ జెన్స్‌లర్ సోమవారమే ఇన్వెస్టర్ల తెలిపారు. బిట్‌కాయిన్ ఊహాజనితమైందని, విలువలో భారీ ఊగిసలాటలుంటాయని హెచ్చరించారు. దీన్ని అక్రమ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. అందుకే ఇన్వెస్టర్లు క్రిప్టోలతో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఇటిఎఫ్‌లు కూడా స్టాక్స్ తరహాలోనే పనిచేస్తాయి. మ్యూచువల్ ఫండ్ లక్షణాలతో స్టాక్ మార్కెట్లో అవసరమైనప్పుడు ట్రేడ్ చేయగల సెక్యూరిటీల మిశ్రమమే ఇటిఎఫ్. ఇన్వెస్టర్ల దగ్గరి నుంచి సమీకరించిన నిధులతో వీటిని కొనుగోలు చేస్తారు. సెక్యూరిటీల మిశ్రమాన్ని ఇటిఎఫ్ యూనిట్‌గా పేర్కొంటారు. అవి స్టాక్ మార్కెట్లో ట్రేడ్ అవుతుంటాయి. స్టాక్ తరహాలోనే వాటి విలువ వేగంగా మారుతూ ఉంటుంది. తాజాగా ఎస్ఇసి అనుమతితో సెక్యూరిటీ మిశ్రమాల్లో బిట్‌కాయిన్‌నూ భాగం చేస్తారు. ఇటిఎఫ్‌లు ఇటు షేర్లతోపాటు అటు మ్యూచువల్ ఫండ్‌ల వలె కూడా పనిచేస్తాయి. స్టాక్ మార్కెట్లో కొన్ని ఇటిఎఫ్ బ్లాక్‌లు కలిసి షేర్లలాగా వ్యవహరిస్తాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల అంశాలతో ఉదయమే లాభాలతో మొదలైన సూచీలు, ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 71,991.97 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 63.47 పాయింట్లు పెరిగి 71,721 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 28.50 పాయింట్లు పెరిగి 21,647.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03గా ఉంది. హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పాలీక్యాబ్ ఇండియా, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫొయెనిక్స్ మిక్స్, కెఇఐ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మరోవైపు ఐరోపా మార్కెట్లలో డిఎఎక్స్, సిఎసి సహా ప్రధాన సూచీలన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌కు అమెరికా అనుమతిచ్చిన నేపథ్యంలో కాయిన్ విలువ 1.32శాతం పెరిగి 46,346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## టెక్ కంపెనీలలో మళ్లీ లేఆఫ్స్ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 11:** టెక్ కంపెనీలు ఇప్పటికీ ఆర్థిక మందగమనం నుంచి బయటపడినట్లు కనిపించడంలేదు. గతేడాది తొలగింపుల ధోరణిని 2024లోనూ కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ లేఆఫ్స్‌ను ప్రకటించగా, తాజాగా టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీగా తొలగింపులను ప్రకటించింది. కంపెనీ పునర్ వ్యవస్థీకరణ, వ్యయ నియంత్రణలో భాగంగా ఏఐ విభాగంలో వందలాది మందిని ఇంటికి సాగనంపే ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యంగా హార్డ్‌వేర్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది. వాయిస్ ఆధారిత గూగుల్ అసిస్టెంట్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హార్డ్‌వేర్ విభాగాల్లో పనిచేసే సిబ్బందితో సహా ఇతరులపై ప్రభావం ఉంటుందని ఓ ప్రకటనలో పేర్కొంది. ఇవికాకుండా కంపెనీ సెంట్రల్ ఇంజినీరింగ్ విభాగంలోనూ తొలగింపులు ఉండొచ్చని సంకేతాలిచ్చింది. మరోవైపు గూగుల్‌కు చెందిన ఫిట్‌బిట్ సహ-వ్యవస్థాపకులు జేమ్స్ పార్క్, ఎరిక్ ఫ్రైడ్‌మన్, ఇతర కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తమ పదవులకు రాజీనామా చేయడం పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీసింది. వీరి రాజీనామాల తర్వాతే గూగుల్ పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ నిర్ణయం తీసుకుంది.




## క్షీణించిన పాలీక్యాబ్ షేర్లు


**ముంబై, జనవరి 11:** ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ డిసెంబరులో పాలీక్యాబ్ కంపెనీకి చెందిన పలు ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో జనవరి 11, గురువారం పాలీక్యాబ్ ఇండియా షేరు ధర ఓ దశలో 22శాతానికిపైగా పడిపోయింది. పాలీక్యాబ్ ఇండియా షేరు ధర క్రితం ముగింపు రూ.4,913.15కి వ్యతిరేకంగా గురువారం 10శాతం తగ్గి రూ.4,421.85 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత స్టాక్ 22.4శాతం క్షీణతను నమోదు చేసి రూ.3.812.35 స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం బహుళ బ్లాక్ డీల్స్‌లో రూ.1,293 కోట్ల విలువైన దాదాపు 33 లక్షల షేర్లు చేతులు మారాయి. కంపెనీపై పన్ను ఎగవేత ఆరోపణలకు సంబంధించిన నివేదికల మధ్య పాలీక్యాబ్ ఇండియా షేరు ధర అస్థిరంగా ఉంది. జనవరి 9న మంగళవారం పాలీక్యాబ్‌పై పన్ను ఎగవేత ఆరోపణలు వచ్చాయి. ఈ కంపెనీలో ఆదాయపు పన్ను శాఖ రూ.200 కోట్ల అప్రకటిత ఆదాయాన్ని గుర్తించింది. ఆ తర్వాత స్టాక్ 9శాతం పడిపోయింది. డిసెంబరు 2023లో సెర్చ్ ప్రొసీడింగ్స్ సమయంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులకు పూర్తిగా సహకరించాం. సెర్చ్ ఫలితానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ నుంచి కంపెనీకి ఎలాంటి సమాచారం అందలేదు అని కంపెనీ తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ ఇటీవల పాలీక్యాబ్ ప్రాంగణంలో సోదాలు నిర్వహించింది. ఆర్థిక రికార్డులలో వ్యత్యాసాలను వెలికితీసింది. ప్రమోటర్ ఖాతాల్లో నమోదైన రూ.250-300 కోట్ల విలువైన లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖ గుర్తించిందని నివేదికలు పేర్కొన్నాయి. శోధన ఆపరేషన్ సమయంలో పత్రాలు, డిజిటల్ డేటా రూపంలో పెద్ద సంఖ్యలో నేరారోపణ సాక్ష్యాలు కనుగొన్నాం. ఈ సాక్ష్యాలు కొంతమంది అధీకృత పంపిణీదారులతో సహకరిస్తూ సమూహం అనుసరించిన పన్ను ఎగవేత విధానాన్ని వెల్లడిస్తున్నాయి. ప్రాథమిక విశ్లేషణ ఫ్లాగ్‌షిప్ కంపెనీ తన పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని అణచివేసేందుకు లెక్కలేనటువంటి నగదు అమ్మకాలు, లెక్కించబడని కొనుగోళ్లకు నగదు చెల్లింపులు, నిజమైన రవాణా, సబ్-కాంట్రాక్ట్ ఖర్చులు మొదలైనవాటిలో మునిగిపోయింది అని నివేదిక పేర్కొంది.




## వాణిజ్యం

### 'మెడి అసిస్ట్ హెల్త్‌కేర్' ఐపిఒ

**ముంబై, జనవరి 11:** బీమా కంపెనీలకు థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్ సేవలను అందించే మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ వచ్చేవారం ఐపిఒకు రానుంది. ఇది 2024 సంవత్సరంలో రెండో అతిపెద్ద ఐపిఒ వస్తోంది. జ్యోతి సిఎన్‌జి ఐపిఒ 2024 మొదటి పెద్ద ఐపిఒగా ఉంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ జనవరి 15న ఓపెన్ కానుంది. పెట్టుబడిదారులు జనవరి 17, 2024 వరకు ఐపిఒ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.1,172 కోట్లను సమీకరించనుంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.397-418గా నిర్ణయించారు. యాంకర్




ఇన్వెస్టర్లు జనవరి 12న షేర్ల కోసం వేలంలో పాల్గొనవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒలో అన్ని షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. కంపెనీ ప్రమోటర్లు, పెట్టుబడిదారులు ఐపిఒలో 2.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ ప్రమోటర్లు విక్రమ్ జీత్ సింగ్ చత్వాల్, మెడిమీటర్ హెల్త్ మేనేజ్‌మెంట్, బెస్సెమర్ హెల్త్ కేపిటల్ ఎల్‌ఎల్‌సి షేర్లను విక్రయిస్తున్నాయి. ఇది కాకుండా ఇన్వెస్టర్ ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ కూడా ఆఫర్ ఫర్ సేల్‌లో వాటాలను విక్రయించబోతోంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా డబ్బు సమీకరించనుంది. ఐపిఒలో, సంస్థాగత పెట్టుబడిదారులకు 50శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం వాటాను కేటాయించారు. బెంగళూరుకు చెందిన మెడి అసిస్ట్ హెల్త్ కేర్ ఒక ఆరోగ్య-టెక్, ఇన్సర్‌టెక్ కంపెనీగా ఉంది. ఇది యజమానులు, రిటైల్ సభ్యులు, ప్రజారోగ్య పథకాలపై దృష్టిసారిస్తుంది. యాక్సిస్ కేపిటల్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.